ఆంధ్రజ్యోతి
5
ప్రకాశం
ఆదివారం 19 జనవరి 2025

వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలూ, అవకతవకలూ బయటపడుతున్నాయి. పార్టీకి చెందినవారినీ, డబ్బు ముట్టజెప్పినవారినీ లబ్ధిదారులుగా చేర్చి సంక్షేమ పథకాల కింద వేలాది రూపాయల ప్రభుత్వ సొమ్మును ప్రతినెలా అప్పనంగా ఇచ్చినట్టు ఆధారాలతో సహా వెలుగుచూస్తున్నాయి. పింఛన్ల పథకమే ఇందుకు నిదర్శనం. 'ఎన్టీఆర్ భరోసా' కింద ఇస్తున్న ఆరోగ్య పింఛన్లలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. డయాలసిస్ చేయించుకుంటున్నవారికీ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నవారికీ ఇస్తున్న పింఛన్లలో అధికభాగం బోగస్సే అని అధికారుల పరిశీలనలో తేలింది. జిల్లాలో 494 మంది డయాలసిస్ పింఛన్ లబ్ధిదారుల్లో 415 మంది అక్రమంగా లబ్ధిపొందుతున్నట్టు నిర్ధారణ అయింది. ఇలా తేలిన వారి పింఛన్లను రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. వచ్చే నెల నుంచి అనర్హులకు పింఛన్ ఆపేయనుంది.

వడివడిగా..



- విమానాశ్రయం ఏర్పాటుపై వేగంగా కదలిక
- భూములను పరిశీలించనున్న ఏఏఐ బృందం
- 22న ఆలూరు, అల్లూరులో అధికారుల పర్యటన

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. కొన్నేళ్లుగా ఊరిస్తున్న అంశంపై ఎట్టకేలకు కదలిక మొదలైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు జిల్లాల్లో విమానాశ్రయాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారు. ఒంగోలులో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి తీసుకెళ్లారు. మరోవైపు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా పలుమార్లు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి విమానాశ్రయం ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు ఆదేశాలు వచ్చాయి. ఒంగోలు సమీపంలోని ఆలూరు,

మిగతా 6లో...



కొండపిలోని ప్రజా వేదికలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్

ఇంత బాధ్యతారాహిత్యమా?

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్
- ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయ సిబ్బందిపై అసహనం
- కొండపి జీపీలో అధ్వానంగా పనులు
- పునర్విచారణ చేయాలని ఆదేశం

6

వచ్చేనెల నుంచి అనర్హులకు పంపిణీ నిలిపివేత

బోగస్ ఆపింఛన్

- 494 డయాలసిస్ పింఛన్లలో 415 అక్రమం
- ముందుగా నోటీసులు జారీకి ఏర్పాట్లు
- ఆ వెంటనే డీఎంహెచ్‌వో లాగిన్ నుంచి తొలగింపు
- మంచానికీ, వీల్‌చైర్‌కూ పరిమితమైనట్టు పింఛన్లు
- పొందుతున్నవారిలోనూ 70 శాతం అనర్హులుగా భావన
- వాటి లెక్కనూ తేల్చనున్న కూటమి ప్రభుత్వం

ఒంగోలు నగరం, జనవరి 18 : జిల్లాలో ఆరోగ్య పింఛన్లలో అక్రమాలు తేలుతున్నాయి. అనర్హులకు లబ్ధి చేకూరుతోంది. ప్రత్యేకంగా వైసీపీకి అనుకూలంగా ఉండేవారికి ఈ పింఛన్లను అప్పనంగా కట్టబెట్టారు. గత ప్రభుత్వ చర్యలతో కోట్లాది రూపాయల ప్రజాధనం వైసీపీ నేతల అనుయాయులు, కార్యకర్తల కుటుంబాలకు చేరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన పరిశీలనలో విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి.



చీమకుర్తి మండలంలో పింఛన్ లబ్ధిదారుని ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తున్న వైద్య బృందం (ఫైల్)

అనర్హుల పింఛన్ నిలిపివేతకు చర్యలు

కిడ్నీ బాధితులుగా పింఛన్లు పొందుతూ అనర్హులుగా తేలిన 415 మందికి వచ్చే నెల నుంచి పింఛన్ల పంపిణీ నిలిపివేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బోగస్ లబ్ధిదారుల వివరాలను కలెక్టర్ తమీమ్ అన్సారియా రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ(సెర్ప్)కు పంపించారు. సెర్ప్ అధికారుల ఆదేశాల మేరకు అనర్హులుగా తేలిన వారి పింఛన్లను రద్దు చేసేందుకు స్థానిక డీఎంహెచ్‌వో లాగిన్ నుంచి పేర్లను తొలగించాల్సి ఉంది. ముందుగా పింఛన్లను రద్దు చేయబోయే వారికి నోటీసులు ఇచ్చి అనంతరం లాగిన్ నుంచి వారి పేర్లను తొలగించాలని సెర్ప్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. గత గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు అధికారులు బోగస్ లబ్ధిదారుల వివరాలను వైద్యఆరోగ్యశాఖ కార్యాలయానికి పంపారు. సెర్ప్ ఆదేశాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి బోగస్ పింఛన్లను రద్దు చేస్తారు. ఈ ప్రక్రియ ఈనెలలో పూర్తి చేసి వచ్చే నెలలో అనర్హులందరికీ పింఛన్లను రద్దు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

రూ.15 వేలు పొందేవారిలోనూ బోగస్‌లు

వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పూర్తిగా మంచానికి, వీల్‌చైర్‌కి పరిమితమైనవారు రూ.15వేలు పింఛన్ పొందుతున్నారు. ఈ తరహా లబ్ధిదారుల్లో కూడా బోగస్‌లు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. జిల్లాలో ఈ కేటగిరీ కింద 1,236 మంది లబ్ధిదారులున్నారు. పది రోజులుగా వైద్యులతో కూడిన ఐదు బృందాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయి. వీరిలో కూడా మంచానికీ, వీల్‌చైర్‌కు పరిమితం కాకుండా బాగా తిరుగుతున్న వారికి కూడా ఈ కేటగిరీ కింద నెలవారీ పింఛన్లు అందుతున్నట్లు గుర్తిస్తున్నారు. ఈ పరీక్షలు కూడా త్వరలోనే వైద్య బృందాలు పూర్తిచేయనున్నాయి. ఈ కేటగిరీలో కూడా 70శాతం బోగస్‌లు ఉండవచ్చని వెలుగు, డీఆర్‌డీఏ అధికారులు అనుమానిస్తున్నారు. వీరికి కూడా వచ్చేనెల నుంచే పింఛన్ కట్ చేసి అక్రమార్కులకు ముకుతాడు వేయాలని

మిగతా 6లో...

బోగస్ తేలింది ఇలా..



అర్హతలను నిర్ధారించుకునేందుకు రిమ్స్‌లోని జీజీహెచ్ వైద్యశాలలో జరిగే పరీక్షలకు హాజరు కావాలంటూ ముందస్తు నోటీసులు పంపించినా 494 మంది లబ్ధిదారుల్లో కేవలం 86 మంది మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 408 మంది అసలు పరీక్షలకే హాజరుకాకుండా ముఖం చాటేశారు. వారికి రెండోసారి నోటీసులు పంపించినా స్పందించనే లేదు. పరీక్షలకు హాజరైన 86 మందిలో ఏడుగురు అనర్హులుగా వైద్యులు నిర్ధారించారు. మిగిలిన 79 మంది మాత్రమే అర్హులుగా తేల్చారు. అంటే ఇప్పటివరకు కిడ్నీ రోగులకు ఇచ్చే పింఛన్లు పొందుతున్న 494 మందిలో 415 (84 శాతం) మంది అనర్హులేనన్నమాట. వీరికి వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎలాంటి సర్టిఫికెట్లు లేకుండానో లేక నకిలీ వాటితోనే కిడ్నీ రోగం ఉందంటూ పింఛన్ మంజూరు చేసి ఏళ్ల తరబడి రూ.10వేల వంతున ప్రతినెలా పింఛన్ అందజేశారు.

ఆదర్శ నేతకు అఖండ నివాళి

- జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహణ
- రక్తదాన శిబిరాలు, అన్నదానం
- కందులూరులో ఎన్టీఆర్, దామచర్ల విగ్రహాలు ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు ఆనం, డోలా, మారిటైం బోర్డు చైర్మన్ సత్య
- ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ ప్రదర్శలు ప్రారంభం

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా శనివారం జరిగాయి. పలు ప్రాంతాల్లో టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు తమ నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. టంగుటూరు మండలం కందులూరులో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ జరగ్గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి డాక్టర్ స్వామి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్యేలు దామచర్ల, ఉగ్ర, ముత్తుముల, ఎంఎం కొండయ్య, ఇతర పలువురు జిల్లా ముఖ్యనేతలు పాల్గొన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు నేతృత్వంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాలు ఒంగోలులోని పీవీఆర్ హైస్కూలు ప్రాంగణంలో శనివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభించారు.



టంగుటూరు మండలం కందులూరులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణలో మంత్రి రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు



దొనకొండలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి దంపతులు



పామూరులో రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

పరిశుభ్రతే లక్ష్యంగా..

- స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ నిర్వహణ
- ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం
- నాయుడుపాలెంలో పాల్గొన్న మంత్రి డోలా
- పలుచోట్ల చీపురుపట్టి ఊడ్చి, మొక్కలు నాటి ఉత్సాహపరిచిన నేతలు

ఒంగోలు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం జిల్లావ్యాప్తంగా జరిగింది. ప్రతినెల మూడవ శనివారం ఒక్కొక్క నెలలో ఒక అంశంపై ప్రజలకు అవగాహన కలిగేలా 12నెలల పాటు నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించింది, అందులో భాగంగా శనివారం పంచాయతీలు, పట్టణాల్లోని రోడ్లు, కాలువలు, ప్రజాసమూహాలు అధికంగా సంచరించే ప్రభుత్వ కార్యాలయాలు ఇతరత్రా చోట్ల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కీలక నేతలు, అధికారులు ఆయా ప్రాంతాల్లో ఈ కార్యక్రమాల్లో పాల్గొని చీపురు పట్టి చిమ్మి, చెత్తను ఎత్తిపోయడంతో పాటు మొక్కలు నాటారు. తద్వారా పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిఒక్కరు

మిగతా 6లో...



ఒంగోలులోని ఎస్‌ఎస్‌ట్యాంక్-1 వద్ద పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత

తులసిబాబును కస్టడీకి కోరిన పోలీసులు

డాక్టర్ ప్రభావతి కోసం వేట

ఒంగోలుక్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గతంలో గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ ప్రభావతి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆమె ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అప్పటి నుంచి ప్రభావతి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు. మరోపక్క కామేపల్లి తులసిబాబును కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. విచారణను ఈనెల 20కి న్యాయమూర్తి వాయిదా వేశారు. దీంతో ట్రిపుల్‌ఆర్ కేసులో పోలీసులు వేగంగా ముందుకు వెళుతున్నారు. ఆసుపత్రిలో నివేదికలు మార్చినట్లు సాక్ష్యాధారాలు సేకరించిన పోలీసులు డాక్టర్ ప్రభావతిపై దృష్టిసారించారు. ఆమె అజ్ఞాతంలోకి వెళ్లడంతో ప్రత్యేక బృందాలు వేట ప్రారంభించాయి. ఇప్పటికే ఈ కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయ్‌పాల్, ప్రైవేటు వ్యక్తి తులసిబాబులను పోలీసులు అరెస్టు చేశారు.

ప్రాజెక్టుల ఎస్ఈగా నాగ మురళీమోహన్

- ఉద్యోగోన్నతిపై నియామకం
- జిల్లాలో సుదీర్ఘకాలం అనుభవం
- లింగంగుంట్ల ఎస్ఈగా
- చీమకుర్తి ఎన్నెస్పీ ఈఈ

6



ప్రథమస్థానంలో నిలిచిన ప్రకాశం బాలుర జట్టు

ముగిసిన సెపక్‌తక్రా పోటీలు

పొదిలి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పొదిలిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 28వ రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్‌తక్రా ఆటల పోటీలు శనివారంతో ముగిశాయి. వివిధ జిల్లా నుంచి బాలికల విభాగంలో 16 జట్లు, పురుషల విభాగంలో 16 జట్లు మొత్తం 32 పోటీలో పాల్గొన్నాయి. వీటిలో ఫైనల్స్‌లో బాలికల విభాగంలో ప్రకాశం, ఈస్ట్‌గోదావరి జట్లు తలపడగా ఈస్ట్ గోదావరి జట్టు మొదటిస్థానంలో నిలచింది. అదేవిధంగా బాలుర విభాగంలో ప్రకాశం, కర్నూలు జట్లు తలపడగా ప్రకాశం జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో మూడో స్థానాన్ని సంయుక్తంగా అనంతపురం, విజయనగరం జట్లు గెలుచుకొన్నాయి. బాలుర విభాగంలో అనంతపురం, ఈస్ట్‌గోదావరి జట్లు సంయుక్తంగా తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రథమస్థానంలో గెలుపొందిన 15 మంది క్రీడాకారుల జట్టును ఈ నెల 29న నంద్యాలలో జరిగే నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు సెపక్‌తక్రా జాయింట్ సెక్రటరి జి.శ్రీనివాసరావు తెలిపారు. అక్కడ సుమారుగా 700ల జట్లు పాల్గొంటాయని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలు, పాటల్లో చురుగ్గా ఉండాలన్నారు. ఈ సందర్భంగా సీఐ వెకంటేశ్వర్లు మాట్లాడుతూ, సెపక్‌తక్రా పోటీల్లో ఎక్కువగా పొదిలి ప్రాంత విద్యార్థులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సెపక్‌తక్రా జాయింట్ సెక్రటరి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మీగడ ఓబులరెడ్డి, టీడీపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్, మాజీ ఉపసర్పంచ్ జిలాని, నిరంజన్ వివిధ జట్ల కోచ్‌లు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

- జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు
- వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక పరీక్షలు
- గత ఏడాది జిల్లాలో 91 కేసులు
- ఈ ఏడాది మరింత తగ్గించే దిశగా అడుగులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకోసం జిల్లా వ్యాప్తంగా వ్యాధి నిర్ధారణ కోసంప్రత్యేక వైద్య పరీక్షలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వైద్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈనెల 20తేదీ నుంచి వచ్చేనెల 2వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకోసం ఆశ కార్యకర్తతో పాటు మరో పురుష ఫీల్డ్ లెవల్ వర్కర్(ఎఫ్ఎల్‌డబ్ల్యూ) ద్వారా ప్రతి ఇంటికీ వెళ్ళి వైద్య పరీక్షలతో పాటు అవగాహన కల్పించనున్నారు. కుష్ఠు వ్యాధి వచ్చే అవకాశం ఉన్న పలు రకాల మచ్చలను గుర్తించి సత్వరమే పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. గత ఏడాది జిల్లాలో కుష్ఠు వ్యాధి కేసులు 91 నమోదు కాగా ఈ ఏడాది ఆ సంఖ్యను మరింత తగ్గించేందుకు వైద్యశాఖ దృష్టి కేంద్రీకరించింది. ఇంకొక వైపు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కరపత్రాలను కూడా ప్రచురించారు. ఆ కరపత్రాలను గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేయడం, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయడం వంటి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

కుష్ఠువ్యాధి లక్షణాలు గుర్తించేందుకు తెలుసుకోవాల్సిన అంశాలు

- శరీరంపై స్పర్శ లేని మచ్చలు
- చర్మంపై రాగి రంగు మచ్చలు/పొడలు
- లావుగా మారిన/ నొప్పితో కూడిన నరములు
- కాళ్ళు లేదా చేతుల కండరాలలో బలహీనత
- చేతులు/పాదాల/ నరములలో తిమ్మిర్లుగా అనిపించడం
- నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో/ పాదాలలో ఉండటం
- కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం
- చెవి తమ్మెలు మందంగా మారిపోవడం
- చర్మంపై/ చెవి తమ్మెలపై బుడిపెలు ఉండట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయనున్నారు.

23న వెలిగొండ జలాల సాధన సదస్సు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కనిగిరి లో ఈ నెల 23న జరగనున్న వెలిగొండ జలాల సాధన సదస్సును జయ ప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు సోమయ్య కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 23న కనిగిరిలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేయాలని కోరుతూ సదస్సు జరుగుతుందన్నారు. సీపీఎం సెంట్రల్ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు డీకేఎం రఫి, బాలనాగయ్య, జె.రాజు, నన్నేసా, కాశయ్య, రాజు, ఏనుగుల రవి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పొదిలి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎన్‌జీవో నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించారు. స్థానిక ఎన్‌జీవోహోంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శిగా ఎస్‌కే సంధానిబాష, కోశాధికారిగా జి.వెంకట్రావు, సహాధ్యక్షులుగా అబ్దుల్‌రహిమాన్, సభ్యులుగా ఎస్‌కె కరిముల్లా, అబ్దుల్ ఆరీఫ్, సీహెచ్ వెంకట్రావు, కె.విజయ, పి.కళాప్రపూర్ణ, ఈసఫ్, ప్రిన్స్‌తనూజ, వె ంకటేశ్వర్లు, విజయకుమారి, రవిశంకర్, రమాదేవిలను ఎన్నుకున్నారు. వారితో నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు.

టీఎన్‌యూఎస్‌పై హోంమంత్రికి ఫిర్యాదు

ఒంగోలు విద్య, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యూఎస్)పై నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) నాయకులు శనివారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా వారు ఫిర్యాదు అందజేశారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులు విజయవాడలోని టీడీపీ జాతీయకార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేశారు. గతంలో టీడీపీకి అనుబంధంగా ఉన్న తెలుగునాడు ఉపాధ్యాయ సంఘాన్ని 2022లో రద్దు చేసి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అయితే రద్దు అయిన టీఎన్‌యూఎస్‌కు అధ్యక్షుడుగా చెప్పుకుంటున్న మన్నం శ్రీనివాస్ అక్రమంగా విరాళాలు సేకరిస్తూ అధికారులు, ఉపాధ్యాయులను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. టీడీపీకి అనుబంధ సంఘమని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. అందువల్ల శ్రీనివా స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో హోంమంత్రి అ నిత వెంటనే జిల్లా ఎస్పీ దామోదర్‌కు ఫోన్ చేసి తగు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. వారు ఇచ్చిన ఫిర్యాదుపత్రంపై కూడా చర్యలు తీసు కోవాలని ఎస్పీకి రాతపూర్వకంగా కోరారు.

23న ఒంగోలులో విద్యాశాఖ జోనల్ వర్క్‌షాపు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న ఒంగోలులో ప్రకాశం, నెల్లూరు జిల్లాల జోనల్ స్థాయి వర్క్‌షాపు జ రుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివాదాస్పద జీవో 117 రద్దు నేపథ్యంలో పాఠశా లల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై పాటించాల్సిన మార్గదర్శకాలను పాటించడంపై జిల్లా, డివిజన్, మండల, క్లస్టర్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు.

ఇంత బాధ్యతారాహిత్యమా?

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్
- ఎన్ఆర్‌ఈజీఎస్ కార్యాలయ సిబ్బందిపై అసహనం
- కొండపి జీపీలో లోపభూయిష్టంగా పనులు
- పునర్విచారణకు ఆదేశం

కొండపి, జనవరి18 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణలో ఎన్ఈజీఎస్ కార్యాలయం సిబ్బంది పని తీరు బాధ్యతారాహిత్యంగా, హాస్యాస్పదంగా ఉందని డ్వామా పీడీ జి.జోసెఫ్‌కుమార్ అన్నారు. 2023-2024 కాలంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో సామాజిక తనిఖీ చేయగా, శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. ప్రజా వేదికకు ప్రజలు హాజరు కాలేదు. గతంలో పనిచేసిన క్షేత్ర సహాయకులు కొద్దిమంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ రికార్డులు తనిఖీ చేశారు. పీడీ కార్యాలయ సిబ్బందిని ఉద్దేశించి పలు దఫాలు అసహనం వ్యక్తం చేశారు. పలు గ్రామ పంచాయతీల్లో పనులు జరిగేటప్పుడు, పూర్తయ్యాక ఫొటోలు లేకపోవడాన్ని ఆక్షేపించారు. వెన్నూరు గ్రామంలో మంచంలో ఉన్న వారికి హాజరు వేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రికవరీ చేస్తామని హెచ్చరించారు. కొండపి జీపీలో చనిపోయిన ఇద్దరికి హాజరు వేయడం, క్షేత్ర సహాయకుడు మూడు సంవత్సరాల పాటు హాజరు వేసుకోవడంపై మండిపడ్డారు. సీవో గమనించుండా హాజరు వేయడాన్ని పీడీ ప్రశ్నించారు. కంప్యూటర్ ఆపరేటర్ గమనించలేదని సమాధానం చెప్పడంతో మూడేళ్లపాటు ఎలా గమనించలేదన్నారు. కోర్నేలు అంటే ఎవరోననుకున్నానని కంప్యూటర్ ఆపరేటర్ సమాధానం ఇచ్చారు. 'చనిపోయిన వారిని తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు ఇటీవల ఇచ్చాం కదా? అయినా ఇంకా చనిపోయిన వారి జాబ్ కార్డులు ఎందుకుఉన్నాయని, వాటిని తొలగించుకుని వచ్చి చూపించాలని, వారంలోగా అన్ని గ్రామ పంచాయతీల్లో చనిపోయిన వారి జాబ్‌కార్డులు తొలగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఏపీవో మహాలక్ష్మిని, కంప్యూటర్ ఆపరేటర్ కవితను హెచ్చరించారు. కొండపి 33 పనులు కమ్యూనిటీ పాండ్స్ పనులు జరగ్గా అందులో 24 పనులు మైనర్ ఇరిగేషన్ చెరువులో చేశారని, వాటికి మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారుల నుంచి కాని, గ్రామ పంచాయతీ నుంచి కాని అనుమతులు లేవని డీఆర్పీ నివేదికలో వివరించారు. ఎందుకు తీసుకోలేదని పీడీ సంబంధిత ఈసీ, టీఏలను ప్రశ్నించారు. నిధుల అంచనాలు ఎక్కువ కావడంతో తగ్గించామని సంబంధిత టీఏ తెలిపారు. అయితే డీఆర్పీ నాలుగు పనులు ఒక్కొక్కటీ రూ.25 లక్షల రూపాయలుకు చేశారని వివరించారు. దీనికి స్పందించిన పీడీ వీటికి ఆయా శాఖల అనుమతులు కావాలి కాదా? అని ప్రశ్నించారు. కొండపిలోని పలు పనులపై ఎన్ఆర్‌ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ అధికారిణి పి.ఝాన్సీతో విచారణ చేయిస్తామన్నారు. వలంటీర్లకు మూడు రోజులకు మాత్రమే హాజరు వేసే అవకాశం ఉండగా, కొండపితో పాటు పలు గ్రామ పంచాయతీల్లో ఆరు రోజులపాటు హాజరు వేశారు. కొండపిలో అంగన్‌వాడీ కార్యకర్తకు, ఆశా కార్యకర్తకు హాజరు వేశారని ప్రజావేదికలో డీఆర్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ అధికారిణి పి.ఝాన్సీరాణి, ఒంగోలు క్లస్టర్ ఏపీడీ వెంకటస్వామి, ఎంపీడీవో రామాంజనేయులు ఎస్ఆర్‌పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● రూ.2.30 కోట్ల పనులపై విచారణకు ఆదేశం

ప్రజా వేదిక అనంతరం కొండపి జీపీలోని మైనర్ ఇరిగేషన్ చెరువులో జరిగిన రూ.2 కోట్లా 30 లక్షల విలువైన పనులపై పీడీ విచారణకు ఆదేశించారు. ఇందుకు ఎన్ఆర్‌ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ అధికారిణి పి.ఝాన్సీరాణిని నియమించారు. సామాజిక తనిఖీ బృందం మండలంలోని వివిధ గ్రామాల్లో దాదాపు రూ.25,13, 688 నిధులు దుర్వినియోగం అయ్యాయని గుర్తించారు. వీటిని తిరిగి విచారణ చేయిస్తారు. ఇవికాక రూ.5,55,315 ఎన్ఆర్‌ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, క్షేత్ర సహాయకుల నుంచి రికవరీకి పీడీ ఆదేశాలు ఇచ్చారు. మొక్కలకు సంబంధించి రూ.1,21,000 రెక్టిఫికేషన్‌కు పీడీ రాశారు. క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లుకు రూ.67,500 అపరాధ రుసుం విధించారు. ప్రజా వేదిక ప్రారంభానికి ముందుగా 15వ విడత ప్రజావేదికలో రూ.1,60,000 క్షేత్ర సహాయకుల నుంచి రికవరీ చేయాలని ఆదేశించగా, వారెవరూ చెల్లించలేదు. దీనిపై ప్రజా వేదికలో వివరించగా వారందరికీ నోటీసులిచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీ ఆదేశించారు.

ఉపాధి హామీ అమలులో మళ్లీ మేట్‌ల పద్ధతి

- పీడీ జోసెఫ్‌కుమార్ వెల్లడి

కొండపి, జనవరి18 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలో ఈ ఏడాది నుంచి ప్రారంభమయ్యే పనులు శ్రమశక్తి సంఘాల (మేట్‌ల పర్యవేక్షణలో) ద్వారా చేయిస్తామని డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మేట్‌లకు శిక్షణ ఇస్తామన్నారు. మేట్‌కు తన కూలితోపాటు తన సంఘంలోని సభ్యులలో ఒక్కొక్కరి నుంచి రూ.3 ఇస్తామన్నారు. మేట్ విధానం వల్ల కూలీల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెరుగుతుందన్నారు. సంఘాలకు పనులు కేటాయించి, కొలతలు సంఘానికి ఇవ్వడం ద్వారా పనులు పారదర్శకత ఉంటుందని ఆయన వివరించారు. సోమవారం నుంచి జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు కూలీలు చేసే విధంగా ప్రారంభిస్తున్నామన్నారు. వ్యవసాయ పనులు కారణంగా కూలీలు అధిక సంఖ్యలో రాకపోయినా, కొత్తగా విధుల్లో చేరిన క్షేత్ర సహాయకులకు పని విధానం అలవడుతుందని, అవగాహన వస్తుందని అన్నారు.

ప్రాజెక్టుల ఎస్ఈగా నాగమురళీ మోహన్

- ఉద్యోగోన్నతిపై నియామకం
- జిల్లాలో సుదీర్ఘకాలం అనుభవం
- లింగంగుంట్ల ఎస్ఈగా చీమకుర్తి ఎన్నెస్పీ ఈఈ



ఒంగోలు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జలవనరుల శాఖ ఒంగోలు ప్రాజెక్టుల విభాగం ఎస్ఈగా పి.నాగ మురళీమోహన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఎన్నెస్పీ అద్దంకి డివిజన్ ఈఈగా పనిచేస్తున్నారు. చీమకుర్తిలో ఎన్నెస్పీ ఈఈగా పనిచేస్తున్న కేవీ రమణారెడ్డి పల్నాడు జిల్లా లింగంగుంట్ల (నర్సరావుపేట) ఎస్ఈగా నియమితులయ్యారు. రాష్ట్రంలో జలవనరుల శాఖ పరిధిలో 41 మంది ఈఈలకు ఎస్ఈలుగా వారంరోజుల క్రితం పదోన్నతులు కల్పించింది. వారికి ఎస్ఈగా పోస్టింగ్‌లు ఇస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. అందులో ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసిన అనుభవం ఉన్న ఎన్నెస్పీ అద్దంకి ఈఈ నాగమురళీమోహన్‌ను ఒంగోలు ప్రాజెక్టు సర్కిల్ ఎస్ఈగా నియమించారు. గతంలో ఆయన గుండ్లకమ్మ ప్రాజెక్టు ఈఈగా, ఎన్నెస్పీ ఇన్‌చార్జి ఎస్ఈగా పనిచేశారు. ఇప్పటి వరకు ప్రాజెక్టుల ఎస్ఈగా వెలిగొండ మార్కాపురం డివిజన్ ఈఈ అబుత్‌అలీమ్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తుండగా, ఆయనను వెలిగొండ డివిజన్‌కు పంపించి ఎస్ఈగా నాగమురళి మోహన్‌ను నియమించారు. చీమకుర్తి ఎన్నెస్పీ ఈఈగా ఉన్న కేవీ రమణారెడ్డిని ఎన్నెస్పీలో అత్యంత కీలకమైన సాగర్ కుడి కాలువ, ఎగువ భాగంలో ఉన్న పల్నాడు జిల్లా లింగంగుంట్ల ఎస్ఈగా నియమించారు. అయితే చీమకుర్తి ఈఈగా సదరు అధికారి బాధ్యతగా పనిచేయలేదని, విధుల నిర్వహణలో విఫలమయ్యాడని, కనీసం జిల్లాస్థాయిలో ఎస్ఈ నిర్వహించే సమావేశాలకు హాజరుకావడం లేదని, కింది స్థాయి సిబ్బందికి మార్గదర్శకం చేయడంలో చొరవ చూపడం లేదంటూ గతంలో ఇక్కడి ఎస్ఈ వరలక్ష్మి ఉన్నతాధికారులకు నివేదించారు.

అయినా కీలకమైన లింగంగుంట్ల ఎస్ఈగా ఆయనను నియమించడం విశేషం. నీరు-ప్రగతి ఎస్ఈ పేరుతో సూపర్ వ్యవస్థను ఒంగోలు కేంద్రంగా ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర జలవనరుల విభాగంలో ఈఈగా ఉన్న ఎ.రాధాకృష్ణను ఇక్కడ నియమించారు.

స్కూలు కాంప్లెక్స్‌ల పునర్ వ్యవస్థీకరణ

- కొత్తగా 150 క్లస్టర్‌స్కూలు కాంప్లెక్స్‌ల ఏర్పాటు
- 91 పాతవి రద్దు

ఒంగోలు విద్య, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : జాతీయ విద్యా విధానం-2020 పటిష్ట అమలులో భాగంగా స్కూలు కాంప్లెక్స్‌ల పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కొత్తగా క్లస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన స్కూలు కాంప్లెక్స్‌లను క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌ల పరిధిని, పాఠశాలలలో ఉపాధ్యాయుల సంఖ్యను కూడా పెంచింది. క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ ద్వారా ఆశించిన మేరకు ఫలితాలు సాధించేందుకు క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అదనంగా కొన్ని అధికారాలను ప్రభుత్వం కట్టబెట్టింది. అన్ని వసతులు ఉన్న పాఠశాలలు, హైస్కూళ్లకు క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ కేంద్రాలుగా ఎంపిక చేశారు.క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ ద్వారా ఉపాధ్యాయ శిక్షణ పర్యవేక్షణ, విద్యార్థులు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా పాఠశాలలను సమాయత్తం చేయడం ప్రధాన లక్ష్యాలుగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 241 స్కూలు కాంప్లెక్స్‌లు పనిచేస్తున్నాయి. వీటిని క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌లుగా పునర్ వ్యవస్థీకరించారు. ఏ క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌లు 150, బి క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌లు 91గా గుర్తించారు. వీటిపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం 150 ఏ క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌లను ఖరారు చేశారు. మిగిలిన 91 స్కూలు కాంప్లెక్స్‌లను రద్దు చేశారు.

- ఒక పంచాయతీలోని పాఠశాలలన్నింటిని ఒక స్కూలు కాంప్లెక్స్‌కు అనుసంధానం చేశారు
- ప్రతి స్కూలు కాంప్లెక్స్‌లో కనీసం 40నుంచి 50 మంది ఉపాధ్యాయులు, 800 నుంచి 1000 మంది వరకు విద్యార్థులు ఉండేలా చర్యలు తీసుకున్నారు.
- గ్రామీణ ప్రాంతాల్లో 10నుంచి 15 పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో 8నుంచి 10 పాఠశాలలు ఒక కాంప్లెక్స్‌కు..
- గ్రామీణ ప్రాంతాల్లో 10నుంచి 15 కిలోమీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 8నుంచి 10 కిలో మీటర్ల పరిధిలోని పాఠశాలలను ఒక కాంప్లెక్స్‌కు అనుసంధానం చేయాలి
- అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ స్కూళ్లను ఒక క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌కు అనుసంధానం చేశారు.

రాష్ట్రంలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 170 క్లస్టర్‌స్కూలు కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయగా జిల్లాలో 150 క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్‌లతో రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇకనుంచి క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ లోనే ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలు జరగనున్నాయి.

అలరించిన ఎన్టీఆర్ జీవిత నృత్యరూపకం

- ఘనంగా ఆరంభమైన ఎన్టీఆర్ కళాపరిషత్ కార్యక్రమాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, అలరించిన నృత్య ప్రదర్శన

ఒంగోలు కల్చరల్, జనవరి18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల అభిమాన నటుడు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ సినీ జీవిత విశేషాల నృత్య రూపకాలు నయన మనోహరంగా నిర్వహించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ 25వ వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు శనివారం సాయంత్రం ఒంగోలులోని పీవీఆర్ మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మక్కెనవారి పాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మాస్టర్ మాదర దానయ్య నేతృత్వంలో ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం కార్యక్రమాలను ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు పాల్గొన్నారు.

అలరించిన నృత్య రూపకాలు

ఇక ఎన్టీఆర్ కళాపరిషత్ వేదికపై శనివారం రాత్రి నళినీ ప్రియ కూచిపూడి నృత్య అకాడమీ, చందు డాన్స్ అకాడమీ విద్యార్థులు ఎన్టీఆర్ నటించిన పలు చిత్రాలలోని సన్నివేశాలతో ప్రదర్శించిన నృత్య రూపకాలు ప్రేక్షకులను అలరించాయి.

డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి దర్శకత్వం, కొరియోగ్రఫీలో ప్రదర్శితమైన భక్త ప్రహ్లాద నృత్య రూపకం సైతం భక్తిరస భరితంగా కొనసాగింది. ఇక ఆదివారం సాయంత్రం 4 గంటలకు నటరాజ నాద స్వర బృందంచే నాదస్వరం, కొప్పోలు మాస్టర్ నాగరాజు ఆధ్వర్యంలో శ్రీసరస్వతీ కోలాట సమాజం కోలాట ప్రదర్శన, అనంతరం కరీంనగర్ చైతన్య కళాభారతి ఆధ్వర్యంలో చీకటి పువ్వు నాటిక, కర్నూలు టీజీవీ కళాక్షేత్రం శ్రీ కృష్ణ కమల పాలిక పద్య నాటకం ప్రదర్శితమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సాగాలి

- మంత్రి స్వామి పిలుపు

మర్రిపూడి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. మర్రిపూడిలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా అధికారులు సైతం ప్రజలను చైతన్యవంతులను చేసి వారిని భాగస్వాములను చేయాలని సూచించారు. అనంతరం అధికారులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక చావిడివద్ద పొదిలి కొండకు వెళ్లే రహదారిని చీపురుపట్టి మంత్రి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డీపీవో గొట్టిపాటి వెంకటనాయుడు పాల్గొన్నారు.



మర్రిపూడిలో చీపురు పట్టి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి

బోగస్ ఆ'పింఛన్'

(5వ పేజీ తరువాయి)

చూస్తున్నారు. జిల్లాలో ఉన్న మొత్తం దివ్యాంగ పింఛన్లను కూడా పరిశీలిస్తే మరిన్ని బోగస్‌లు వెలుగుచూసే అవకాశం ఉంది. కొండపి మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ మంచంలోనే ఉన్నట్లు గత ప్రభుత్వంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొంది పింఛన్ తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వాటిపై అధికారులతో విచారణ చేయిస్తోంది. మండలంలో 77మంది వరకు ఆరోగ్య పింఛన్లు తీసుకుంటున్నారు. వీరంతా నెలకు రూ.15వేలు వరకు తీసుకుంటున్నారు. ఒక్క ఇలవరలోనే 22 మంది ఆ పింఛన్ డబ్బులు తీసుకుంటున్నారు. గత మంగళవారం గ్రామంలో విచారణ సమయంలో ఎక్కువమంది ఇంటి వద్ద లేరని తెలిసింది. అధికారులు అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించిన తర్వాత అర్హులు పదిశాతం మాత్రమే మిగిలే అవకాశం ఉందని తెలుస్తోంది.

వడివడిగా..

(5వ పేజీ తరువాయి)

అల్లూరు గ్రామాల మధ్య ఉన్న 657 ఎకరాలు అనువుగా ఉంటుందని గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం ఆ నివేదికను పరిశీలించి జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు భూమి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ భూములను పరిశీలించేందుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ప్రతినిధులు జిల్లాకు రానున్నారు. ఈనెల 21వతేదీ రాత్రికి ఒంగోలు చేరుకుని 22వ తేదీ ఉదయం ఆలూరు, అల్లూరు మధ్య గుర్తించిన భూములను పరిశీలిస్తారు. అవి విమానాశ్రయం ఏర్పాటుకు అనువుగా ఉంటాయా. లేదా అని పరిశీలించడంతో పాటు విమానాలు దిగేందుకు అనువైన వాతావరణం ఉందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అనంతరం అధికారుల బృందంతో జిల్లా ప్రతినిధులు సమావేశం అవుతారు. ఆ రోజు రాత్రికి ఒంగోలులోనే బసచేసి 23వ తేదీ ఉదయం బయలుదేరి నాగార్జున సాగర్‌కు వెళ్లనున్నారు. ఆ మేరకు బృందం ప్రతినిధుల నుంచి సమాచారం రావడంతో జేసీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

పరిశుభ్రతే లక్ష్యంగా..

(5వ పేజీ తరువాయి)

పరిశుభ్రత పాటించేలా స్వచ్ఛతా ప్రతిజ్ఞలు చేయించారు. మంత్రి డాక్టర్ స్వామి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తమ స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో పాల్గొన్నారు. అనంతరం మర్రిపూడిలోనూ మంత్రి స్వామి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు-1 సమీపంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాలు పరిశుభ్రత పనులు చేపట్టారు. చీమకుర్తి మునిసిపాల్టీ పరిధిలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పాల్గొనగా ఒంగోలు మండలం యరజర్లలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో గొట్టిపాటి వెంకటనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. పలుగ్రామాలు, పట్టణాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పరిశుభ్రతా కార్యక్రమాలు జరిగాయి.

వేధింపులు తాళలేక..

- ల్యాబ్ టెక్నీషియన్‌పై యువతి దాడి
- పరస్పర కేసులు

ఒంగోలు క్రైం,జనవరి18(ఆంధ్రజ్యోతి): ల్యాబ్ టెక్నీషియన్ వేధింపులకు గురిచేస్తున్నాడని డాక్టర్ లా ఓ యువతి మారు వేషంలో రిమ్స్‌కు వెళ్ళి అతన్ని కత్తెరతో పొడిచి గాయపరిచింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి రిమ్స్‌లో జరిగింది. వివరాలలోకి వెళితే పుల్లల చెరువు మండలం పీచేవారితండా కు చెందిన దేరవాల్ బాలు నాయక్ రిమ్స్‌లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. అదే మండలానికి చెందిన యువతి నగరంలోని ఓ ప్రయివేటు హాస్టల్లో ఉంటూ ఓ వైద్యశాలలో నర్సుగా పనిచేస్తున్నది. వీరి ఇద్దరికి పరిచయం ఉంది. అయితే యువతి శుక్రవారం రాత్రి డాక్టర్ లా యాప్రన్ ధరించి ముఖానికి గుడ్డ కట్టుకొని తన వెంట ఓ కత్తెర తీసుకొని రిమ్స్‌కు వెళ్లింది. రిమ్స్‌లో ఉన్న ల్యాబ్‌లో పనిచేస్తున్న బాలునాయక్ పై ఆకస్మికంగా కత్తెరతో దాడి చేసింది. వెంటనే చుట్టు పక్కలవారు ఆమెను అడ్డుకున్నారు. అయితే బాలు నాయక్ ముఖంపైన తల పైన కత్తెరతో యువతి గాయాలు చేసింది. ఈమేరకు యువతిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తన వెంట పడుతూ నిత్యం వేధింపులకు గురిచేస్తున్నందుకు తప్పనిస్థితిలో ఇలాంటి చర్యకు పాల్పడ్డానని తెలిపింది. అదే క్రమంలో ఒకరి పై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యుల ఎన్నిక
- నూతన కమిటీ ఏకగ్రీవమయ్యే అవకాశం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లాకార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఒంగోలులోని రెవెన్యూ భవన్‌లో జరగనున్నాయి. ఇప్పటికే డివిజనల్ స్థాయికమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ బాధ్యులు జిల్లా కమిటీ ఎన్నికలకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల అధికారిగా రెవెన్యూ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సురేష్‌బాబు వ్యవహరించనున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ సారి జరిగే అసోసియేషన్ ఎన్నికల్లోపూర్తిగా తహసీల్దార్లు భాగస్వామ్యులయ్యారు. దీంతో ఆదివారం జరగనున్న అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసోసియేషన్ బలోపేతంతో పాటు తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై ఇటీవల కాలంలో ముందుండి పనిచేస్తున్న కొత్తపట్నం తహసీల్దార్ పిన్నిక మధుసూదన్ జిల్లా అధ్యక్ష రేసులో ముందున్నారు. ముధుసూదన్ నేతృత్వంలో ఈ ఎన్నికలు జరుగుతుండటంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనేందుకు చర్యలు జరిపినట్లు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షుడుగా పిన్నిక మధుసూదన్, కార్యదర్శిగా వాసుదేవరావుల పేర్లు దాదాపుగా ఖరారు కాగా ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపికను కూడా పూర్తి చేస్తున్నట్లు సమాచారం.

నేర పరిశోధనలో డాగ్ స్క్వాడ్



పోలీసు విభాగంలో పోలీసు జాగిలాలకు ప్రత్యేక ఉంది. నేర పరిశోధనలో, వీవీఐపీల భద్రతలో వాటి పాత్ర ఎంతో కీలకం. అనేక కేసుల దర్యాప్తులో పోలీసు డాగ్స్ ఇచ్చిన క్లూ ప్రధానంగా ఉంటోంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మూడు స్నీపర్, రెండు ట్రాకర్ డాగ్స్‌ఉన్నాయి. ఒక్కో డాగ్‌కు ఇద్దరు హ్యాండ్లర్స్ ఉంటారు. వాటి సంరక్షణతో పాటు, విధి నిర్వహణలో హ్యాండ్లర్స్ ప్రాత ముఖ్యమైనది. అత్యంత మన్నికైన జాగిలాలను చిన్న పిల్లలప్పుడే పోలీసు శాఖ కొనుగోలు చేస్తుంది. రెండు నెలల పిల్లల తరువాత నుంచి మంగళగిరిలో ఉన్న ప్రత్యేక శిక్షణ కేంద్రంలో 9 నెలల పాటు శిక్షణ ఇస్తారు. అనంతరం పరీక్షలు పెడతారు. ఆ పరీక్షలలో నెగ్గిన తరువాత వాటిని జిల్లాలకు కేటాయిస్తారు.

పోలీస్ విభాగంలో ప్రత్యేక వింగ్

9 నెలల పాటు కఠోర శిక్షణ

పరీక్షలో నెగ్గితేనే విధులకు..

బెల్టు వేస్తే ఆన్ డ్యూటీ

అనేక కేసులలో కీలకంగా జాగిలాలు



హ్యాండ్లర్లతో పోలీసు జాగిలాల కవాతు

పోలీసు జాగిలాలకు 33 లక్షల గ్రహణ గ్రాహకాలు ఉంటాయి. అంటే మనిషి కంటే 42 రెట్లు వాసన చూసే, 20 రెట్లు వినగలిగే, 10 రెట్లు చూడగలిగే శక్తి ఉంటుంది. దీంతో నేరపరిశోధనలకు వాటిని వినియోగిస్తూ అందుకోసం ఓ ప్రత్యేక విభాగాని పోలీసు శాఖ నిర్వహిస్తోంది. ఆర్మ్‌రిజర్వ్‌డ్‌కు అనుసంధానంగా డాగ్స్ స్క్వాడ్ పనిచేస్తుంది. జిల్లాలో ఈ విభాగంలో జాకీ ,రాజా అనే ట్రాకర్స్, చీతా,మేగీ,సింధు అనే స్నీపర్ డాగ్స్ ఉన్నాయి. అంతేకాకుండా రెండేళ్ళ క్రితం రిటైర్డ్ అయిన స్వీటీ డాగ్ కూడా ఉంది.

కానిస్టేబుళ్ల వలే కఠోర శిక్షణ

కానిస్టేబుళ్ల వలే పోలీసు జాగిలాలకు 9 నెలల పాటు శిక్షణ ఇస్తారు. తొలి రెండు నెలలు హ్యాండ్లర్స్‌తో మమేకం అయ్యే విధంగా శిక్షణ ఉంటుంది. ఆతరవాత హ్యాండ్లర్స్ మాటే వేదవాక్కుగా వాటిని పెంచుతారు. తరువాత 7 నెలలు వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తారు. వాసన చూసి నేరస్థులను గుర్తించడం, ప్రేలుడు పదార్థాలను వాసన ద్వారా గుర్తించడం ఇలా అనేక విధాలుగా శిక్షణ ఇచ్చిన అనంతరం పరీక్షలు పెడతారు. పరీక్షలలో నెగ్గిన తరువాత మాత్రమే జిల్లాలకు పంపిస్తారు. ఒక వేళ ఫెయిల్ అయితే తిరిగి పరీక్ష నెగ్గే వరకు శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి కాలం హ్యాండ్లర్ వెంట ఉండాల్సిందే.

దిన చర్య ఇలా....

జిల్లాలో మొత్తం 5 విధులు నిర్వహించే డాగ్స్ ఒక రిటైర్డ్ అయిన జాగిలం ఉన్నాయి. వాటి నిర్వహణకు ఆరు గురు హ్యాండలర్స్, ఒక ఇన్‌చార్జి ఉన్నారు. ఒక్కో డాగ్‌కు ప్రత్యేక మైన గది ఉంది. ఆ గదిలో ఫ్యాన్, కూలర్ ఉంటాయి. అవి పడుకునేందుకు ప్రత్యేకమైన ఏర్పాటుచేస్తారు. ఉదయం 6 గంటలకు నిద్రలేపిన తరువాత హ్యాండలర్స్ జిల్లా పోలీసు గ్రౌండ్‌లో శిక్షణ ఇస్తారు. అక్కడ వాకింగ్, ఎక్సర్‌సైజ్‌లు నిత్యం చేయిస్తారు. ఖచ్చితంగా 5 కిలోమీటర్లు వేగంగా వాకింగ్ చేయిస్తారు. 7.30 కు ఎక్సర్‌సైజ్‌లు పూర్తి చేయించి తరువాత డాగ్స్‌స్క్వాడ్ ప్రత్యేక విభాగానికి తీసుకెళ్లి అరగంట పాటు విశ్రాంతి ఇస్తారు. 8 గంటలకు రాయల్ కెనాల్ అనే ఫీడ్ 250 గ్రాములు చొప్పున ఇస్తారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత కాలకృత్యాల కోసం బయటకు వదులుతారు. సాయంత్రం 5.30 గంటలకు ఆహారం 250 గ్రాములు రాయల్ కెనాల్ ఇస్తారు. అనంతరం కొద్ది సమయం బయట తిరిగిన తరవాత వాటికి కేటాయించిన గదులలో చేరుస్తారు. అంతేకాకుండా అవసరమైనప్పుడు పశువైద్యశాలకు తీసుకెళ్ళి పరీక్షలు చేయించడంతో పాటుగా అవసరమైన ఇంజెక్షన్లు చేయిస్తారు.



హ్యాండ్లర్‌కు షేక్‌హ్యాండ్ ఇస్తున్న జాగిలం చీత

హ్యాండ్లర్సే జాగిలాలకు సర్వస్వం

నాలుగు నెలల సమయంలో పరిచయం అయిన హ్యాండ్లర్ మాటే వాటికి వేద వాక్కు. నిత్యం హ్యాండ్లర్ తన కుటుంబంలో పిల్లల కన్నా మిన్నగా డాగ్స్‌ను చూసుకుంటారు. దీంతో హ్యాండ్లర్స్ ఏమి చెబితే అదే వినడం,అదే తినడం చేస్తాయి.నేర పరిశోధనలో నిత్యం మెలకువలు నేర్పిస్తారు. పోలీసు కుక్కలకు ఎలాంటి శారీరక జీవితం ఉండదు. వాటికి ఏడాదికి 42 రోజులు సెలవులు ఉంటాయి. ఆరు నెలలకు ఒకసారి 21 రోజులు హీట్ పిరియడ్ ఉంటుంది. దీంతో ఏడాదిలో మొత్తం 42 రోజులు సెలవులు ఇస్తారు. హీట్ పిరియడ్‌లో కుక్కలను చాల జాగ్రత్తగా చూసుకుంటారు.

షాడో సేవలు చిరస్మరణీయం

నాలుగేళ్ల క్రితం డాగ్ స్క్వాడ్‌లో పనిచేసే షాడో అనే ఏడాదిన్నర వయస్సు ఉన్న డాగ్ మృతి చెందింది. కేవలం 5 నెలలు మాత్రమే పనిచేసింది. అయితే ఆ సమయంలో దర్శిలో తల్లిదండ్రులను కుమారుడు హత్య చేసిన ఉదంతంలో కీలకంగా పనిచేసింది. అంతే కాదు కొత్తపట్నం మండలం ఈతముక్కలలోని ఓ హేచరీలో రూ. 5 లక్షలు నగదు అపహరణకు గురికాగా షాడో నేరుగా దొంగను పట్టించింది. ఇలాంటి పోలీసు డాగ్ అకాల మరణం ఆశాఖకు తీరని లోటు అంటు అప్పటి అధికారులు భావించారు. అంతే కాకుండా పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలోనే నిర్వహించారు.

బెల్టు పడితే డ్యూటీ ఎక్కినట్లే..

పోలీసులు యూనిఫాం వేసుకుంటే డ్యూటీ ఉన్నట్లు , డాగ్స్ కూడా బాడీ బెల్టు వేసుకుంటే ఆన్‌డ్యూటీ అని అర్థం. బెల్టు తీసేంత వరకు విధినిర్వహణలో నిమగ్నమం అవుతాయి. హ్యాండ్లర్ బెల్టు తీసి అవసరమైతే ఆహారం పెట్టి విశ్రాంతి ఇస్తారు. అంతవరకు తమకు పురమాయించిన విధి నిర్వహణలో నిమగ్నం అవుతాయి.

డాగ్స్ స్క్వాడ్‌కు ఎస్పీ రివార్డులు

ఇటీవల పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు జాగిలాలు నిర్వహించిన డాగ్స్ షో కు ఎస్పీ ఏఆర్‌దామోదర్ మురిసి పోయారు. వెంటనే డాగ్ స్క్వాడ్‌లో ఉన్న వారందరికి రివార్డులు అందజేశారు.



పెట్టెలో పేలుడు పదార్థం ఉన్నట్టు చూపుతున్న పోలీస్ జాగిలం సింధూ

డాగ్‌స్క్వాడ్ నేర పరిశోధన ఇదీ..

- 2023 ఏప్రిల్ 14 న కొండపి మద్యం దుకాణం వద్ద అర్ధరాత్రి వాచ్‌మన్ హత్యకు గురయ్యాడు. దీంతో రంగంలోకి దిగిన జాకీ అనే డాగ్ నిందితుడు ఇంటికి వెళ్లి కూర్చుంది.
- 2023 అక్టోబరు 15 న తాళ్ళూరు మండలం తూర్పు నాయుడు పాలెంలో పశువుల కాపరిగా ఉన్న బీహార్ యువకుడి హత్య జరిగింది. అందుకు సంబంధించి జాకీ డాగ్ నిందితులు తిరిగిన పరిసరాలను పసికట్టడంతో ఆ కేసులో వారి క్లూ దొరికింది.
- 2021 సెప్టెంబరు 17 న త్రిపురాంతకం మండలం రామ సముద్రంలో ప్రియుడుతో కలిసి భర్తను పొలాల్లో హతమార్చి న కేసుకు సంబంధించి రాజా అనే డాగ్ నేర పరిశోధనలో పోలీసులకు ఇచ్చిన క్లూ ప్రకారం నిందితులను గుర్తించారు.

- ఒంగోలు క్రైం (ఆంధ్రజ్యోతి)





'అన్న'ంటే అభిమానం

ఒంగోలు నగరంలోని కమ్మపాలెంకు చెందిన నల్లూరి మణికంఠ అనే యువకుడు దివంగత నందమూరి తారకరామారావుపై తనకున్న ఎనలేని అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తన చేతిపై ఎన్టీఆర్ బొమ్మను పచ్చబొట్టు చేపించుకుని ఎన్టీఆర్ కిరణ్‌గా ముద్రించుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన టీడీపీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు కిరణ్‌ను అభినందించారు

- ఒంగోలు, కార్పొరేషన్, (ఆంధ్రజ్యోతి)

కిటకిట

తిరుగు ప్రయాణంలోనూ తిప్పలు..!

సంక్రాంతి ప్రభావంతో రవాణా వ్యవస్థకు డిమాండ్

బస్సులు... రైల్వే స్టేషన్‌లు రద్దీ రద్దీ..

దూర ప్రాంతాల వారికి తప్పని ప్రయాణ కష్టాలు



దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల వద్ద కిక్కిరిసి ఉన్న ప్రయాణికులు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి ప్రభావంతో రవాణా వ్యవస్థకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. పండుగకు సొంతూర్లలో గడిపి, ఉద్యోగ, ఉపాధి, చదువుల నిమిత్తం తిరిగి వెళ్లేవారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. తొమ్మిది రోజుల నుంచి రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు, ప్రయివేటు రవాణా సౌకర్యాలన్నింటిలో రిజర్వేషన్ నిల్ అనే బోర్డులు దర్శనమివ్వగా రెండు రోజుల నుంచి ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. ప్రతి ఒక్కరూ పల్లెల నుంచి పట్టణాలకు పయనం కావడంతో ప్రధాన రహదారులన్నీ ట్రాఫిక్‌తో కిటకిటలాడగా, గ్రామాలు బోసిపోతున్నాయి. మూడు రోజులపాటు పండుగ సంబరాలలో మునిగి తేలిన ప్రజలు యథావిధిగా ఉద్యోగాలకు, చదువులకు, తిరుగు ప్రయాణం ప్రారంభించడంతో మరోసారి ఇబ్బందులు తప్పలేదు. పిల్లా పాపలతో ప్రయాణం చేయాల్సి ఉండటంతో రిజర్వేషన్‌ల కోసం ఎదురు చూసినా ఈనెల 20 వ తేదీ వరకు లభించే పరిస్థితి లేదు. దీంతో ప్రయాణికులు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తుండగా, పలువురు ఆర్టీసీపైనే ఆధారపడటంతో అవస్థలు తప్పలేదు.



ఒంగోలు డిపోలో బస్సుల కోసం వేచిఉన్న ప్రయాణికులు

పల్లె వెలుగుల కోసం పడిగాపులు

పల్లెల నుంచి పట్టణాలకు ప్రయాణించేందుకు జిల్లాలో అధిక శాతం ఆర్టీసినే ఆధారం కావడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంది. పండుగ సందర్భంగా ఆర్టీసీ యంత్రాంగం కొన్ని ప్రాంతాలకే ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో అప్పుడప్పుడు వచ్చే పల్లె వెలుగు బస్సు కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులు లేక వెలవెలబోయిన బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్‌లు పండుగ ప్రభావంతో ప్రయాణికుల రాకతో రద్దీగా కనిపించాయి.

ప్రయివేటు కార్లకు డిమాండ్

రైలులో ప్రయాణించడానికి రిజర్వేషన్‌లు లేక, ఆర్టీసీలో ప్రయాణించేందుకు టిక్కెట్లు దొరక్క తిరిగి పట్టణాలకు వెళ్లేందుకు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రయివేటు ట్రావెల్స్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు సౌకర్యవంతమైన ప్రయాణం కావడంతో ప్రయివేటు కార్లపై పలువురు ఆసక్తి చూపుతున్నారు. దీంతో కార్ ట్రావెల్స్ సైతం భారీగా బాడుగులు పెంచిప్రయాణికుల నుంచి అందిన కాడికి దండుకుంటున్నారు. ఫలితంగా ఒక కుటుంబం హైదరాబాదు వెళ్లడానికి రూ.20 వేల నుంచి రూ. 30 వేల వరకు వ్యయం చేయాల్సి వస్తున్నది.

జీజీహెచ్‌లో క్యాన్సర్ శస్త్ర చికిత్స విజయవంతం

- మీడియా సమావేశంలో వైద్యుల వెల్లడి



శస్త్ర చికిత్స చేసిన మహిళతో కలిసి వివరాలను వెల్లడిస్తున్న జీజీహెచ్ వైద్యుల బృందం

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో క్యాన్సర్ శస్త్ర చికిత్స విజయవంతం అయినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ టి. జమున, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవిలత తెలిపారు. శనివారం జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తపట్నంకు చెందిన ఓ మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ జీజీహెచ్‌లో వైద్యం కోసం చేరినట్లు తెలిపారు. కాగా మహిళకు వైద్య పరీక్షలు చేయగా, క్యాన్సర్ కారక లక్షణాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ మహిళ జీజీహెచ్‌లో చేరే సమయంలో కనీసం కంటి చూపు సరిగా లేక, నడవలేని స్థితిలో ఉందని తెలిపారు. దీంతో జీజీహెచ్‌లోని ఆంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ కిషన్ పరీక్షించి పాంక్రటిక్ క్యాన్సర్‌గా నిర్ధారించినట్లు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రిలో ఈ శస్త్ర చికిత్సకు కనీసం రూ. 8లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఎంతో వ్యయంతో కూడిన ఆపరేషన్ జీజీహెచ్‌లో ఉచితంగా చేసామని తెలిపారు.

డాక్టర్ కిషన్ మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన ఆపరేషన్ చేయడానికి వైద్య పరికరాలు, మందులు ఖర్చు అధికంగా ఉంటుందని తెలిపారు. అయినప్పటికీ జీజీహెచ్‌లో తాను, తన సహ వైద్యులు డాక్టర్‌లు జయ సుందరం, త్రినాథ్ కుమార్, రంజిత్, హిమబిందు, సంహిత, శ్రావ్య, సత్య, నాని, వర్షితలు సుమారు ఆరు గంటలపాటు ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ వైద్యశాలలో అతిక్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో మహిళ ఆరోగ్యంగా ఉందని తెలిపారు.


ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య తదితరులు


ఎన్టీఆర్ పార్కులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్


మద్దిరాలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్

ఎన్టీఆర్ పేదల సంక్షేమ సారథిగా పనిచేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ పేర్కొన్నారు. కొండపి, ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గ వర్గాల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలకు వారు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

మంత్రి స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు ● మాజీ సీఎంకు ఘన నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాల ఏర్పాటు


ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్


కమ్మపాలెంలో...

ఒంగోలు నియోజకవర్గంలో..

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి స్ఫూర్తి ప్రదాత, తెలుగు ప్రజల కీర్తిన చాటిన యుగపురుషుడు మాజీ సీఎం నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుల కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు ఎమ్మెల్యే జనార్దన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ముందుగా స్థానిక అద్దంకిబస్టాండ్‌లోని ఎన్టీఆర్, మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు ఎమ్మెల్యే దామచర్ల, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగుల ప్రజల కీర్తిని చాటడమే కాకుండా సినీ నటుడుగా, రాజకీయనాయకుడుగా అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్టీఆర్ అహర్నిలు కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కొనసాగించేందుకు కృషి చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, మంత్రి శ్రీనివాసరావు, ఈదర మోహన్‌బాబు, కంది రవిశంకర్, షేక్ కపిల్‌బాషా, కొమ్మూరి రవిచంద్ర, వైవీ.సుబ్బారావు, ఆర్ల వెంకటరత్నం, నాళం నరసమ్మ, కామరాజుగడ్డ కుసుమకుమారి, పెద్దిశెట్టి వరలక్ష్మి, తేళ్ళ అరుణ, బీరం అరుణ, పసుపులేటి సునీత, శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పార్కులో..

స్థానిక చెన్నకేశవస్వామి లేఅవుట్ వాకర్స్ అసోయేషన్, ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పార్కులోని ఆయన విగ్రహానికి నివాళుర్పించారు. కార్యక్రమంలో చెన్నుపాటి వరప్రసాద్, కుర్రా భాస్కర్‌రావు, గణపతి మాస్టర్, ఆవుల ప్రసాద్, గోరంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

నగరంలో..

తూర్పు కమ్మపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి 7,8 డివిజన్ కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్షవర్త్, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. అంజయ్యరోడ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డివిజన్ నేతలు దాయనేని ధర్మ, నల్లూరి ప్రదీప్ పాల్గొన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద, ఆర్టీసీ డిపో ఎదురు, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించడంతో పాటు అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కొణిజేడు బస్టాండ్ సెంటరులో పెద్దిశెట్టి చంద్ర, పెద్దిశెట్టి వరలక్ష్మి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక కేశవసామిపేటలో జూటూరి కృష్ణ, గండికోట నారాయణ, పప్పు శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎదురు కోలాస్ వద్ద మురళీ, సురేష్, బబ్లీ, ఇక 5వ డివిజన్‌లో ఆవుల శ్రీనివాసరావు, ఆయా డివిజన్లలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.

పలు గ్రామాల్లో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం త్రోవగుంట, కొప్పోలు, ముక్తినూతలపాడు, అలాగే మండలంలోని యరజర్ల, ఉలిచి తదితర గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో కొప్పోలు పాలకేంద్రం అధ్యక్షుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు, వడ్లమూడి మునీంద్ర, దాసరి నరేష్, నడిపినేని భాస్కర్, కాట్రగడ్డ నాగేశ్వరరావు, శనగల నర


త్రోవగుంటలో నాయకుల నివాళి

సారెడ్డి, బత్తినేని కృష్ణమూర్తి, దొడ్డ చంద్రశేఖర్, పారా రమేష్, గద్దల శ్రావణ్, నూనే ఉదయకుమార్‌రెడ్డి, కాట్రగడ్డ వెంకటరమణయ్య, మాదాల ఓంకారం, మన్నెం వెంకటసురేష్, క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

మద్దిరాలపాడులో ఎమ్మెల్యే బీఎన్ నివాళి

నాగులుప్పలపాడు: మద్దిరాలపాడులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ హాజరై బస్టాండ్‌సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అడకా స్వాములు, గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, పొనుబోతు సునీల్, సర్పంచ్ స్వర్ణ అనురాధ, నెప్పల శివకృష్ణ, దివి పున్నారావు, స్వర్ణ కిషోర్‌బాబు, తాళ్లూరి ఆంజనేయులు, పొలడుగు మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాగులుప్పలపాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఆవిష్కరించి నివాళులర్పించారు. నాగులుప్పలపాడులోని ఎన్టీఆర్ విగ్రహానికి ఉప్పుటూరి హరినాథ్, గూడూరి ఝాన్సీకాకర్ల లక్ష్మీవరప్రసాద్,దివి పున్నారావు, ఎం.ముప్పాళ్లలో నాయకులు వైకుంఠ వీరాంజనేయులు నివాళులర్పించారు. ఉప్పుగుండూరులో కాకతీ


నాగులుప్పలపాడులో నివాళులర్పిస్తున్న హరినాథ్, ఝాన్సీ, నాయకులు

య సేవా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు సిమ్స్ వైద్యశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సమితి ఆధ్వర్యంలో ఉప్పుగుండూరులో నిర్వహించిన పలు పోటీల విజేతలకు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముప్పవరపు వీరయ్యచౌదరి, తేళ్ల మనోజ్‌కుమార్, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గుమ్మడి సాయిబాబా,కాట్రగడ్డ చంద్రబాబు, కనగాల శ్రీను, శ్రీకాంత్, కనగాల రామకృష్ణ, నల్లూరి మోహనరావు, మారెళ్ల వెంకటశేషయ్య, కిరణ్‌కుమార్, షేక్ ఖాజావలి, సర్పంచ్‌లు పాలపర్తి బాలకోటి, పోలినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో..

సంతనూతలపాడు: ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలోని పలుగ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ వద్దనున్న ఎన్టీఆర్, డాక్టర్ మన్నం సింగయ్య విగ్రహాలకు నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ మండల చైర్మన్ శనగల వెంకటరమణ, నాయకులు అడకా స్వాములు, తన్నీరు శ్రీను, ముప్పరాజు శ్రీను, ఎం.రంగనాయకమ్మ, ఆర్.అంకారావు, ఆర్.సురేష్‌బాబు, ఎన్‌వీ.సుబ్బారావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీరామ్మూర్తి, బి.శంకర్, ఎన్ఎస్.చౌదరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహానికి జనసేన మండల అధ్యక్షుడు ముద్రగడ పవన్, బీజేపీ మండల అధ్యక్షుడు తెల్లమేకల శ్రీను నివాళులర్పించారు. పేర్నమిట్టలోని ఎన్టీఆర్ కళాప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక టీడీపీ నాయకులు నివాళులర్పించారు. మైనంపాడులోను ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్, నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం చీమకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం భారీగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, తక్కెళ్లపాటి రమేష్, కాట్రగడ్డ రమణయ్య, పూనాటి వెంకట్రావు, కందిమళ్ల గంగాధరరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, కొత్రపు రాఘవరావు, సూరంపల్లి హనుమంతరావు, వేల్పుల శ్రీనివాసరావు, ఎనికపాటి లక్ష్మీనరసయ్య, అత్యాల ఏసోబు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: ఎన్టీఆర్ వర్ధంతిని శనివారం మద్దిపాడులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, అడక స్వాములు, నల్లూరి సంజీవరావు, నల్లూరి రామచంద్రయ్య, మండవ గోపీచంద్, ముల్లూరి మురళి, పోతినేని రామయయ, ఉప్పుటూరి మహేష్, నల్లూరి వెంకట్రావు, చెన్నుపాటి వంశీకృష్ణ, పాటిబండ్ల అంజయ్య, రావి నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం నటరాజ్ కళాకేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్దకొత్తపల్లిలో సైతం ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అరుంధతి నగర్‌కు చెందిన పూనూరు రామయ్య, జెన్నెపోగు పౌలుకు ఒక్కొక్కరికీ


పెద్దకొత్తపల్లిలో నివాళులర్పిస్తున్న శ్రేణులు

రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని జయంత్‌బాబు అందజేశారు. కార్యక్రమంలో నల్లూరి రామచంద్రయ్య, నర్రా సురేష్, నల్లూరి సంజీవంరావు, నల్లూరి అనూష, మండవ గోపీచంద్, పోతినేని రామయ్య, మలసాని నరేష్, నాతాని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి ఎన్టీఆర్ : మంత్రి స్వామి

పొన్నలూరు: ఎన్టీఆర్ పేదల సంక్షేమ సారథిగా పనిచేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పొన్నలూరులోని బస్టాండ్ సెంటర్‌లోని దివంగత ఎన్టీఆర్, దివంగత దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు సాగిస్తున్నారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు మండవ ప్రసాద్, కర్ణా కోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, అనుమోలు సుధాకర్ చౌదరి పాల్గొన్నారు.

మర్రిపూడిలో..

మర్రిపూడి: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మర్రిపూడిలోని బస్టాండ్ కూడలిలో గల ఆయన విగ్రహానికి మంత్రి స్వామి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, చేరెడ్డి నర్సారెడ్డి, తుళ్ళూరి నరసింహారావు, దాసరి వెంకటేశ్వర్లు, గొంతు హనుమారెడ్డి, సారెడ్డి నరసింహారెడ్డి, వైవెంకటరెడ్డి, సారెడ్డి ఓబులరెడ్డి, కె.మోహన్‌రావు, మద్దూరి దాసు, బూదాల దాసు పాల్గొన్నారు.

కొండపి మండలంలో..

కొండపి: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మహోన్నత శక్తి అని ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కొండపిలోని బస్టాండ్ సెంటర్‌లోని దివంగత ఎన్టీఆర్, దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు సత్య నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, దామా మురళి, గుండపనేని రామ్మూర్తినాయుడు, పోటు శ్రీనివాసరావు, మారెడ్డి సుబ్బారెడ్డి, కొర్రపాటి వసంతరాయుడు, ఖాతంషా, బూదవాటి సోమయ్య, నన్నూరి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

పెరిదేపిలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మారిటైం చైర్మన్ సత్య, నాయకులు పాల్గొన్నారు. ఇలవర (నేతివారిపాలెం) లో గోరంట్ల పున్నయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్, దివంగత దామచర్ల విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేశారు.

జరుగుమల్లి మండలం కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, పోటు శ్రీనివాస మురళి, ఏలూరి రాంబాబు, గుండపనేని వెంకటేశ్వరరావు (జీవీ), కామాక్షయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ: స్థానిక కందుకూరు రోడ్డు కూడలిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని ఎన్టీఆర్, మాజీమంత్రి దామచర్ల ఆంజనేయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, షేక్ షంధానీబాషా, కూనపరెడ్డి సుబ్బారావు, మందలపు గాంధీచౌదరి, సుదర్శిచంటి, పులి ప్రసాద్, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, బ్రహ్మేశ్వరరావు, నర్రా రాంబాబు, గుదే వెంకటేశ్వర్లు, యస్థాని పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు: మండలంలోని తూర్పునాయుడుపాలెంలో గల డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్, మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్ నివాళులర్పించారు. టంగుటూరు లోగల మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తన కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పోతుల నరసింహారావు, పమిడి సుబ్బానాయుడు, కసుకుర్తి శ్రీధర్, తాట్టింపూడి కొండయ్య, గర్నిపూడి నరసింహారావు, చిడిపోతు కోటేశ్వరరావు, సతీష్ తదితరులున్నారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల పాత్ర కీలకం : ఎస్పీ

ఒంగోలు క్రైం, జనవరి18(ఆంధ్రజ్యోతి): పోలీస్‌శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ ఏఆర్.దామోదర్ పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ కాలంలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలు మరోసారి నెమరు వేసుకుని తమ సామర్థ్యాలను తీర్చిదిద్దుకోవడానికి మొబలైజేషన్ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు శాంతిభద్రతలలో బలమైన శక్తిగా ఉపయోగపడుతుందని, ఈనెల 18 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఈ తరగతులు జరుగుతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, జనవరి18(ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఒంగోలు-కరవది మధ్య రైల్వే లైన్‌పై శనివారం జరిగింది. మృతుడి వయస్సు సుమారు 30 ఏళ్ల వయస్సు ఉంటుందని, వైట్ కలర్‌పై డిజైన్ షర్టు, నలుపు రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, కుడి చేయి పైన అజయ్ అని, ఎడమ చేతి పైన ఓం అని, హిందీలో త్రిశూలం బొమ్మలను పచ్చబొట్టు ఉన్నట్లు రైల్వే ఎస్సై అరుణకుమారి తెలిపారు. మృతిడి వివరాలు తెలిసినవారు రైల్వే పోలీసులను 9440627647 సెల్ నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.

డీఎస్పీ విచారణ

నాగులుప్పలపాడు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరులోని అంబేడ్కర్ కాలనీకి చెందిన కందుల ప్రవీణ్ ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో శనివారం డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. మృతుడి తండ్రి దానియేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు నగరం గోపాల్‌నగర్‌కు చెందిన ఓ యువతితో పాటు తండ్రి, ఆమె స్నేహితురాలిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో డీఎస్పీ మృతుడి కుటుంబసభ్యులను, సాక్షులను విచారించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘ నాయకులు డీఎస్పీని కలిసి విన్నవించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఎంహెచ్‌వో

నాగులుప్పలపాడు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. అమ్మనబ్రోలు ప్రభుత్వ వైద్యశాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీకాల వివరాలను ఎప్పటికప్పుడు ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో విధిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గర్భిణులు, శిశువులకు వైద్య సేవలను సక్రమంగా అందించాలని తెలిపారు. సమయపాలన పాటించాలన్నారు. అనంతరం వైద్యశాలలోని మెడికల్ కిట్లు, మందులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఎన్నిక ఏకగ్రీవం

ఒంగోలు(రూరల్), జనవరి18(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పల్లెపాటి ప్రియాంకను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఒంగోలు ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో డ్వాక్రా గ్రూపుల మండల మహిళా సమాఖ్య వార్షిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పెదశింగు జ్యోతి, ఉపాధ్యక్షురాలిగా గద్దల ఆదెమ్మ, కోశాధికారిగా నలమోతు శారద, సహాయకార్యదర్శిగా కందిమళ్ల పద్మావతి ఎన్నికయ్యారు. కర్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ, ఏపీఎం శ్రీనివాసప్రసాద్, లీగల్ కోఆర్డినేటర్ గుడిపూడివెంకటసుబ్బయ్య, సీసీలు పాల్గొన్నారు.

పేద యువకుని జీవనోపాధికి ఆర్థికసాయం


చెక్కును అందజేస్తున్న నాగసత్యలత

ఒంగోలు కల్చరల్/ఒంగోలు కార్పొరేషన్, జనవరి18(ఆంధ్రజ్యోతి): నిరుపేద యువకుని జీవనోపాధికి రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా కమ్మ వారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత జన్మదినం పురస్కరించుకుని శనివారం అందించారు. చదువుకుని ఎటువంటి ఉపాధి లభించని దుగ్గినేని రమేష్‌కు స్థానిక అన్నవరప్పాడులోని శివం ఫౌండేషన్‌లో నాగసత్యలత చేతుల మీదుగా చెక్కును అందజేశారు. అనంతరం అనాథలకు వస్త్రాలను పంపిణీ చేశారు. కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, కార్యదర్శి ఆలా హనుమంతరావు, శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి, చిడిపోతు వెంకటేశ్వర్లు, దుగ్గినేని వెంకట్రావు, మారెళ్ల సుబ్బారావు, గుండ్లకమ్మ సాహిత్య సమితి అధ్యక్షుడు మండవ సుబ్బారావు, మండవ లావణ్య, లక్ష్మి, కార్పొరేటర్ చింతపల్లి గోపీనాథ్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే దామచర్ల సతీమణి నాగసత్యలత పుట్టినరోజు సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డులోని బొమ్మరిల్లులో కేక్ కట్ చేశారు. చిన్నారులకు స్వీట్లు పంచారు. భోజనం ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో దామచర్ల కుమార్తె అనీషా లక్ష్మి, బెజవాడ మురళీకృష్ణ, పొనకాల అనీల్ కుమార్, కుర్ర అయ్యప్ప, నిడమనూరి పావని, పి.కావ్య, పి.మంజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశపరీక్ష

ఒంగోలు విద్య, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశానికి శనివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగింది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం 54శాతం మంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు 5,484కి 2,967మంది పరీక్ష రాశారు. 2,517మంది గైర్హాజరయ్యారు.

సింగరాయకొండ: సింగరాయకొండ రైల్వేస్టేషన్ రోడ్డులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో, మూలగుంటపాడు ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించారు. 486 మందిని కేటాయించగా కేవలం 262 మంది విద్యార్థులే పరీక్షకు హాజరయ్యారు.

విద్యా ప్రదాత జజ్జర పిచ్చయ్యపంతులు


నివాళులర్పిస్తున్న రంగారావు

మద్దిపాడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల పిల్లల విద్యా ప్రదాత జజ్జర పిచ్చయ్యపంతులు అని ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ రంగారావు పేర్కొన్నారు. శనివారం మద్దిపాడులో పిచ్చయ్యపంతులు వర్ధంతిని కొచ్చర్ల అంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం పిచ్చయ్యపంతులు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్ కొచ్చర్ల పోలురాజీ, జజ్జర శరత్ బాబు, జె.ప్రభుకుమార్, జగన్మోహన రావు, గంగిశెట్టి నరసింహారావు, ఈమని సుబ్బారావు, బుజ్జి, కాకుమాను సుబ్బారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

మద్దిపాడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మద్దిపాడులో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు తహసీల్దార్ సృజన్‌కుమార్ శనివారం స్థలాలను పరిశీలించారు. ఇటీవల మద్దిపాడుకు వచ్చిన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు గ్రామస్థులు కొందరు అంగన్‌వాడీ సెంటర్ల దుస్థితిని వివరించారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ గ్రామం మధ్యలో ఎటువంటి స్థలాలు లేకపోవడంతో బీసీకాలనీలో ఉన్న పాత అంగన్‌వాడీ సెంటర్‌ను కూల్చివేసి అక్కడే నిర్మాణం చేపట్టే విధంగా, ఎస్సీ కాలనీలో సగం వరకు నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

ఒంగోలు విద్య, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఏపీ టీచర్స్‌గిల్డ్ జిల్లా సమావేశంలో తీర్మానించారు. శనివారం ఒంగోలులోని ఏపీటీజీ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా ప్రధానకార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని కోరారు.

ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన 'ప్రకాశం'


ఒంగోలులో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల


చీమకుర్తిలో చీపురు పట్టి ఊడ్చుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

- కలెక్టర్ అన్సారియా
- ఒంగోలులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
- హాజరైన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ప్రకాశం జిల్లాగా ఆవిష్కృతం అవుతుందని కలెక్టర్ తమీమ్ అన్సారీయా పేర్కొన్నారు. స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఒంగోలులో నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక మామిడిపాలెంలోని 1వ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన జంగిల్ క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇందులో స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా చేసేందుకు ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు చుట్టూ శుభ్రం చేయించి, ఫుడ్‌కోర్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు చింతపల్లి గోపి, ఈదర వెంకటసురేష్ బాబు, ఎంతః చంద్రయ్య, డీతః పద్మజ పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ చీమకుర్తికి అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే బీఎన్

చీమకుర్తి: చీమకుర్తి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కోరారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని శనివారం చీమకుర్తి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ చీపురు చేపట్టి మున్సిపాలిటీ పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం మొక్కను నాటారు. కార్యక్రమంలో కమిషనర్ వై.రామకృష్ణయ్య, సీఐ సుబ్బారావు, తహసీల్దార్ బ్రహ్మయ్య, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి కోటేశ్వరరావు, రమణయ్య, గంగాధరరావు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

సంతనూతలపాడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): టీడీపీ నేత, రిటైర్డ్ ఎంపీడీవో బికారి సాహెబ్ ఆరో వర్ధంతి సందర్భంగా శనివారం సంతనూతలపాడులో ఆయన చిన్న కుమార్తె ఎండీ.హసీనాబేగం అందించిన నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ చేతులమీదుగా నిరుపేదలకు అందించారు. 80 మంది పేదలకు 25 కిలోల బియ్యం బస్తా, ఇతర సరుకులు పంపిణీ చేశారు. తొలుత బికారిసాహెబ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సేవాసంకల్ప్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలను అందంగా తీర్చి దిద్దాలి

● జడ్పీ సీఈవో చిరంజీవి

ఒంగోలు(రూరల్), జనవరి18(ఆంధ్రజ్యోతి): గ్రామాలను అందంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని జడ్పీ సీఈవో చిరంజీవి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. పారిశుధ్యంపై గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని వీధులను, చెత్త సంపద తయారు కేంద్రాలను పరిశీలించారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. గృహాలకు వద్దకు వచ్చిన మూడు చక్రాల రిక్షాలలో ఇళ్లలోని చెత్తను వేయాలని కోరారు. కార్యక్రమంలో డీపీవో వెంకటనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, డీఎల్‌పీవో పద్మ, ఎంపీడీవో శేషుబాబు, ఈవోఆర్డీ ఎ.బాలచెన్నయ్య, ఎంపీటీసీ జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: కలెక్టర్ ఆదేశాల మేరకు సంతనూతలపాడులో శనివారం ఎంపీడీవో డి.సురేష్‌బాబు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ వేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవో ప్రతాప్, సర్పంచ్ నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ

సబ్‌జైలులో న్యాయాధికారి తనిఖీ


సబ్‌జైలును పరిశీలిస్తున్న న్యాయాధికారి బాలాజీ

మార్కాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ జైలును మార్కాపురం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.బాలాజీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ముందుగా సబ్‌జైలు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. వారికి సక్రమంగా అన్ని సేవలు అందుతున్నాయో లేవో అడిగి తెలుసు కున్నారు. ఎవరైనా బెయిల్ పొందేందుకు ఇబ్బందులు ఉంటే మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పి.రామచంద్ర, పారలీగల్ వలంటీర్ షేక్ బాషా, కోర్టు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : జిల్లా కోర్టు ఆదేశాల మేరకు స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు పట్టణంలోని సబ్‌జైలును న్యాయవాది సి.హెచ్.పోలయ్య, పారాలీగల్ వలంటీర్ అద్దంకి మధుసూదన్‌రావు శనివారం తనిఖీ చేశారు. ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు, ఆరోగ్య సమస్యలు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైలు కానిస్టేబుల్ రమణయ్య తదితరులు ఉన్నారు.

సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తాం


ఆక్రమణలు పరిశీలిస్తున్న కమిషనర్

మార్కాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రహదారిని సమగ్రంగా సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రహదారిని శనివారం కమిషనర్ నారాయణరావు, సర్వేయర్ సంజీవయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సర్వే సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో ఎంతమేర రహదారి ఆక్రమణకు గురైందో గుర్తించారు. వాస్తవానికి 395/బి సర్వే నెంబర్ మొత్తం రహదారి అయినా పలుచోట్ల మలుపులు తిరిగి ఉన్నట్లు రికార్డుల్లో ఉందన్నారు. రహదారి మాత్రం ఎలాంటి మలుపులు లేకుండా చక్కడా ఉన్నందున రెండు వైపులా ఉండే సర్వే నెంబర్లను పూర్తిస్థాయిలో సర్వే చేయాల్సి ఉంటుందని సర్వేయర్ సంజీవయ్య తెలిపారు. డివిజనల్ సర్వేయర్ సూచనల మేరకు ప్రత్యేక టీమ్‌తో త్వరలో సర్వే చేయాల్సి ఉందన్నారు. రహదారికి వీలైనంత త్వరగా సమగ్రంగా సర్వే నిర్వహించాలని కమిషనర్ నారాయణరావు సూచించారు. కార్యక్రమంలో సర్వే, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సనాతన ధర్మంలోనే షిరిడీ సాయి మందిరాలు


మాట్లాడుతున్న సేవా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : షిరిడీ సాయిబాబా మందిరాల నియమ నిబంధనలన్ని హిందూ సనాతన ధర్మంలోనే కొనసాగుతున్నాయని షిరిడీ సాయిబాబా ధర్మపరిరక్షణ సేవా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ బజార్‌లోని షిరిడీ సాయి మందిర షిరిడీ సాయి ఫంక్షన్ హాల్‌లో సొసైటీ రాష్ట్ర కోశాధికారి గోపాలుని హరిహరరావు అధ్యక్షతన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా షిరిడీ సాయిబాబా మందిరాలు ఎన్నో ఉన్నాయని, వాటిల్లో సాయిసేవకులు సనాతన ధర్మంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో సాయిబాబాపై అనేక ఆరోపణలు చేయటం సమంజసం కాదన్నారు. ఆయన ఒక ముస్లిం అంటూ హేళన చేస్తూ, సాయిబాబా సేవకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయిబాబా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు ప్రతి జిల్లాల్లో ప్రెస్‌మీట్లు పెడుతున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి రజనీ కుమార్, మార్కాపురం సాయిమందిర అధ్యక్షులు పేరం సత్యనారాయణ, సాయి సుబ్బారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి

మార్కాపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఆటోలు, లారీలు, కార్లు నడిపే వాహనాల డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలని మార్కాపురం రవాణాశాఖ అధికారి బి.అమర్‌నాయక్ అన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో శనివారం రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన డ్రైవర్లకు నేత్ర, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆర్టీవో అమర్‌నాయక్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ నెల 16 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగుతాయన్నారు. డాక్టర్ శ్రీసాయి చరణ్‌తేజ్ మాట్లాడుతూ కంటికి సంబంధించిన సమస్యల వలన డ్రైవింగ్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ముందు జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు. మొత్తం 100 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌వీఐ ఎం.మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

గిద్దలూరుటౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎంఆర్‌పీఎస్ కార్యాలయం నందు ఆ సంఘం అనుబంధ సంఘాలైన ఎంఈఎఫ్, ఎంఎస్‌పీ సంఘాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఎంఈఎఫ్ సలహాదారులు కొండెపోగు దేవప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరుగగా నియోజకవర్గంలోని గిద్దలూరు మండలానికి సంబంధించి ఎంఈఎఫ్ అధ్యక్షులుగా సగినాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా టత్తూరి విజయరాజు, బేస్తవారిపేట మండలానికి అధ్యక్షులుగా తోటకూరి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా చల్లగాలి జోసఫ్, అర్ధవీడు మండలానికి అధ్యక్షులుగా చిట్టెం ఉదయ్, ప్రధాన కార్యదర్శిగా పి.ఎం.ఎస్.రాజు, కంభం మండలానికి అధ్యక్షులుగా కాకర్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా పులిగుజ్జు మహేష్, కొమరోలు మండలానికి అధ్యక్షులుగా పెరికె జగజ్జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ బాధ్యులుగా పాటిబట్ల లాబాను, కత్తి రాజశేఖర్, తాతపూడి హరీష్, ఎంఆర్‌పీఎస్ యువసేన సభ్యులుగా సిరివెళ్ల ఆంటోని, పందీటి ఏదిత్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ నూతన సంవత్సర కేలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎంఈఎఫ్ కార్యదర్శి పానుగంటి ఎలిసన్, ఎంఈఎఫ్ పరిశీలకులు రామారావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు సి.హెచ్.లక్ష్మయ్య, బి.ప్రసాద్, పి.రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అశోక్‌రెడ్డి, కార్యకర్తలు, బేస్తవారపేటలో నివాళి, మార్కాపురంలో దోర్నాల కూడలిలో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కార్యకర్తలు

ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి

- టీడీపీ ఆధ్వర్యంలో విశేషంగా కార్యక్రమాలు
- పలుచోట్ల రక్తదాన శిబిరాల ఏర్పాటు

గిద్దలూరుటౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల హృదయాలలో నిరంతరంగా నిలిచే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలను పట్టణంలోని విటా సుబ్బరత్నం కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కూటమి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన సామాజిక ఉద్యమ నిర్మాత నందమూరి తారక రామారావు అన్నారు. సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీ పరులైన నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్‌టీఆర్‌కే దక్కుతుందన్నారు. నటనలోనూ, రాజకీయం లోనూ తనదైన శైలిలో ప్రజల మన్ననలు పొందార న్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబా, బీజేపీ నాయకులు డాక్టర్ జేవీ.నారాయణ, పిడతల రమేష్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు షానేషావలి, కౌన్సిలర్లు లొక్కురమేష్, గడ్డం భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, బిల్లా రమేష్, ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్, టీడీపీ నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, మహిళ నాయకురాలు కె.లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

206 మంది రక్తదానం

ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా 206 మంది రక్తదానం చేశారు. మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అభినందించారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు అయ్యారని కొనియాడారు.

కంభం : ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ముస్లిం మైనారిటీ నాయకులు, టీడీపీ ఎన్‌టిఆర్ ప్రచార సభ్యులు సయ్యద్ రఫి ఆధ్వర్యంలో మండలంలోని ఎల్‌కోట గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఆర్ఐ రఫి మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భవించినప్పటి నుంచి ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చార న్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నూరుల్లాఖాద్రి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఖాదర్ హుస్సేన్, చమన్, సాదిక్, అన్వర్, ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ సెల్ కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్, రావిపాడు మాజీ సర్పంచ్ కోటయ్య పాల్గొన్నారు.

బేస్తవారపేట : బేస్తవారపేటలోని బస్టాండ్ కూడలిలో టీడీపీ మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డి.సైదులు, ప్రధాన కార్యదర్శి నరసింహ, క్లస్టర్ ఇన్‌చార్జ్ మూప్పూరి రాము, బి.సుబ్బరత్నం, సత్యేలి కృష్ణ యాదవ్, బుద్దుల ప్రేమానంద్, సుబ్రహ్మణ్యం, దూదెకుల ఆదాం, చిన్న ఓబినేనిపల్లె సర్పంచ్ బి.శ్రీనిశ్వ రెడ్డి, దూదెకుల హుస్సేన్, బి.అరుణ్ కుమార్, సందు రమేష్, అనిత, నాగూర్, బి.శంకర్, ఆకుల శ్రీను, దూదెకుల శివ, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : పట్టణంలోని దోర్నాల బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారన్నారు కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, నాయకులు షేక్ షెక్షావలి, తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ మౌలాలి, రమణ, మయూరి ఖాశిం, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గాయం వెంకటనారాయణరెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, పఠాన్ హుసేన్‌ఖాన్, గులాబ్, నాగెళ్ల వెంకటేశ్వర్లు, గుంటక వెంకటేశ్వరరెడ్డి, షాకీర్, గోగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బత్తుల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక సర్వజన వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ నియోజకవర్గ నాయకులు కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, వక్కలగడ్డ మల్లికార్జున, మాలపాటి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు : తర్లుపాడు బస్టాండ్ సెంటర్‌లో ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్ధంతి వేడుకలు నిర్వహించి రోగులకు పాలు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ రావి బాసపతిరెడ్డి, టీడీపీ నాయకులు కాశంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, జి.సుబ్బయ్య, ఎస్.లక్ష్మయ్య, కాశీంవలి(బొంబాయి), పలువురు తెలుగు తమ్ముళ్ల పాల్గొన్నారు.

పొదిలి : టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమా లను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెద్దబస్టాండ్, చిన్నబస్టాండ్ కూడళ్లలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెద్దదోర్నాల : స్థానిక నటరాజ్ కూడలిలో దివంగత ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, కే సుబ్బారెడ్డి,షేక్ భాష, నాగెళ్ల సత్యనారాయణ, షేక్ మౌలాలి, షేక్ రఫీ, జీ.వెంగళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొత్త అన్నసముద్రం, చెర్లోపల్లి, మిట్టపాలెం గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాతముడివేముల, ఒడ్డుపాలెం, త్రిపురాంతకంలో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటి వైస్ చైర్మన్ పి.గురవారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు వి.అంకారావు, ఊట్ల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వ రెడ్డి, పి.నాసరరెడ్డి, రాయుడు, కోటయ్య, జనసేన మండల అధ్యక్షుడు మల్లిఖార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : ప్రపంచానికి తెలుగోడి సత్తా చాటిచెప్పిన ఒకే ఒక్క నాయకుడు నందమూరి తారకరామారావు అని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాచర్ల - మార్కాపురం జాతీయ రహదారిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నడుస్తున్న సమయంలో రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో, దేశంలో ఒక మైలురాయిగా నిలిపారన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన మరణాంతరం ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని అంచెలంచెలుగా ప్రజల్లోకి తీసుకు పోయారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ముందుకు నడుస్తున్నారని అన్నారు.

మెగా రక్తదాన శిబిరం

స్థానిక పార్టీ కార్యలయంలో ఇన్‌చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి నియోజకవర్గం నుంచి నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో టీడీపీ మండల ఆధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలీ(మ్యాక్స్) నాయకులు వేగినాటి శ్రీను, కొత్తమాసు ఆనంత వెంకట సుబ్రహ్మణ్యం, తోట మహేష్‌నాయుడు, కామేపల్లి వెంకటేశ్వర్లు, ఎంసీహెచ్ మంత్రునాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, పెరుమాళ్ల మల్లికార్జునరావు, చెవుల ఆంజయ్య, శ్రీశైలపతి నాయుడు, రవణమ్మ ముతులూరి మల్లికార్జున చారి, గజ్జా వెంకటేశ్వర్లుతో పాటు ఐదు మండలాల నాయకులు, అభిమానులు, యువత పాల్గొన్నారు.


మార్కాపురంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నేతలు


తర్లుపాడులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు




పొదిలిలో పేదలకు రొట్టెలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, వై.పాలెంలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు, వై.పాలెంలో రక్తదానం చేస్తున్న యువత

కులగణనతోనే బీసీల సమస్యలకు పరిష్కారం

ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు


కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు

మార్కాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కులగణన నిర్వహించడం ద్వారానే బీసీల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు సరైన రిజర్వేషన్లు కేటాయించాలన్నా, అన్ని రకాల సమస్యలు పరిష్కారం కావలన్నా కులగణనే కీలమని శంకరరావు అన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు కూటమి ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. దాని ద్వారానే జాతీయస్థాయిలో రోహిణి కమిషన్ సిఫారసుల మేరకు ఓబీసీ గణన, కులగణన జరుగుతుందన్నారు. త్వరలో కేంద్రం నిర్వహించే జనగణనలో సమగ్ర కులగణన చేయాల్సి ఉందన్నారు. గతంలో కులగణన చేపడతామని ప్రధాని మోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్‌లు వాగ్దానం చేశారన్నారు. కానీ నేడు కులగణనపై కేంద్రం తాత్సారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, మార్కాపురం గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రమణ, మార్కాపురం గౌడ భవన్ ఛైర్మన్ ఇల్లూరి రంగస్వామి, బత్తిన శ్రీనివాసరావు, రంగనాయకులు, రంగారావు, కంచర్ల వెంకటేశ్వర్లు, గాలం కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శాశ్వత సభ్యతం నమోదు

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పెద్దార వీడు మండలం శివాపురానికి చెందిన టీడీపీ యూత్ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి శనివారం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో లక్ష రూపాయలతో శాశ్వత టీడీపీ సభ్యత్వ నమోదును చేసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన లెజండరీ బ్లెడ్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఈ సభ్యత్వ నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ ఎరిక్షన్ బాబు నమోదు కార్డును అందజేసి అభినందించారు. ఆయనతో పాటు మండల నాయకులు, తోటి మిత్రులు అభినందించారు.

బీజేపీ పట్టణాధ్యక్షుడిగా ఆంజనేయులు


నియామకపత్రం అందజేస్తున్న నేతలు

మార్కాపురం వన్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆంజనేయులను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బి.మల్లారెడ్డి, పీవీ కృష్ణారావు, బి.కృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కమలా హైస్కూల్, సెయింట్‌ఆన్స్ పాఠశాల, గురుకుల పాఠశాలలలో పరీక్షలు నిర్వహించారు. 1518 మందికి గాను 879 మంది హాజరయ్యారు. 639 మంది గైర్హాజరయ్యారు. పరీక్షను అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించారు.

ఎస్ఐ చొరవతో మురుగు తొలగింపు

- వాహనదారులకు తప్పనున్న కష్టాలు

పుల్లలచెరువు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పుల్లలచెరువు మండలం ముటుకుల పంచాయతీ సింగుపల్లిలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై బురదను ఏట్టకేలకు తొలగించారు. శనివారం పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ సంపత్ కుమార్ చొరవతో రోడ్డుపై బురదను తొలగింపు చర్యలు చేపట్టారు. సింగుపల్లిలోని ఆర్‌అండ్‌బీ సీసీ రోడ్డుపై మూడేళ్లుగా మురుగు నీరు పారుతోంది. దీంతో మర్రివేముల గ్రామానికి చెందిన పలువురు బురదతో జారీ పడి స్వల్ప గాయాలు అవడంతో పాటు నిత్యం ప్రయియాణీకులు ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయం ఎస్ఐ దృష్టిసారించి పంచాయతీ అధికారులతో మాట్లాడి సైడ్‌కాలువలు తీయించి మురుగును తొలగించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ యలకా శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన క్యారమ్‌బోర్డ్ టోర్నమెంట్

- ప్రథమ బహుమతి దక్కించుకున్న సలాం మహేష్

పొదిలి, జనవరి (ఆంధ్రజ్యోతి) : పొదిలి యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో మూడురోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి క్యారమ్‌బోర్డ్ టోర్నమెంట్ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో సలాంమహేష్ ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ, తృతీయస్థానాల్లో రాయుడు, ముమ్మ, జోసఫ్, అఫ్రోజ్‌లు నిలిచారు. వారికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, ముల్లా ఖుద్దూస్‌ల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేశారు.

గిరిజన గూడేలలో వైద్య శిబిరం

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బిల్లగొంది, గౌతమ బుద్ధిని కాలనీ, పుల్లమ్మ పెంట గిరిజన గూడాలలో శనివారం వైద్యులు కోటానాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఆయా గిరిజన గూడాలలో 50 మంది గర్భిణులు మహిళలకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు మందులు పంపిణి చేయాలని, సూచనలు ఇచ్చారు. చిన్న పిల్లలకు టీకాలు వేశారు. ఆయా గూడేలలో ప్రజలకు రోగాలపై అవగాహన కల్పించి మందులు పంపిణి చేశారు. ఈ మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్


కార్యాలయ పరిసరాల్లో పిచ్చిచెట్లు తొలగిస్తున్న నేతలు

మార్కాపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): స్థానిక తర్లుపాడు రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయంలో సరిసరాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఈఈ, డీఈఈ, మార్కాపురం టౌన్, రూరల్ ఏఈల కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కంభం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కంభం మండలంలోని కందులాపురం పంచాయతీలోని బస్టాండ్, ఎస్సీపాలెం వీధుల వెంట ఉన్న చెత్తకుప్పలను, తొలగించారు. అలాగే కాలువలను శుభ్రం చేశారు. ఎంపీడీవో వీరభద్రాచారి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ విజయలక్ష్మి, కార్యదర్శి స్వామి, పాల్గొన్నారు. అంతకుముందు కార్మికులతో ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు.

తర్లుపాడు : తర్లుపాడులోని సచివాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపీడీవో చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిసరాల ప్రాంతంలో ఉన్న చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఉంటారన్నారు. చెత్తను డంపింగ్ యార్డులోనే వేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ సుకుమార్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్, డిజిటల్ అసిస్టెంట్ రమణారెడ్డి, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీవో

పెద్దారవీడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో జాన్ సుందరం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత అధికారులు, సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ ఆవరణలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జాన్ సుందరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గ్రామాలలో సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించేందుకు ఖచ్చితమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ కేజీఎస్ రాజు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డుకు తిరుమలదేవి ఎంపిక

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సావిత్రిభాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డుకు ఎర్రగొండపాలెం కస్తూర్బాగాంధీ విద్యాలయ ప్రత్యేకాధికారిని తిరుమలదేవి ఎంపికైనట్లు ఆమె శనివారం ప్రకటనలో తెలిపారు. స్తాత్రన్ ప్రవేటు లెక్టరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్‌సీ లక్ష్మణరావు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోనున్నట్లు ఆమె తెలిపారు.

ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి
- నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు
- పలుచోట్ల అన్నదానాలు



కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, తదితరులు

కనిగిరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో, నందనమారెళ్ళ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఏ రంగంలోనైనా తనదైన ముద్రతో ప్రజల అభిమానాల్ని పొంది వారి గుండెల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్న అజరామరుడు ఎన్టీయార్ అని అన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టిన మహామనిషి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ కలలు గన్న ఆశయాలను చంద్రబాబు తీరుస్తూ పార్టీని మరింత బలోపేతం చేశారన్నారు. తొలుత ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారపరెడ్డి (యడవల్లి)శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, పిచ్చాల శ్రీనివాసులరెడ్డి, గుదే రమణయ్య, విజయభాస్కర్‌రెడ్డి, నజీముద్దీన్, సుబ్రమణ్యం, నంబుల వెంకటేశ్వర్లు, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎండ్లూరి సాల్మన్‌రాజు (వైఎస్సార్) రోడ్డులో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యాచకులకు పండ్లు, అల్పాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో యస్దాని (పులి) బాషా, తాతపూడి ఐజక్, బ్రాక్, గిఫ్ట్ ఆర్టికల్స్ కొండలు, ఉంగరాల భాషా, బడేబాయి, తదితరులు పాల్గొన్నారు.

పామూరులో.. పామూరు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగువారి గుండెల్లో మరణం లేని మహామనిషిగా ఎన్టీఆర్ ముద్ర వేసుకొన్నారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యదేవుని కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో టీడీటీ మండల, పట్టణ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, షేక్ ఖాజారహంతుల్లా, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు యారవ శ్రీను, డీవీ మనోహర్, మోపాడు ప్రాజెక్టు చైర్మన్, వైస్ చైర్మన్‌లు చుంచు కొండయ్య, ఎం.నరసింహారావు, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య, జనసేన నాయకులు వై.రహీముల్లా, దరిశి ఏడుకొండలు, తదిదరులు పాల్గొన్నారు.

మంచిచేసేవారిని గుర్తించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అన్నారు. మండలంలోని రేగిచెట్లపల్లిలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బత్తుల మస్తాన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు సమస్యలపై గ్రామస్థులు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పీసీపల్లిలో.. పీసీపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పలు సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల గుండెల్లో స్థిరంగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పీసీపల్లి బస్టాండు సెంటరులో ఆయన విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, గోగడి రత్నయ్య, వీరపనేని పెద్దన్న, మూలె సత్తిరెడ్డి, కోమటిగుంట్ల వీరయ్య, జనసేన మండల అధ్యక్షుడు బండారు రాజు, మాదాసు రమేష్, కసిరెడ్డి హనుమారెడ్డి, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో.. వెలిగండ్ల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రదాతగా ఎన్టీఆర్ నిలిచారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు కేలం ఇంద్ర బూపాల్‌రెడ్డి అన్నారు. వెలిగండ్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండు భాస్కర్‌రెడ్డి, గవదకట్ల హరి, గౌనా ప్రతాప్, బీరం వెంకటేశ్వర రెడ్డి, మీనిగా కాశయ్య, కసునూరి మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఖ్యాతిని ఇనుమడింపజేసిన మహనీయుడు



దర్శిలో ఎన్టీఆర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ లక్ష్మి, నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు

దర్శి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కొనియాడారు. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక వీజీఎన్ క్లబ్ ఆవరణలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్‌చైర్మన్ జి.స్టీవెన్, కౌన్సిలర్ వీసీ రెడ్డి, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య, దామా కృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, పుల్లలచెరువు చిన్నా, కె.వెలుగొండారెడ్డి, ఎం.శోభారాణి, సంగా తిరుపతిరావు, దారం సుబ్బారావు, బొట్ల కోటేశ్వర రావు, గొర్రె సుబ్బారెడ్డి, గుర్రం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో.. దొనకొండ, జనవరి 18(ఆంధ్రజ్యోతి): దొనకొండలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం కార్యకర్తలకు స్వయంగా భోజనం వడ్డించి భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ పులిమి రమణాయాదవ్, నాయకులు వడ్లమూడి చెన్నయ్య, మండ్లా అంతోని పీటర్, వడ్లమూడి వెంకటాద్రి, డాక్టర్ మల్లికార్జునశర్మ, కొత్తం రఘునాథ రెడ్డి, మన్నెం గాలెయ్య, కొమ్మతోటి సుబ్బారావు, యరగొర్ల బసవయ్య, నిమ్మకాయల సుబ్బారెడ్డి, మోడి పెద్దఆంజనేయులు, శృంగారపు నాగసుబ్బారెడ్డి, దుగ్గెంపూడి చెంచయ్య, కుందుర్తి లక్ష్మణ్, పోతిపోగు చెన్నయ్య, బండారు శ్రీను, పెమ్మసాని లక్ష్మీనారాయణ, తోటా వెంకటేశ్వర్లు, పణిదపు వీరాంజనేయులు, అంకాల మల్లికార్జున(మల్లీ), వల్లపునేని కేశవ, షేక్ మునామియా, షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో..ముండ్లమూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం ముండ్లమూరు బస్టాండ్‌ల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కోటి మంది సభ్యత్వాలు దాటిన పార్టీ భారతదేశంలో తెలుగుదేశం పార్టీయేనన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ వేముల పద్మ, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, డీసీ చైర్మన్‌లు కంచుమాటి శ్రీనివాసరావు, సందాడి సుబ్బారావు, సర్పంచ్‌లు కూరపాటి నారాయణ స్వామి, గజ్జల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో.. కురిచేడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగువారి కీర్తిని ఎలుగెత్తి చాటిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, పిడతల పెమిలయ్య, కాట్రాజు నాగరాజు, డాక్టర్ సునీల్, మొఘల్ మస్తాన్ వలి, కమతం నాగిరెడ్డి, బాలయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్

తాళ్లూరు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ఆద్యుడుగా ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తాళ్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ బాటలో నడుస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం అన్నదానం నిర్వహంచారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మానం రమేష్‌బాబు, శాగం కొండారెడ్డి, షేక్ కాలేషావలి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి, టి.శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, తూర్పుగంగవరం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వల్లభనేని సుబ్బయ్యలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లభనేని సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, షేక్ కాలేషావలి, షేక్ మీరామొహిద్దీన్, మన్నేపల్లి సమర, తదితరులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని కొర్రపాటివారిపాలెం టీడీపీ శ్రేణులు తాళ్లూరులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడకలు దూరంగా ఉండటం చర్చ నీయాంశమైంది. హైవేరోడ్డు నిర్మాణ నిర్వాహకులు కొండ మట్టిని అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈక్రమంలో గ్రామ టీడీపీ నాయకులకు, నియోజకవర్గ ముఖ్యనేతకు కొంత దూరం వచ్చినట్లు తెలిసింది. అమితుచ టీడీపీకి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, రాష్ట్ర తెలుగుయువత నాయకులు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఒంగోలులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనటం విశేషం.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ముండ్లమూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బసవాపురంలో ఉపసర్పంచ్ కట్టా చిన వెంకంబొట్లు, కట్టా బ్రదర్స్ ఏర్పాటుచేసిన ఎన్‌టీఆర్ విగ్రహాన్ని శనివారం రాత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కడియాల లలిత సాగర్, సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, కట్టా మునలయ్య, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన బొట్లపాలెం సర్పంచ్ యలమంద

బొట్లపాలెం సర్పంచ్ టీడీపీలో చేరిక

దర్శి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల సమక్షంలో శనివారం బొట్లపాలెం సర్పంచ్ గంధం యలమంద మరికొంతమంది స్థానిక నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు టీడీపీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారు గంధం పెద్ద ఏసు, గంధం చిన్న ఏసు, గంధం సైమాను, రావినూతల చిన్నా, గంధం అక్కారావు, గంధం నాగేశ్వరరావు, గంధం ఏబు, గంధం సుదర్శనబాబు, మహేష్‌బాబు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బైకు దొంగ అరెస్ట్

పీసీపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మోటార్‌సైకిళ్ల చోరీ కేసులో ఓ వ్యక్తిని పీసీపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్సై జి.కోటయ్య తెలిపిన వివరాలమేరకు.. మండలంలోని వరిమడుగుకు చెందిన అజయ్‌కుమార్ చెడువ్యసనాలకు బానిసై డబ్బుకోసం ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్నాడు. ఈక్రమంలో వెంగళాయపల్లి, గోపవరపువారిపల్లి గ్రామాల్లో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. వాహన యజమానుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈక్రమంలో అజయ్‌కుమార్‌ను పిలిపించి విచారించగా చోరీకి పాల్పడినట్టు అంగీకరించారు. అతని నుంచి రెండు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కనిగిరి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించారు. ఇదే కేసులో మరో నిందితుడు వినోద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

క్రికెట్ విజేత పామూరు జట్టు



విజేతలకు కప్‌ను అందజేస్తున్న టీడీపీ నాయకులు

పామూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పామూరు పేట బాయిస్ టీం జట్టు విజయం సాధించింది. వీరికి ప్రథమ బహుమతి కింద రూ.50,116 నగదు అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన రీడర్ 11 టీంకు రూ.35,116, తృతీయ స్థానంలో నిలిచిన ప్రిన్స్ 11 టీం జట్టుకు రూ.20,116 నగదు బహుమతులను టీడీపీ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీను, బొల్లా నరసింహారావు, అల్లు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఖాజారహంతుల్లా ఆర్‌ఆర్ రఫి, ముబినా మౌలాలి, వై.రహీముల్లా షేక్ సుభాని, షేక్ అంజాద్, తహీర్, తదితరులు పాల్గొన్నారు.

పెదయిర్లపాడులో.. పీసీపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పెదయిర్లపాడులో నిర్వహించిన జనసేన ప్రీమియర్ లీగ్‌లో పెదయిర్లపాడు సీనియర్ జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.30,116 నగదు బహుమతిని ఎంపీడీవో ప్రభాకరశర్మ చేతుల మీదుగా అందజేశారు. రన్నర్‌గా నిలిచిన ఫ్రెండ్స్ 11 జట్టుకు రూ.20,116, తృతీయస్థానంలో నిలిచిన రాయల్‌నగర్ జూనియర్స్ జట్టుకు రూ.10,116 బహుమతిని నిర్వాహకులు అందజేశారు.

వెలిగొండ జలాల సాధన కోసం సీపీఎం పోరు



మాట్లాడుతున్న జీవీ కొండారెడ్డి

కనిగిరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోనే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం ప్రకాశవంతంగా మారుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జీవీ కొండారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సీపీఎం ప్రాంతీయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలిగొండ జలాల సాధనకు ప్రతిఒక్కరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసేందుకు రూ.2 వేల కోట్లు, రెండో దశ పూర్తిచేసేందుకు మరో రూ.2 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రజాఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు, వెలుగొండ జలాల సాధనకు సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 23న కనిగిరిలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పీసీపల్లి మండలాన్ని, మోపాడును వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కేశవరావు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయండి

పీసీపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): వెలిగొండ జలాల సాధన కోసం ఈనెల 23న కనిగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని ఆపార్టీ నాయకుడు జి.శ్రీనివాసరెడ్డి కోరారు. శనివారం పీసీపల్లిలో జీబు జాత ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పాల్గొంటారని తెలిపారు. పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ఆయకట్టు పరిధిలోకి చేర్చాలని తీర్మానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

ముండ్లమూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ముండ్లమూరు మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. శనివారం జరిగిన సమావేశానికి ఎంపీపీ సుంకర సునీత అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖలపై చర్చించకుండా మమ అనిపించారు. దీనికితోడు భార్యల స్థానంలో ప్రజాప్రతినిధులుగా భర్తలు హాజరయ్యారు. అధికారులు మాత్రం యధేచ్ఛగా చోద్యం చూస్తున్నారే తప్పా వారిని నివారించలేదు. సమావేశంలో జడ్పీటీసీ టి.రత్నరాజు, వ్యవసాయ అధికారి ఫరూక్, పశువైద్యాధికారి విజయలక్ష్మి, వైద్యాధికారి జాస్మిన్, ఏపీఎం హనుమంత రావు, ఏపీవో నాగరాజు, వైస్‌ఎంపీపీ వేముల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వేద పండితుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు

పామూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక మదనవేణుగోపాలస్వామి దేవస్థానంలో టీటీడీ వేద పండితులతో స్వామివార్లకు పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి శనివారం భక్తులు పంచామృతాభిషేకాలు నిర్వహించుకోవచ్చునని ఈవో నరసింహాబాబు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

పీసీపల్లి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సభ్యులు నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తహసీల్దార్ సీహెచ్ ఉష అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం ఉల్లాస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యుక్త వయస్సు రాకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం అక్షర వెలుగుకు సంబంధించిన బుక్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వయోజన విద్యా సూపర్‌వైజర్ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎం సత్యానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

పామూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డీఎల్‌డీవో వి.శ్రీనివాసరెడ్డి, డీఎల్‌పీవో ఎస్‌వీఎల్ హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని రావిగుంటపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. పామూరులోని సచివాలయాన్ని కూడా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది తప్పకుండా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించాలి

పామూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించాలని ఎంపీడీవో బి. సురేష్ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడారు. మండలంలోని మొదటివిడతగా పామూరు, బొట్లగూడూరు, కంభాలదిన్నె, వగ్గంపల్లి పంచాయతీల్లో 810 మంది మహిళాలను వయోజనులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈనెల 23 నుంచి మార్చి 19 వరకు శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పుస్తకాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఏపీఎం జి.విద్యాసాగర్, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఓ. సుబ్బమ్మ, యు.పద్మ, ట్రైనర్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

- మున్సిపల్ చైర్మన్ గఫార్



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు,

కనిగిరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంలో కేవలం పారిశుధ్య కార్మికులదే బాధ్యత అని అనుకోవద్దన్నారు. రోడ్లు, డ్రైనేజీ కాలువల్లో చెత్తా చెదారాలను పడేసే వారిని నిలదీసి ప్రశ్నించేతత్వం ఏర్పరచుకోవాలన్నారు. కనిగిరిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పారా లీగల్, గుడ్‌హెల్ప్ వలంటీర్లు పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

తాళ్లూరు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తాళ్లూరు పోలీస్ స్టేషన్ వద్ద అపరిశుభ్రంగా ఉన్న చెత్త, చిల్లచెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతినెలా మూడవ శనివారం పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. కార్యాలయాలు, గ్రామాలను శుభ్రపరిచి స్వచ్ఛ ఆంధ్రగా నిలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎస్సై ఎస్.మల్లికార్జునరావు, మానం రమేష్‌బాబు, శాగం కొండారెడ్డి, షేక్ కాలేషావలి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు



ఎడ్ల బలప్రదర్శనను ప్రారంభిస్తున్న డాక్టర్ కడియాల లలిత్‌సాగర్

కురిచేడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొట్లపాడు గ్రామంలో గుత్తికొండ రామయోగిస్వామి తిరునాళ్ళ సందర్భంగా రెండు రోజుల నుంచి ఒంగోలు జాతి గిత్తల బలప్రదర్శన పోటీలు జరుగుతున్నాయి. శనివారం ఆరుపళ్ళ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీలను దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

కాగా, సీనియర్ విభాగంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు పోటీలు జరిగాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామా నికి చెందిన అత్తోట శిరీష చౌదరి ఎడ్ల జత 4,442 అడుగులు లాగి ప్రథమ స్థా నంలో నిలిచాయి.

దర్శికి చెందిన గరికపాటి వెంకట్ ఎడ్ల జత 4,200 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, బల్లికురవ మండలం ఉప్పుమాగులూరుకు చెందిన తను బొద్దిరవి శంకర్ ఎడ్ల జత 3,785.3 అడు గులు లాగి తృతీయ స్థానంలో వచ్చాయి. విజేత ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు.

పింఛన్‌దారులను పరిశీలించిన వైద్యబృందం

కురిచేడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలో రూ.15 వేలు పింఛన్ తీసుకుంటున్న వారిని శనివారం వైద్య బృందం పరిశీలించింది. మండలంలో పొట్లపాడు, బోదనంపాడు, దేకనకొండ గ్రామాలలో అనారోగ్యంతో మంచానికి గురైన ఏడుగురు ఈ పింఛన్ తీసుకుంటున్నారు. వీరిని కంభం పీహెచ్‌సీ వైద్యాధికారులు విజయ్‌కుమార్, సౌజన్య, కురిచేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రవీణ్, ఎంపీడీవో సతీష్‌బాబు పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితి, సదరం ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. తుది రిపోర్టును జిల్లా కేంద్రానికి పంపనున్నట్లు వైద్య బృందం తెలిపింది. కొంతమంది పింఛన్‌దారులు అనుమానాస్పదంగా ఉన్నట్లు వైద్య బృందం గుర్తించింది.



పొట్లపాడులో పింఛన్ తీసుకుంటున్న వ్యక్తిని పరిశీలిస్తున్న వైద్య బృందం

నిరక్షరాస్యులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

తాళ్లూరు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రతి నిరక్షరాస్యునికి అక్షరజ్ఞానం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఉల్లాస్‌ను విజయవంతం చేయాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఉల్లాస్ కార్యక్రమంపై జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు వలంటీర్లు నిరక్షరాస్యుల పట్ల ప్రత్యేక శ్రద్ధచూపి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్బయ్య, ఏపీఎం దేవరాజ్, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత, తూము శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తమ్మలూరును వణికిస్తున్న విషజ్వరాలు

ముండ్లమూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మలూరు మళ్ళీ విషజ్వరాలు విజృంభించాయి. నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి ప్రతి ఇంటిలో జ్వరపీడితులు ఉన్నారు. సర్పంచ్ గొర్రె శ్రీదేవిరాముడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినా జ్వరాలు అదుపులోకి రావటం లేదు. ప్రతి ఇంటిలో మంచం పట్టారు. పండుగ సెలవులకు వచ్చిన విద్యార్థులూ ఇబ్బందులు పడుతున్నారు. వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ, ఆమె అత్త బంకా బాపులు, కాసా వెంకట సుబ్బారెడ్డి, ఇంద్రావతి, అంజిరెడ్డి, రాచకొండ సుష్మిత, స్వాతి, ఆకుమళ్ళ రమణమ్మ, వెంకట సుబ్బారెడ్డి, సుబ్బులు, తదితరులు విషజ్వరాలు భారిన పడ్డారు. పట్టించుకోవాల్సిన వైద్యాధికారులు మొక్కుబడిగా శిబిరాలు నిర్వహించి నామమాత్రంగా సేవలు అందించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.




సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ట్రాక్టర్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి మనోహర్, ఎమ్మెల్యే నరేంద్ర, కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు

- వాడవాడలా అన్నదానాలు.. రక్తదానాలు
- సంక్షేమ పథకాల రూపకర్తని కొనియాడిన నేతలు
- తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటారన్న మంత్రి అనగాని


జాగర్లమూడి వారిపాలెంలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి తదితరులు

ఎన్టీఆర్‌కు.. ఘననివాళులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు.. మాజీ ముఖ్యమంత్రి.. స్వర్గీయ నందమూరి తారకరామారావుకు జిల్లావ్యాప్తంగా శనివారం ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు, అభిమానుల నుంచి సామాన్య ప్రజల వరకు ఘనంగా నివాళులర్పించారు. వాడవాడలా ఎన్టీఆర్ విగ్రహాలను సుందరంగా అలంకరించిన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇక ప్రధాన కూడళ్లలో ఎన్టీఆర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పెద్దఎత్తున అన్నదానాలు చేశారు. కొన్ని దగ్గర రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా టీడీపీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. రక్తదానం చేసిన వారిని నేతలు ప్రత్యేకంగా అభినందించారు. పారిశుధ్య కార్మికులకు, పేదలకు నేతలు దుస్తులు పంపిణీ చేశారు. అద్దంకి మండలం శింగరకొండపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాళులు అర్పించారు. యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, వేమూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొనగా, పాత చీరాలలో ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఏరియావైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అమృతలూరు మండలంలోని కూచిపూడిలో నక్కా ఆనందబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానులు అన్నదానం చేశారు. అల్లూరులో పార్టీ నాయకులు నిరుపేదలకు కూరగాయలు పంపిణీ చేశారు.


రేపల్లె: ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నాయకులు

1 రేపల్లెలో ఉప్పూడిరోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ తెలుగుజాతికి ఆత్మగౌరవం నింపితే చంద్రబాబు ఆత్మ విశ్వాసం నింపారన్నారు. తెలుగు జాతి గౌరవం ప్రపంచ నలుమూలలకు తెలిసేలా కృషి చేశారన్నారు. రైల్వే స్టేషన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వవైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు.

స్వచ్ఛత అందరి బాధ్యత

చెత్త పునర్వియోగంతో సంపద

- పారిశుధ్య నిర్వహణపై క్రమశిక్షణ అవసరం
- స్వచ్ఛ ఆంధ్రా.. స్వచ్ఛ దివస్‌లో పవన్‌కల్యాణ్
- నంబూరులో చెత్త సంపద సృష్టి కేంద్రం పరిశీలన
- 35 మంది స్వచ్ఛ కార్మికులకు ఉపముఖ్యమంత్రి సత్కారం
- చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్‌కల్యాణ్

పెదకాకాని, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): 'స్వచ్ఛత విషయాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలి. చెత్తే కదా.. ఏం చేస్తాం అని కాకుండా.. దాని నుంచి సంపద సృష్టించాలి. శుభ్రత, స్వచ్ఛత ప్రజల జీవన విధానంలో ఓ భాగం కావాలి. పరిసరాల శుభ్రత.. స్వచ్ఛత పరిరక్షణకు అందరూ కృషి చేయాలి..' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద శనివారం మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత గ్రామ స్థాయిలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం చెత్త సంపద కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరికరాల పనితీరు గురించి అధికారులను ప్రశ్నించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు బుట్టలు ఇస్తున్నట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు చూపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే పరికరాల పనితీరుని తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పండ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అనంతరం చెత్త రవాణా వాహనాన్ని ప్రారంభించి, ట్రాక్టర్ నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో అందరూ పాటించినట్లుగా పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛత విషయంలో క్రమశిక్షణ మళ్లీ రావాలన్నారు. చెత్తను పునర్వియోగం చేసుకునేలా ఇంట్లోనే వేరు చేయాలన్నారు. చెత్త ద్వారా విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, వర్మీ కంపోస్టు తయారీకి స్థానిక సంస్థలు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభమైందని, ప్రతి నెల మూడో శనివారం నిరంతరాయంగా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.


పారిశుధ్య కార్మికురాలిని సత్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పక్కన మంత్రి మనోహర్, ఎమ్మెల్యే నరేంద్ర, కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు


దివ్యాంగుడితో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

పారిశుధ్య సిబ్బంది సేవలు అమూల్యం

పారిశుధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవని పవన్‌కల్యాణ్ తెలిపారు. వారిని గౌరవించుకోవడం ప్రజలందరి బాధ్యతన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎంతో కష్టపడి పని చేసి, ప్రజల మన్ననలు అందుకున్న 35 మంది పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు. ప్రతి ఒక్కరిని పేరు పేరున పలకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పండ్లు బహూకరించారు. కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కలెక్టర్ నాగలక్ష్మి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన నాటిక ప్రదర్శనలు

- ముగిసిన ఎన్టీఆర్ కళాపరిషత్ పోటీలు

యద్దనపూడి(మార్టూరు), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నాలుగురోజులుగా యద్దనపూడి మండలం అనంతవరంలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ తృతీయ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారిచే విడాకులు కావాలి నాటికను ప్రదర్శించారు. అన్యోన్యంగా సంసార జీవితాన్ని గడపాల్సిన భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలకు అభిప్రాయ భేదాలకుపోయి విడాకుల రూపంలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారనే ఇతివృత్తంతో కళాకారులు ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను కట్టి పడేసింది. భారతీయ వ్యవస్థలో సంస్కృతి సంప్రదాయాలే వివాహ వ్యవస్థను అన్యోన్యంగా నడిపే దారిదీపాలు అంటూ రచయిత రాసిన సంభాషణలు ప్రేక్షకుల మనస్సును హత్తుకున్నాయి. తర్వాత చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారిచే (అ)సత్యం నాటికను ప్రదర్శించారు. ఈ నాటికలో కంటికి కనిపించేదంతా సత్యం కాదు, కనిపించనిదంతా అసత్యం కాదు, ప్రతి సత్యం వెనుక, ప్రతి అసత్యం వెనుక స్వార్థమో భయమో మనుషుల హృదయాల్లో చుట్టుకుని ఉంటుందనే కోణంలో నాటిక ప్రదర్శన సాగింది. చివరగా శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారిచే జనరల్ బోగీలు నాటికను ప్రదర్శించారు. రైలు ప్రమాదాలు జరిగినపుడు జనరల్ బోగీలలో ప్రయాణించే వారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతారని, కాని వారి వివరాలు రైల్వే వారి దగ్గర ఉండవని, తద్వారా చనిపోయిన వారి కుటుంబాలకు నష్టం జరుగుతున్నదనే సందేశంతో నాటికను ప్రదర్శించారు. ఓ కన్న తల్లి జరిపిన పోరాటం ఇతివృత్తంగా సాగిన నాటిక ప్రేక్షకులను కలచివేసింది.


విడాకులు కావాలి నాటికలోని సన్నివేశం

రైతులకు 9 గంటల విద్యుత్

- వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు ఉండవు
- మంత్రి గొట్టిపాటి

అద్దంకిటౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం అద్దంకి మండలంలోని శింగరకొండపాలెంలో జరిగిన పలు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల రక్షిత జల కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించబోమని స్పష్టం చేశారు. 9 గంటల విద్యుత్ సరఫరాలో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో ఓ పత్రిక అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా వైసీపీ నేతలు ఓ పత్రికను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారాలను చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్ విధ్వంస పాలనను, చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను కోటి మంది సైన్యంగా ఉన్న కార్యకర్తలే ప్రజలకు తెలియజేయాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు. తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవపట్టించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. వాటిని త్వరిత గతిన పరిష్కారించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

కమిటీలపై కసరత్తు

త్రిసభ్య కమిటీలు.. సహకార సంఘాల పాలకవర్గాలుగా నియిమితులు కానున్నాయి. ఎన్నికలు జరిగే వరకు వారిదే అధికారం. ఆయా కమిటీలపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నెలాఖరు కల్లా కమిటీలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఒక్కొక్క సొసైటీకి పర్సన్ ఇన్‌చార్జిగా ఒకరిని, సభ్యులుగా ఇద్దరి పేర్లను ఎంపిక చేయాలి. ఈ బాధ్యతలను పార్టీ అధిష్ఠానం నియోజవకర్గాల వారీగా ఎమ్మెల్యేలకు అప్పగించింది. సొసైటీల వారీగా త్రిసభ్య కమిటీల కోసం ఎమ్మెల్యేలు పేర్లను సేకరిస్తున్నారు. కమిటీల్లో పదవుల కోసం కూటమి నేతల నుంచి ఎమ్మెల్యేలపై ఒత్తిడి అధికంగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో సొసైటీల వారీగా పేర్లను ఖరారు చేయడం ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది.

- 168 సహకార సంఘాలకు నియామకం
- నెలాఖరుకు ఏర్పాటు కానున్న కమిటీలు
- సొసైటీకి పర్సన్ ఇన్‌చార్జి, ఇద్దరు సభ్యులు
- ఎన్నికల వరకు త్రిసభ్య కమిటీలకే అధికారాలు
- పదవుల కోసం నేతల నుంచి ఎమ్మెల్యేలపై ఒత్తిడి
- నియోజకవర్గాల వారీగా రూపొందుతున్న జాబితాలు


జొన్నలగడ్డ సొసైటీ కార్యాలయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో 168 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఆయా సొసైటీల బాధ్యతలను త్రిసభ్య కమిటీలకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించే వరకు త్రిసభ్య కమిటీలను కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీల బాధ్యతలను పర్సన్ ఇన్‌చార్జ్‌లకు అప్పగించింది. అయితే పర్సన్ ఇన్‌చార్జ్ పాలనను కొనసాగిస్తూ ఉత్తర్వులు విడుదలతో నేతల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. ప్రభుత్వ నిర్ణయంపై సొసైటీ పదవులు ఆశించిన నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం తన నిర్ణయంలో మార్పు చేసి త్రిసభ్య పాలనకు సిద్ధమైంది. దీంతో పదవులు ఆశిస్తున్న నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీల వారీగా కమిటీల కోసం నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. కొన్ని సొసైటీలకు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇటువంటి వాటికి ఆ పరిధిలోని మెజార్టీ నేతల అభిప్రాయంతో పేర్లను ఖరారు చేస్తున్నారు.

504 మందికి పదవులు

సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకంతో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు నామినేటెడ్ పదవుల పండుగ నెలకొంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని 504 మంది నేతలకు పదవులు లభించనున్నాయి. పార్టీ కోసం కష్టపడటంతో పాటు వైసీపీ హయాంలో తీవ్రంగా నష్టపోయిన వారికి ఆయా పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని నేతలు కోరుతున్నారు.

అన్నీ చక్కదిద్దాకే ఎన్నికలు..

నిబంధనలకు విరుద్ధంగా సహకార సంఘాల్లో పార్టీ కార్యకర్తలను వైసీపీ నేతలు సభ్యులుగా చేర్చారు. సొసైటీల ఓటర్ల జాబితాల్లో పెద్దఎత్తున అవతవకలు ఉన్నట్లు కూటమి నేతలు

(మిగతా 6వ పేజీలో)

అయ్యో.. అంబటి

- రాంబాబుకి సీటు హుళక్కేనా?
- సత్తెనపల్లి ఇన్‌చార్జిగా డాక్టర్ గజ్జల
- గుంటూరు జిల్లా అధ్యక్ష బాధ్యతలకే పరిమితం
- పశ్చిమ సీటు ఆశించగా నిరాకరించిన జగన్
- సొంత నియోజకవర్గం రేపల్లే ఇక దిక్కా?



గుంటూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఉండదా అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అవునంటు న్నాయి. సత్తెనపల్లి ఇన్‌చార్జిగా ఉన్న ఆయనను ఇటీవల పక్కన పెట్టి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో గుంటూరు పశ్చిమ సీటు ఆశించగా పార్టీ అధినేత జగన్ నిరాకరించారు. ఈ పరిస్థితుల్లో ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీపై అనుమానాలు నెలకొన్నాయి. 2019 ఎన్నికల్లో అంబటి సత్తెనపల్లి నుంచి అప్పటి స్పీకర్ డాక్టర్ కోడెలపై విజయం సాధించి అమాత్య పదవిని దక్కించుకు న్నారు. అయితే నియోజకవర్గంలో వైసీపీకి ప్రధానంగా కొమ్ముకాసే ఓ సామాజిక వర్గం ఆయన తీరును తొలి నుంచి వ్యతిరేకిస్తూనే వచ్చింది. ఒక దశలో ఆయనకు తిరిగి టికెట్ ఇవ్వకుండా అడ్డుకునేందుకు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, నలంద విద్యా సంస్థల అధినేత వరప్రసాదరెడ్డి తీవ్రంగా ప్రయత్నిం చారు. అయితే తన వాగ్ధాటితో నిత్యం టీడీపీపై బురద జల్లడంలో రాంబాబుది అందె వేసిన చేయి కావడంతో జగన్ అంబటి అభ్యర్థిత్వానికే మొగ్గు చూపారు. 2024 ఎన్నికల్లో పరాజయం పాలైన అంబటిని పదోన్నతి పేరుతో గుంటూరు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ సత్తెనపల్లి నుంచి ఉద్వాసన చెప్పారు. అంతే గాకుండా రెండు, మూడు రోజుల క్రితం సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలను డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డికి అప్పగిస్తూ జగన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో అంబటికి సత్తెనపల్లి ద్వారాలు మూసుకుపోయాయి. కాగా అంబటికి గుంటూరు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సమయం లోనే గుంటూరు పశ్చిమ ఇన్‌చార్జిగా ఉన్న మాజీ మంత్రి విడదల రజినికి చిలకలూరిపేట బాధ్యతలు అప్పగించారు. దీంతో తనకు గుంటూరు పశ్చిమ బాధ్యతలు అప్పగిస్తారని అంబటి ఆశించారు. ఈ క్రమంలో తనకు పశ్చిమ బాధ్యతలు అప్పగించాలని జగన్‌ను అంబటి కోరినా దాట వేసినట్లు సమాచారం. టీడీపీ కంచుకోటగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో కొత్త ప్రయోగం చేసే ఉద్దేశంలో జగన్ ఉన్నట్లు పార్టీ నేతలు చెప్తున్నారు. తరచూ వివాదాస్పదంగా వ్యాఖ్యలు చేసే అంబటికి పశ్చిమలో అంత అనుకూల వాతావరణం కూడా ఉండదనే భావన ఆ పార్టీ నేతల్లో ఉంది. పైగా ఇదే నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టాలనే ఆశలో మేయర్ కావటి మనోహర్‌నాయుడు ఉన్నారు. చిలకలూరిపేట పగ్గాలు రజినికి అప్పగించడంతో గత ఎన్నికల్లో పోటీ చేసిన మనోహర్‌కు ఆ నియోజకవర్గంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ పరిస్థితుల్లో అంబటికి తిరిగి తన సొంత నియోజకవర్గమైన రేపల్లె నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తారనే వాదన వినిపిస్తున్నది. లేదంటే ఆయన్ను ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉంచి, పార్టీ పరంగా ఉపయోగించుకునే ఆలోచన జగన్‌కు ఉందని ఆ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.



జాగర్లమూడివారిపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి

దాతల సహకారం అభినందనీయం

మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : గ్రామ ప్రజలకు రక్షిత తాగునీటిని అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని జేవీపాలెంలో ఎన్ఆర్ఐ జార్లమూడి సునీల్, పీజీ ఎన్ఎఫ్ ప్రతినిధి జాగర్లమూడి సురేష్‌బాబు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి గొట్టిపాటి శనివారం ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్.ఆర్ఐలు జార్లమూడి సునీల్, సురేష్ బాబు, తహసీల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపారాణి, ఎంఈవో వీరాంజనేయులు, ఈవోఆర్డీ సుమంత్, ఏఈ హనుమంతరావు, సర్పంచ్ వెంకటరత్నం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన గొట్టిపాటి

గ్రామంలో మృతి చెందిన తేళ్ల సీతారావమ్మ కుటుంబ సభ్యులను మంత్రి గొట్టిపాటి శనివారం పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన గూనుగుంట్ల హనుమంతరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

టీఎన్‌యూఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) 2025 క్యాలెండర్‌ను శనివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. శింగరకొండపాలెం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన టీఎన్‌యూఎస్ నాయకులు కలిసారు. ఈ సందర్భంగా సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి రవికుమార్‌తో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి పూర్ణచంద్రరావు, సంఘ సీనియర్ నాయకులు ముద్దన విష్ణు, పోతినేని శంకరరావు, నరిశెట్టి రాధాకృష్ణమూర్తి, మలాది కోటేశ్వరరావు, కరి రామయ్య పాల్గొన్నారు.

విమానాశ్రయంపై కదలిక

- భూములను పరిశీలించనున్న ఏఏఐ బృందం
- ఈనెల 22న అల్లూరులో పర్యటన
- నెరవేరనున్న జిల్లా ప్రజల కళ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రమైన ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఊరిస్తున్న అంశంపై ఎట్టకేలకు కదలిక మొదలైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు జిల్లాల్లో విమానాశ్రయాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారు. ఒంగోలులో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం పలు పర్యాయాలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఇంకొకవైపు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా పలు పర్యాయాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి విమానాశ్రయ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు పలు ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఒంగోలు సమీపంలోని అలూరు, అల్లూరు గ్రామాల మధ్య ఉన్న 657 ఎకరాలు అనువుగా ఉంటుందని గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం ఆ నివేదికను పరిశీలించి జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు భూమి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ భూములను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ప్రతినిధులు జిల్లాకు రానున్నారు. ఈనెల 21వతేదీ రాత్రికి ఒంగోలు చేరుకునే ప్రతినిధులు 22వతేదీ ఉదయం అలూరు, అల్లూరు మధ్య గుర్తించిన భూములను పరిశీలిస్తారు. ఆ భూములు విమానాశ్రయం ఏర్పాటుకు అనువుగా ఉంటాయా.. లేదా అని పరిశీలించడంతో పాటు విమానాలు దిగేందుకు అనువైన వాతావరణం ఉందా? అనే అంశాలను పరిశీలించనున్నారు. అనంతరం అధికారుల బృందంతో జిల్లా ప్రతినిధులు సమావేశం కానున్నారు. అనంతరం రాత్రికి ఒంగోలులోనే బసచేసి 23వతేదీ ఉదయం బయలుదేరి నాగార్జున సాగర్‌కు వెళ్ళనున్నారు. ఆమేరకు బృందం ప్రతినిధుల నుంచి సమాచారం రావడంతో జేసీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రాజెక్టుల ఎస్ఈగా నాగమురళీమోహన్

- ఉద్యోగోన్నతిపై నియామకం
- జిల్లాలో సుదీర్ఘకాలం అనుభవం
- లింగంగుంట్ల ఎస్ఈగా చీమకుర్తి ఎన్నెస్పీ ఈఈ నియామకం

ఒంగోలు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జలవనరుల శాఖ ఒంగోలు ప్రాజెక్టుల విభాగం ఎస్ఈగా పి.నాగమురళీమోహన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఎన్నెస్పీ అద్దంకి డివిజన్ ఈఈగా పనిచేస్తున్నారు. అలాగే చీమకుర్తిలో ఎన్నెస్పీ ఈఈగా పనిచేస్తున్న కేవీ రమణారెడ్డి పల్నాడు జిల్లా లింగంగుంట్ల(నర్సరావుపేట) ఎస్ఈగా నియమితులయ్యారు. రాష్ట్రంలో జలవనరుల శాఖ పరిధిలో 41 మంది ఈఈలకు ఎస్ఈలుగా వారంరోజుల క్రితం పదోన్నతులు కల్పించింది. వారికి ఎస్ఈగా పోస్టింగ్‌లు ఇస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. అందులో ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసిన అనుభవం ఉన్న ప్రస్తుతం ఎన్నెస్పీ అద్దంకి ఈఈ నాగమురళీమోహన్‌ను ఒంగోలు ప్రాజెక్టు సర్కిల్ ఎస్ఈగా నియమించారు. గతంలో ఆయన గుండ్లకమ్మ ప్రాజెక్టు ఈఈగా, ఎన్నెస్పీ ఇన్‌చార్జీ ఎస్ఈగా పనిచేశారు. ఇప్పటి వరకు ప్రాజెక్టుల ఎస్ఈగా వెలిగొండ మార్కాపురం డివిజన్ ఈఈ అబుత్‌అలీమ్ ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వహిస్తుండగా, ఆయనను వెలిగొండ డివిజన్‌కు పంపించి ఎస్ఈగా నాగమురళి మోహన్‌ను నియమించారు. అలాగే చీమకుర్తి ఎన్నెస్పీ ఈఈగా ఉన్న కేవీ రమణారెడ్డిని ఎన్నెస్పీలో అత్యంత కీలకమైన సాగర్ కుడి కాలువ, ఎగువ భాగంలో ఉన్న పల్నాడు జిల్లా లింగంగుంట్ల ఎస్ఈగా నియమించారు. అయితే చీమకుర్తి ఈఈగా సదరు అధికారి బాధ్యతగా పనిచేయలేదని, విధుల నిర్వహణలో విఫలమయ్యాడని, కనీసం జిల్లాస్థాయిలో ఎస్ఈ నిర్వహించే సమావేశాలకు హాజరుకావడం లేదని, కిందిస్థాయి సిబ్బందికి మార్గదర్శకం చేయడంలో చొరవ చూపడం లేదంటూ గతంలో ఇక్కడి ఎస్ఈ వరలక్ష్మి ఉన్నతాధికారులకు నివేదించారు. అయినా కీలకమైన లింగంగుంట్ల ఎస్ఈగా ఆయనను నియమించడం విశేషం. ఇదిలా ఉండగా నీరు-ప్రగతి ఎస్ఈ పేరుతో సూపర్ వ్యవస్థను ఒంగోలు కేంద్రంగా ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర జలవనరుల విభాగంలో ఈఈగా ఉన్న ఎ.రాధాకృష్ణను ఇక్కడ నియమించారు.

పింఛన్‌దారుల పరిశీలన

కురిచేడు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలో రూ.15 వేలు పింఛన్ తీసుకుంటున్న వారిని శనివారం వైద్య బృందం పరిశీలించింది. మండలంలో పొట్లపాడు, బోదనంపాడు, దేకనకొండ గ్రామాలలో అనారోగ్యంతో మంచానికి గురైన ఏడుగురు ఈ పింఛన్ తీసుకుంటున్నారు. వీరిని కంభం పీహెచ్‌సీ వైద్యాధికారులు విజయ్‌కుమార్, సౌజన్య, కురిచేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రవీణ్, ఎంపీడీవో సతీష్‌బాబు పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితి, సదరం ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు.

చీరాలలో చెక్ పడింది

- చినగంజాంలో పూర్తిగా ఆగని ఇసుక అక్రమ దందా
- చీరాల, వేటపాలెం మండలాలలో తవ్వకాలు, రవాణాకు అనుమతులు సున్నా
- 167ఏ నిర్మాణ పనులకు ఒకరికి అనుమతి
- ఆ ముసుగులో కొంతమేర తరలింపు
- పట్టించుకోని అధికారులు

చీరాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : చీరాల, నియోజకవర్గంలో కలెక్టర్ వెంకటమురళి ప్రత్యేక దృష్టి సారించడంతో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు చెక్ చెప్పారు. అయితే చినగంజాం మండలంలో మాత్రం కొంతమేర అసుక అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయి. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల పరిధిలో ఇసుక ఇసుక నేలలు విస్తారంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొంత కాలం కిందటి వరకు ప్రభుత్వం ఏది ఉన్నా ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా యథేచ్ఛగా సాగాయి. అయితే గత నెల 28వ తేదీన ఆంధ్రజ్యోతిలో ఇసుక అక్రమార్కుల మధ్య ఆధిపత్య పోరు అన్న శీర్షికన ప్రచురితమైన కథనంపై కలెక్టర్ వెంకటమురళి ప్రత్యేక దృష్టి సారించారు. ఆ క్రమంలో ఒక ఆర్ఐ, ఇద్దరు వీఆర్వోలను కూడా సస్పెండ్ చేశారు. ఈక్రమంలో రెవెన్యూ, పోలీస్ అలెర్ట్ అయ్యారు. ఇసుక అక్రమ తవ్వకాలను, రవాణాను అరికట్టారు. అయితే చినగంజాం మండలంలో అనుమతి ముసుగులో కొందరు సాధారణ అవసరాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈక్రమంలో కలెక్టర్ అక్కడ కూడా ప్రత్యేక దృష్టి సారించి ఉన్న అనుమతులు మేరకే వారి కార్యకలాపాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇదిలావుంటే అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా సాగించేవారు రాజమార్గంలో అనుమతులు పొంది ఎందుకు తమ వ్యాపారం చేసుకోవడంలో అర్థం కావడం లేదని సాధారణ ప్రజలు అంటున్నారు.



ఇసుక అక్రమ తవ్వకాలను ఉపేక్షించం

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను ఏ మాత్రం ఉపేక్షించం. కఠిన చర్యలు చేపడతాం. అవసరమైనవారు నిర్ణీత అనుమతులు పొందాలి. అనుమతులు ఉన్నవారు కూడా నిబంధనలను పాటించాల్సిందే. వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

- చంద్రశేఖర్‌నాయుడు ఆర్డీవో, చీరాల



అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు (ఫైల్)



అనుమతులు లేకుండా ట్రాక్టర్లకు అక్రమంగా నింపుతున్న ఇసుక (ఫైల్)

ఒక దరఖాస్తు అందింది.. ఇంకా అనుమతి రాలేదు



వేటపాలెం మండలం పుల్లరిపాలెం పరిధిలో పల్లప్రోలు శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇసుక తవ్వకాలు, రవాణాకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. వారికి అనుమతి రాలేదు. మండల పరిధిలో మాకందిన దరఖాస్తు ఇదొక్కటే.

- పార్వతి, తహసీల్దార్, వేటపాలెం మండలం

ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు



ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించి చీరాల మండల పరిధిలో ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. గతంలో అనుమతి పొందిన మామిడయ్య అనే వ్యక్తి గడువు కూడా గత నెల 24వ తేదీతో ముగిసింది. ప్రస్తుతానికి ఎవరికీ అనుమతి లేదు.

- గోపీకృష్ణ, తహసీల్దార్, చీరాల మండలం

కొందరికి సిలికా, ఒకరికి ఇసుక తవ్వకాలకు అనుమతి ఉంది



చినగంజాం మండల పరిధిలో కొందరికి సిలికా అనుమతులు ఉన్నాయి. ఒకరికి 167ఏ జాతీయ రహదారికి ఇసుక, బుసక తోలేందుకు అనుమతి ఉంది. అయితే ఆ అనుమతుల పేరుతో సాధారణ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా సాగిస్తున్నట్లు నా దృష్టికి రాలేదు. పరిశీలించి తగిన చర్యలు చేపడతాం.

- ప్రభాకరరావు, తహసీల్దార్, చినగంజాం మండలం

కళలను కాపాడుకోవాలి

ఎమ్మెల్యే ఏలూరి

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : అంతరించిపోతున్న కళలను కాపాడుతూ పురాతన ఆచార వ్యవహారాలను భావితరాలవారికి తెలియజేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. అనంతవరంలో నాలుగురోజుల నుంచి జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ తృతీయ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. నాటిక ప్రదర్శనలకు ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సభా వేదికపైన కళా పరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. కళలను కాపాడేందుకు, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు పరిషత్‌లో చేస్తున్న కృషిని ఏలూరి అభినందించారు. పల్లెల్లో ఇంతగొప్పగా మూడేళ్ల నుంచి ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. కళాపోషకులు, కళాప్రియులు సహకారంలో భవిష్యత్‌లో కూడా కళాపరిషత్‌లు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రదర్శించిన నాటికల ఇతివృత్తాలలో మన జీవితాలకు దగ్గరగా ఉన్న వాటిలో మంచిని స్వీకరించి, చెడును వదిలేయాలన్నారు.పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవారు కూడా కళారంగంపై ఉన్న మక్కువతో, నటనపై ఉన్న ఆసక్తితో రంగస్థల కళాకారులుగా గుర్తింపు పొందిన వారున్నారని ఏలూరి పలువురిని ఉదహరించారు. మరో ముఖ్య అతిథి ఏపీ క్రియేటివ్ కల్చర్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్విని మాట్లాడుతూ కళాకారులు సున్నిత మనస్కులని, వారి నటనకు ప్రేక్షకులు కొట్టే చప్పట్లు వారికి బంగారు ఆభరణాలు వంటివని అన్నారు. కార్యక్రమంలో కందిమళ్ల సాంబశివ రావు, కొండ్రగుంట జయరావు, గుదే తారకరామారావు, మండవ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ కళా పరిషత్ నాటిక పోటీల ముగింపు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి

స్వచ్ఛ ఆంధ్రకు ప్రజలు సహకరించాలి

చినగంజాం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో అద్దంకి శ్రీనివాసమూర్తిలు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని ఎంపీడీవో అన్నారు. చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులలో అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పలు శాఖల సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, పరిశుభ్ర వాతావరణం, ప్రజారోగ్య రక్షణ, కాలుష్య ప్రభావాలను నివారించడం తదితర లక్ష్యాలపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కే.అంజయ్య, వీఆర్వో ఆమంచి సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బి.రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఇంకొల్లు తహసీల్దారు వెంకటరత్నం అన్నారు.శనివారం ఇంకొల్లు బస్టాండు ఆవరణలో రాష్ట్ర ఆదేశాల మేరకు ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా ఇంకొల్లు బస్టాండులో బ్లీచింగు చల్లి పరిసరాలు శుభ్రం చేసారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు మోహనకృష్ణ పాల్గొన్నారు.

పర్చూరు : వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిశరాలను పరిశుభ్రతలను పాటిస్తే వ్యాధులు దరి చేరవని, చెరుకూరు పీహెచ్‌సీ వైద్యుడు ఏకాంబరేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పర్చూరులోని అంబేడ్కర్ నగర్‌లో వ్యాధులపై కాలనీ వాసులకు అవగాహన నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ఆవశ్యకతను అందరూ ప్రతిజ్ఞ చేశారు. చిన్నారులను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండచాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చెపట్టిందని ప్రజలందరూ అ వగాహన కలిగి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామాధికారులకు, సిబ్బందికి సహకరించాలని జడ్పీ డిప్యూటీ సీఈవో బాలమ్మ అన్నారు. శనివారం మండలంలోని శింగరకొండపాలెంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన శింగయ్య, ఏపీవో గాయత్రి, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ : పరిసరాల పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ ఆంధ్రకు ప్రజలంతా సహకరించాలని అధికారులు కోరారు. మండలంలోని వల్లాపల్లి గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేసే పనులను అధికారులు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలలో మూడో శనివారం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపడతామన్నారు. ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాలలో చెత్త ఎక్కడ లేకుండా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మీ, ఈవోపీఆర్డీ సుమతి, సర్పంచ్ మెహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి అనీల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పంగులూరు : గ్రామాలలో ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టిసారించాలని ఎంపీడీవో స్వరూపారాణి అన్నారు. పంగులూరు ప్రధాన కూడలిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. వీధులను శుభ్రపరచే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తహశిల్దార్ సింగారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, స్థానిక టి.డి.పి. నేతలు బాచిన శ్రీనివాసరావు, చిలుకూరి కోటయ్య, రామారావు, కార్యదర్శి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల : పారిశుధ్య కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని ఎంపీడీవో రాజ్యాలక్ష్మి అన్నారు. శనివారం మేదరమెట్ల పంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ మన్నె దుర్గరావు, పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



చినగంజాంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

డాక్టర్ ప్రభావతి కోసం వేట

ఒంగోలుక్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా గతంలో పనిచేసిన డాక్టర్ ప్రభావతి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆమె ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అప్పటి నుంచి ప్రభావతి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ఇప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు. అదేక్రమంలో కామేపల్లి తులసిబాబును కస్టడీకి కోరుతో పోలీసుల పిటిషన్ దాఖలు చేశారు. విచారణను ఈనెల 20కి న్యాయమూర్తి వాయిదా వేశారు.



చందలూరులో అమ్మవారు కొలువు దీరిన పురాల వద్ద పొంగళ్లు సమర్పిస్తున్న మహిళలు

పొంగళ్లతో ముగిసిన కొలుపు మహోత్సవం

పీఠంపై కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారు



గ్రామ పురవీధులలో సూద్రుల అమ్మవారి కొలుపులో పాల్గొన్న గ్రామస్థులు

పంగులూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : మాను పూజతో ఆరంభమైన మహాలక్ష్మి అమ్మవారి కొలుపు మహోత్సవం శనివారం ముగిసింది. వేలాది మంది భక్తులు పది రోజుల పాటు జరిగిన అమ్మవారి కొలుపు మహోత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులు చల్లా సత్యనారాయణశాస్త్రి, వారి రుత్విక్ బృందం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం మహాలక్ష్మి అమ్మవారు పీఠంపై కొలువు దీరారు. శుక్రవారం రాత్రి ప్రభవ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధులలో మహాలక్ష్మి అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. అనంతరం సూద్రుల అమ్మవారిని గ్రామం నుంచి సాగనంపేందుకు చేపట్టిన ఉత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.. శనివారం సాయంత్రం పురాల వద్ద మహాలక్ష్మి అమ్మవారికి అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పొంగళ్లు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

కమిటీలపై కసరత్తు

(5వ పేజీ తరువాయి)

గుర్తించారు. వీటిని సరిదిద్దిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. సహకార సంఘాలకు చివరగా 2013లో ఎన్నికలు జరిగాయి. 2018 నుంచి ఎన్నికలు నిర్వహించలేదు. అప్పట్లో సొసైటీల అధ్యక్షుల పదవీ కాలం 2019 వరకు పొడిగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సొసైటీలకు ఎన్నికలు నిర్వహిస్తారని రైతులు ఆశించారు. అయితే సొసైటీల వారీగా సభ్యులను గుర్తించాల్సి ఉంది. కొత్త ఓటర్ల జాబితాల రూపకల్పలో జాప్యం జరిగే అవకాశం ఉండటంతో త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని 168 సహకార సంఘాల్లో 12,31,363 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఎన్నికలు నిర్వహిస్తేనే సొసైటీలను బలపేతం చేయడంతో పాటు రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేసే అవకాశం ఉంటుంది. ఈ దిశగా ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

వైసీపీ హయాంలో నిర్వీర్యం

వైసీపీ ఐదేళ్ల పాలనలో సహకార రంగాన్ని నిర్వీర్యం చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల ఫలితంగా సహకార వ్యవస్థ ఆర్థి కంగా కుదేలైంది. సహకార రంగాన్ని ఐదేళ్ల దోచేశారు. నాబార్డు ద్వారా వచ్చిన నిధుల్ని కూడా పంచుకుతిన్నారు. రుణాల పంపి ణీలో కూడా అవకతవకలు పెద్దఎత్తున జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని సంఘాల్లో రూ.లక్షల్లో కుంభకోణాలు జరిగినట్లు ఇప్పటికే జరిగిన విచారణల్లో వెలుగు చూశాయి. చాలా సంఘాలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఎరువులు అమ్మకాలను నీరు గార్చి రైతు భరోసా కేంద్రాలకు అప్పగించారు. ఇంధన బంకులు, జన ఔషధి కేంద్రాలు ఇలా అన్నింటిలోనూ వైసీపీ వారికే ప్రాధాన్యం కల్పించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా సొసైటీల్లో త్రిసభ్య పాలన విధానాన్ని ప్రవేశపెట్టింది. రైతులకు సొసైటీలకు మధ్య దూరం పెంచింది. ఎన్నికలు నిర్వహించకుండా దొడ్డిదారిన కమిటీలను నియమించింది. పార్టీ వ్యక్తులను నామినేషన్ పద్ధతిలో కమిటీలను ఎంపిక చేసింది. దీంతో సొసైటీలు పూర్తి రాజకీయ కేంద్రాలుగా మారిపోయాయి. సహకార సంఘాలు రాజకీయా లకు అతీతంగా పనిచేయల్సి ఉండగా వీటిలో మితిమీరిన రాజకీయ జోక్యంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. వైసీపీ బాటలోనే కూటమి ప్రభుత్వంఎన్నికలు నిర్వహించేందుకు ఆసక్తి చూపకపోవడంపై రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

ఆదర్శ పాలకుడు ఎన్టీఆర్

- మంత్రి గొట్టిపాటి
- ఊరూరా ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు
- నివాళులర్పించిన నేతలు
- పలుచోట్ల సేవ, అన్నదానం, రక్తదానాలు

పంగులూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : నేటి తరం రాజకీయ నాయకులకు ఎన్టీఆర్ ఆదర్శ పాలకుడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గొట్టిపాటి పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం జాగర్లమూడివారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగంలో రాణించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడన్నారు. పేదల బాగు కోసం వినూత్న పథకాలతో పాలించి ఎన్టీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేవీ సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, నేతలు జాగర్లమూడి మోహనరావు, ధూళి పాళ్ల వీరనారాయణ, జాగర్లమూడి శ్రీనివాసరావు, జరుగుల ఆంజనేయులు, అల్లంనేని స్వామి, గుర్రం ఆదిశేఖర్, ఓబుల్‌రెడ్డి, నార్నె సుబ్బారావు, పూర్ణ పాల్గొన్నారు. పంగులూరు, కొండమూరు, కొప్పెరపాడు, చందలూరు, కొండమంజులూరు, బైటమంజులూరు గ్రామాలలో కార్యక్ర మాలు నిర్వహించారు. కొండమూరులో వైద్యశిబిరం నిర్వహించగా, పంగులూరులో అన్నదానం ఏర్పాటు చేశారు. ముప్పవరం టీడీపీ కార్యాలయంలో సీనియర్ నాయకులు సుబ్బారావు, రామసుబ్బారావు, తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అద్దంకిటౌన్ : తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశలచాటిన మహానేత ఎన్టీఆర్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని శింగరకొండలో జరిగిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని నర్రావారిపాలెంలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కాకానిపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు త్రిమూర్తులు అధ్యక్షతన టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు నివాళులర్పించారు. తిమ్మయపాలెంలో పరిటాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాలల్లో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, నాయకులు ప్రసాద్, సుబ్బయ్య, రామాంజనేయులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నందిరెడ్డి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, కౌన్సిలర్లు పద్మావతి, రజిని, జహీరా, రమేష్, లహరి, శ్రీదర్, హనుమంతరావు పాల్గొన్నారు.

బల్లికురవ : ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కూకట్లపల్లి, గొర్రెపాడు, వల్లాపల్లి, ఉప్పుమాగులూరు, కొప్పెరపాలెం, కె.రాజుపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు నేతలు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నాయకులు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవిందరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, ధూళిపాళ్ల రామగోవిందు, డీసీ వైస్ చైర్మన్ కోయ పేరయ్య, దర్శి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, నాయకులు

ఆంధ్రుల గుండె చప్పుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : ఆంధ్రుల గుండె చప్పుడు, యుగపురుషుడు అన్న నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండయ్య నాయకులు, కార్యకర్తలతో కలసి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అటు చలనచిత్ర రంగంలోను, ఇటు రాజకీయ రంగంలోనూ ఎన్టీర్ చరిత్ర సృష్టించారన్నారు. ఆ రెండుచోట్లా ఆయన స్థానం పదిలమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని కొండయ్య కోరారు. అంతకముందు పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి కొండయ్య పూలమాలలువేసి నివాళులర్పించారు. నియోజకవకర్గ పరిధిలో పలు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సభా ప్రాంగణాల వద్ద అన్నదానం చేశారు. చీరాలలో అన్నదానంతో పాటు రక్తదానం కూడా చేశారు. ఆ రెండు కార్యక్రమాలను ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేదరమెట్ల : పేదల పెన్నిధి ఎన్టీఆర్ అని వక్తలు కొనియాడారు. మేదరమెట్ల, రావినూతల, తిమ్మనపాలెం తదతర గ్రామాలల్లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. మేదరమెట్లలో అన్నదానం ఏర్పాటుచేశారు. తిమ్మనపాలెంలో పార్టీ అధ్యక్షుడు రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు (శ్రీను పంతులు), కర్నాటి పూర్ణచంద్రరావు, జయకృష్ణ, హరిబాబు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : ఎన్టీఆర్ వర్ధంతిని తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. బొమ్మల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి మండలపార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, నాయకులు నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో మండలపార్టీ మాజీ అధ్యక్షుడు మక్కెన శేఖర్‌బాబు, వెంకటకృష్ణారావు పాల్గొన్నారు. కారంచేడులోని కాల్వ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలిగ శివపార్వతి, ఎంపీటీసీ సభ్యురాలు నక్కల శేషారత్నం, చాగంటి లక్ష్మీన్నారాయణ, పోతిని ఉదయ్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పుట్టావారిపాలెం అడ్డరోడ్డు, కామేపల్లి, వెల్లలచెరువు, ఏల్చూరు, కొమ్మాలపాడు, మామిళ్లపల్లి, కుందుర్రు, పరిటాలవారిపాలెం, మక్కెనవారిపాలెం, సజ్జాపురం, కొప్పరం, బండివారిపాలెం, పత్తేపురం, మిన్నెకల్లు, తంగేడుమల్లి, చవిటిపాలెం, గురిజేపల్లి, పాతమాగులూరులోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం చేసి, దుప్పట్లను పంపిణీ చేశారు.



కారంచేడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

చినగంజాం : టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో చినగంజాం గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెరుకూరి రాఘవయ్య, రాయని ఆత్మారావు, నీలాయపాలెం గ్రామ సర్పంచ్ తూమాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా నాగులచెరువుకట్ట వద్దకు వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలేరు రామకృష్ణ, వెంకట్రావు, శ్రీను, చిలుకూరి శ్రీను, రమేష్‌బాబు, ఇండ్ల శ్రీను, వీరాంజనేయులు, హనుమయ్య, సురేష్‌బాబు,సాంబయ్య, అనంతలక్ష్మి, నాగేంద్రం పాల్గొన్నారు. ఇడుపులపాడులో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

మార్టూరు : ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే సాంబశివరావు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని ఇసుకదర్శి గ్రామంలో కామేపల్లి హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. మార్టూరులో పార్టీ కార్యాలయం వద్ద వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, షేక్ రజాక్, కాకోలు వెంకటేశ్వర్లు, దురిశాల రామకృష్ణ, పోలూరి సింగయ్యతేలప్రోలు సాంబశివరావు, ఆంజనేయులు, వెంకట్రావు పాల్గొన్నారు. బొడ్డురాయి సెంటరు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు కమ్మ శివనాగేశ్వరరావు, భుజంగరావు, నాయకులు నివాళులర్పించారు.

వలపర్ల గ్రామంలోని ప్రధానసెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్వరలో ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహ నిర్మాణానికి కొమ్మి మహేష్ రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. స్వీట్‌షాపు రాము రూ.25 వేలు, తన్నీరు వెంకటేశ్వర్లు రూ.10వేలు ప్రకటించారు.






అద్దంకి : కాకానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి.. మేదరమెట్లలో చిత్రపటానికి.. చినగంజాం టీడీపీ కార్యాలయంలో.. ఇంకొల్లులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



యువతనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

అవకాశాలను వినియోగించుకోవాలి

మెగా జాబ్‌ఫెయిర్‌లో ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి నైపుణ్యతతో వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు యువతీ యువకులను కోరారు. శనివారం మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్‌కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో టెక్ మహీంద్ర కంపెనీ ఏర్పాటు చేసిన జాబ్‌ఫెయిర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ జాబ్‌ఫెయిర్ లో ఉద్యోగాలు పొందేందుకు 217 మంది డిగ్రీ, బీటెక్ యువతి యువకులు హాజరయ్యారు. వారినుద్దేశించి ఏలూరి మాట్లాడారు. పర్చూరు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను పంపించి, నిరుద్యోగులుగా ఉన్న వారి వివరాలను సేకరిస్తున్నామన్నారు. వారందరికీ, వారివారి అర్హతలను బట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ జాబ్‌ఫెయిర్‌ను ఏర్పాటు చేశామని ఏలూరి అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెలమూడి వెంకట్, హెచ్ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

బల్లికురవ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ మండలంలో 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులకు సామాజిక తనిఖీ శనివారం నుంచి ప్రారంభమైనట్లు ఎస్ఆర్‌పీ చిరంజీవి తెలిపారు. 21 గ్రామ పంచాయతీలలో రూ. 13.34 కోట్ల నిధులతో జరిగిన పనులకు ఏడు తనిఖీ బృందాలు గ్రామాలలో పనులను పరిశీలించి పూర్తి నివేదికలను తయారు చేస్తాయని కూలీలు దగ్గర ఉండి లోపాలుంటే తనిఖీ టీంలకు తెలియజేయాలన్నారు. తనిఖీల అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని ప్రతి రోజు గ్రామ సభలలో తనిఖీల వివరాలను గ్రామాలలోనే తమ టీంలు తెలియజేస్తాయని అయన తెలిపారు.

చీరాలలో దొంగల బీభత్సం

రెక్కీ నిర్వహించి రెండు ఇళ్లల్లో చోరీ

సుమారు 13 సవర్ల బంగారు, వెండి ఆభరణాల అపహరణ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

చీరాలటౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ హస్తినాపురంలో దొంగలు బీభత్సం సృష్టించారు. అర్ధరాత్రి ఇళ్లల్లోకి చొరబడి అందినకాడికి దోచుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన పృదివి వసుంధర సమీపంలోనే తల్లి ఉండడంతో రాత్రి సమయంలో అక్కడే నిద్రిస్తుంది. ఈక్రమంలోనే రోజులాగే శుక్రవారం రాత్రి అక్కడ పడుకొని తెల్లవారి ఇంటికి వచ్చింది. అయితే అప్పటికే ఇంటి తాళాలు పగులగొట్టి వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఈక్రమంలో నాలుగు బంగారు గాజులు, ఒక చైన్, రెండు జతలు కమ్మలు, మూడు ఉంగరాలు అన్నీ కలిపి సుమారు 12 సవర్ల బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు ఆమె గుర్తించింది. అలాగే పక్కనే ఉన్న మరో ఇంట్లో యజమాని ఏనుమర్తి వీర వెంకట సత్యనారాయణ సంక్రాంతి పండుగకు మంగళగిరిలోని బంధువుల వద్దకు వెళ్లారు. ఆయన శనివారం వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగి బంగారపు ఉంగరం, రెండు వెండి గిన్నెలు అపహరణ జరిగినట్లు గ్రహించారు. ఈమేరకు బాధితులు చీరాల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ శ్రీనివాసరావు ఆ రెండిళ్లను పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తున్నారు. పక్కాగా రెక్కీ చేపట్టి చోరీలకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

సాయిబాబా ఆలయంలో చోరీ

సంతమాగులూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లల చెరువు గ్రామంలో సాయిబాబా ఆలయంలో శనివారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. ఆలయ పూజారి నాగలింగం తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఆలయానికి వచ్చిసరికి తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. లోపలికి వెళ్లి చూడగా కొన్ని వస్తువులు చోరీకి గురయ్యాయన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

సొసైటీకి 40 కుర్చీలు అందజేత

అద్దంకిటౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలోని నాగులుపాడు సొసైటీ కార్యాలయానికి సొసైటీ మాజీ చైర్ పర్సన్ మానికొండ నాగరాజు శనివారం ప్రజల సౌకర్యార్థం 40 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో, సిబ్బంది నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, పారిశుధ్య కార్మికులతో కలసి మున్సిపల్ కార్యాలయం నుంచి ముక్కోణపు పార్కు సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమన్నారు. ప్రతి నెల ఒక అంశంపై ప్రజలకు మెరుగైన సేవలందేందుకు చేపట్టిన కార్యక్రమమని పేర్కొన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌ను ప్రారంభించిన కొండయ్య

సురేష్‌మహల్ సమీపంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను ఎమ్మెల్యే కొండయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్ట్‌ను సక్రమంగా నిర్వహిస్తూ కొనుగోలుదారుల మన్నలు పొందుతూ అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, ఏపీఎం మధుసూధనరావు, సమాఖ్య బాధ్యులు పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చెప్పండి.. నోటీసు ఇవ్వండి.. వినకపోతే చర్యలే

- జాప్యం వద్దు.. సాకులు చెప్పొద్దు
- సమన్వయంతో పనిచేసి నివేదికలు అందించాలి
- సర్వే జంబ్లింగ్ విధానంలో చేపట్టే విధంగా నిర్ణయం
- సమీక్షలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, ఇతర అధికారులు

చీరాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి. సంబంధీకులకు ముందుగా చెప్పండి.. స్పందించకపోతే నోటీసులు ఇవ్వండి.. వినకపోతే చర్యలు తప్పవని ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్‌నాయుడు అధికారులకు చెప్పారు. సీఆర్‌జడ్ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు, అనధికారిక లేఅవుట్లకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణతో అడుగులు వేద్దాం. సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు నివేదించాలి. సమన్వయంతో పనిచేయండి. సాకులు చెప్పొద్దని ఆర్డీవో స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతిలో శనివారం సీఆర్‌జడ్ నిబంధనల అతిక్రమణలపై కన్నెర్ర చేస్తారా, కట్టడి చేస్తారా అన్న శీర్షికన ప్రచురితమైన కథనంపై యంత్రాంగం స్పందించింది. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, చీరాల, వేటపాలెం మండల తహసీల్దార్లు గోపీకృష్ణ, పార్వతి, ఎంపీడీవో శివసుబ్రమణ్యంతో కలసి రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖలకు సంబంధించిన వివిధ హోదాల్లోని అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి కార్యాచరణతో బృందాలను ఏర్పాటుచేసి క్షేత్రస్థాయి నివేదికను వేగంగా పూర్తిచేయించాలని తహసీల్దార్లు, ఎంపీడీవో లకు ఆర్డీవో ఆదేశించారు. ఈ క్రమంలో ఎంపీడీవో శివసుబ్రమణ్యం మాట్లాడుతూ మూడు శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ఎవరి ప్రాంతంలో వారు సర్వే చేస్తే ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉంటుందని, చీరాల మండలంలో వారిని వేటపాలెం మండలంలోను, వేటపాలెం మండలంలో వారిని చీరాలలో సర్వే బృందాలుగా ఏర్పాటు చేద్దామని సూచించారు. వేటపాలెం తహసీల్దార్ పార్వతి మాట్లాడుతూ వీఆర్వో, సెక్రటరీలతో పాటు వీఎస్ (విలేజ్ సర్వేయర్)ను కూడా ఆ టీంలో చేర్చాల్సిన అవసరాన్ని వివరించారు. నివేదికలు పారదర్శకంగా ఉండాలన్నారు. సీఆర్‌జడ్ పరిధిలో ప్రత్యేక కార్యాచరణ అవసరమన్నారు. తహసీల్దార్ గోపీకృష్ణ మాట్లాడుతూ క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు ఉమ్మడి కార్యాచరణను చేపడతామన్నారు.

ఈ నేపథ్యంలో ఆర్డీవో మాట్లాడుతూ ఎవరికైనా ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆ క్రమంలో ప్రాథమికంగా ల్యాండ్ కన్వర్షన్, నిర్మాణాలకు అనుమతులు, విద్యుత్ కనెక్షన్‌లు తదితరాలకు సంబంధించి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకునేందుకు మూడు విభాగాల వారు ప్రయత్నించారు. ఈ క్రమంలో అధికారులు మాట్లాడుతూ గతాన్ని ఒక పాఠంగా భావించి, వర్తమానంలో, భవిష్యత్‌లో లోపాలు తలెత్తకుండా చర్యలు చేపడదామని, అందుకు పారదర్శకంగా, ఆరోపణలు, విమర్శలకు తావులేకుండా సమాచార సేకరణ ఉండాలన్నారు. వాటి ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని ఆర్డీవో చెప్పారు. ఈ సమీక్షలో రెవెన్యూ, పంచాయితీ రాజ్, విద్యుత్ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

ఎంపీడీవో స్వరూపారాణి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వరూపారాణి


పంగులూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో కె.స్వరూపారాణి అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షతన శనివారం కార్యాలయంలో జరిగింది. శాఖలవారీగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను అధికారులు వివరించారు. ముందుగా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల, పరిషత్ ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఏవో సుబ్బారెడ్డి, ఈవోఆర్డీ సుమంత్, పీహెచ్‌సీ వైద్యాధికారి బాలరాజేశ్వరి, పశువైద్యులు డాక్టర్ సరిత, ఉద్యాన అధికారి దీప, ఏఈలు హనుమంతరావు, శివయ్య, ఏపీఎంలు జ్యోతిప్రసాద్, సంతోషమ్మ, సీడీపీవో కృష్ణకుమారి, నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

అద్దంకిటౌన్, జనవరి 18(ఆంధ్రజ్యోతి) : అద్దంకిలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఆకస్మికంగాతనిఖీ చేశారు. పట్టణంలోని కాకానిపాలెంతో పాటు ఇందిరానగర్‌లో 1, 2 కేంద్రాలను ఆ మె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన ఆమె ప్రతి రెండవ శనివారం కేంద్రాలను తీయాలన్నారు. ఆధార్ లేని చిన్నారులకు వెంటనే తీయించాలన్నారు. అనంతరం ఆమె శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆమెతోపాటు సూపర్‌వైజర్ కె.రమాదేవి, కార్యకర్తలు ఉన్నారు.



సోమశిలలో 69.707 టీఎంసీల నీరు



అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి శనివారం 1,922 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా ప్రస్తుతం 69.707 టీఎంసీల నిల్వ ఉంది. దిగువ కండలేరుకు 200, డెల్టాకు 2,550, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

రెక్కలు విప్పుకున్న ఉత్సవం

ఘనంగా మొదలైన ఫ్లెమింగో ఫెస్టివల్



బీవీ పాళెం ఓడరేవు వద్ద పడవ షికారుకు వెళుతున్న సందర్శకులు

పర్యాటక హబ్‌గా పులికాట్



తడ, దొరవారిసత్రంలలో ఉన్న పర్యాటకశాఖ రిసార్ట్‌లను అందుబాటులోకి తెస్తాం. కొల్లేరుతో పాటు పులికాట్ సరస్సును పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం. పర్యావరణ పరిరక్షణతో పాటు మత్స్యకారుల సంక్షేమమూ మాకు ముఖ్యం. డిప్యూటీ సీఎం, అటవీ శాఖా మంత్రి అయిన పవన్ కల్యాణ్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి ఆంక్షల సడలింపునకు కృషి చేస్తాం.

-పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్

రిసార్ట్‌లు ప్రైవేటుకు వద్దు



పులికాట్ సరస్సు పూడికతీతకు అనుమతులు వచ్చాయి. త్వరలోనే ఆ పనులు మొదలవుతాయి. ఇక్కడి రిసార్ట్‌లను పూర్తిగా ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ భాగస్వామ్యంతో నడిచేలా మంత్రి చర్యలు తీసుకోవాలి.

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

యువతకు ఉపాధి



సూళ్లూరుపేట, నేలపట్టు, బీవీపాలెం ప్రాంతాలను టూరిజం హబ్‌గా చేస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఇది మత్స్యకారులకూ ప్రయోజనకరం అవుతుంది. ప్రకృతి సౌందర్యంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న పులికాట్ సరస్సు అభివృద్ధికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది.

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ బెలూన్ ఎగురవేస్తున్న మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే విజయశ్రీ, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు





ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం సందర్భంగా సూళ్లూరుపేటలో శోభాయాత్ర

సూళ్లూరుపేట/ తడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పక్షుల పండుగ శనివారం ఘనంగా మొదలైంది. మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంలో ఫ్లెమింగో బెలూన్ ఎగురవేసి ప్రారంభించారు. ఉదయం సూళ్లూరుపేట హోలీక్రాస్ సర్కిల్ నుంచి ప్రభుత్వ కళాశాల మైదానం వరకు శోభాయాత్ర జరిగింది.బుట్టబొమ్మలు, మంగళ వాయిద్యాలు, కేరళ బ్యాండ్‌మేళం, కోలాట నృత్యాలతో ఈ శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, డీఎఫ్‌వో హారిక శోభాయాత్రలో ముందు నడిచారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను మంత్రి ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను తిలకించారు. క్రీడా ప్రాంగణంలో మంత్రి క్రీడాకారులతో కాసేపు ఆడి అలరించారు. శ్రీసిటీ, షార్ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్న బొమ్మ విమానాలను మైదానంలో ఎగురవేశారు.ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభ సమావేశంలో మంత్రి కందుల దుర్గేశ్ ప్రసంగించారు. టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు కొండేపాటి గంగాప్రసాద్,తానంకి నానాజీ, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఆర్డీవో కిరణ్మయి, జనసేన నాయకుడు ఉయ్యాల ప్రవీణ్, బీజేపీ నాయకుడు ఆదినారాయణరెడ్డి తదితరులు శోభాయాత్రలోనూ, ఇతరకార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.

పులికాట్‌లో..

పులికాట్ సరస్సులోని పక్షులను వీక్షించడానికి సందర్శకులు శ్రీహరికోట రోడ్డులో బారులు తీరారు. అటకానితిప్పలోని విజ్ఞానకేంద్రానికి, పులికాట్ సరస్సు వ్యూపాయింట్‌ల వద్దకు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. జర్మనీ దేశస్థులు కొందరు ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రావడం విశేషం.

నేలపట్టులో..

నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో తొలిరోజు పర్యాటకుల సందడి ఎక్కువగా కన్పించింది. బైనాక్యులర్స్ ద్వారా పక్షులను వీక్షిస్తూ జనం సందడి చేశారు. ఇక్కడి స్నేక్ షో అందరిని ఆకట్టుకుంది.

ఉత్సాహంగా పడవ షికారు..

భీములవారిపాళెం పడవలరేవులో పర్యాటకుల సందడి పెద్దఎత్తున కనిపించింది. పర్యాటకులు పడవల్లో షికారు చేస్తూ సందడి చేశారు.



శనివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమం



షార్ వారిచే ఏర్పాటు చేసిన స్టాల్

ఐదేళ్ల తర్వాత.. పండుగ ఇలాగేనా?

ఈ సారి పక్షుల పండుగకు తగినంత ప్రచారం కొరవడటంతో ప్రారంభోత్సవంలో సందర్శకులు పలుచగా కనిపించారు. దీనికి తోడు పాఠశాలలకు సెలవులు కావడంతో విద్యార్థులు కూడా పెద్దగా రాలేదు. తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవడంలోనూ లోపం కనిపించింది. స్థానిక నాయకులు కూడా పెద్దగా హాజరు కాలేదు. ఐదేళ్ల తర్వాత తిరిగి మొదలవుతున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభోత్సవం ఆశించినంత ఘనంగా అయితే కనిపించలేదు. కేవలం ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యేతోనే పక్షుల పండుగ మొదలు కావడం విశేషం. జిల్లాలోని ఇతర ప్రజాప్రతినిధులు ఎవరూ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కాలేదు. ప్రతిష్టాత్మకమైన ఒక రాష్ట్ర పండుగ జరుగవలసినంత సంబరంగా అయితే తొలిరోజు కార్యక్రమాలు మొదలు కాలేదు.

టీడీపీలో కొనసాగడం గర్వకారణం : వేమిరెడ్డి

- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నేతల రక్తదానం



ఎన్టీఆర్‌కి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి తదితరులు

నెల్లూరు (వైద్యం) జనవరి 18 (ఆంధ్రజ్యోతి): దివంగత సీఎం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో కొనసాగడం గర్వకారణంగా ఉందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణమన్నారు. తాతకు మించి ప్రజలకు చేయాలన్న ఉద్దేశంలో నారా లోకేష్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు వచ్చిందంటే అది ఎన్టీఆర్ వల్లేనని పేర్కొన్నారు. ఏపీలో టీడీపీకి కోటికిపైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయంటే పార్టీకే గర్వకారణమన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే నేడు అన్నీ పార్టీలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని అన్నారు. అనంతరం టీడీపీ నేతలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, నేతలు మొయినుద్దీన్, రమణారెడ్డి, కొండూరు పోలిశెట్టి, భూలక్ష్మి, రేవతి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బ్రహ్మం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

● నర్తకి సెంటర్‌లో...

నగరంలోని నర్తకి సెంటర్‌లో కూడా ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరి గింది. మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తోపాటు నారాయణ విద్యాసం స్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొని ఎన్టీఆర్‌కు ఘననివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎన్టీఆర్ చిత్రాలు

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ఎనిమిదిమంది చిత్రకారులు నగరంలోని టౌన్‌హాలు ప్రాంగణంలోని వర్ధమాన సమాజంలో శనివారం ఎన్టీఆర్ చిత్రకళా ప్రదర్శన, విక్రయాలను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో తాము గీసిన చిత్రాలను ప్రదర్శించడమేకాక చిత్రాల పట్ల ఆసక్తి కలవారు కొనుగోలు చేసేలా వాటి వద్దే ధరల పట్టికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు తాళ్లపాక రమేష్‌రెడ్డి పాల్గొని చిత్రమాలికను తిలకించి, చిత్రకారులను అభినందించారు. ఎగ్జిబిషన్‌ను 25 కళా సంఘాల గౌరవాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అతిథులుగా పెద్దచెరుకూరుకు చెందిన టీడీపీ నాయకుడు పవన్‌రెడ్డి, ఎస్‌వీ హైస్కూల్ కరస్పాండెంట్ అంది శ్రీనివాసులు, విశ్రాంత ఎంఈవో నరసయ్య పాల్గొన్నారు. చిత్రకారులు డాక్టర్ అమీర్ జాన్, సుందరబాబు, నెల్లూరు అన్నపూర్ణ, సునీత, దువ్వూరు శేషయ్య, బాలకృష్ణ, శ్రీనాథ్, లక్ష్మి గీసిన సుమారు 30 ఎన్టీఆర్ చిత్రాలను ప్రదర్శనకు ఉంచారు.



ప్రదర్శనకు ఉంచిన ఎన్టీఆర్ చిత్రాలు

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(సిటీ),జనవరి 18,(ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా శనివారం నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలి నుంచి మద్రాసు బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీజీకి ఘన నివాళి అర్పించారు. తదుపరి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌ఎంసీ కమిషనర్ సూర్యతేజలతో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనతోపాటు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే, దేశం స్వచ్ఛంగా ఉంటుందన్నారు. పరిశుభ్రతపై ప్రజలంతా ఐక్యంగా నడవాలని తెలిపారు. శుభ్రత అనేది ఒక్కరోజులో అయ్యేదికాదని, ప్రతినెల మూడో శనివారాన్ని ఇందుకోసం కేటాయించాలని పేర్కొన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో మీడియా క్రియాశీలక పాత్రపోషించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం జిల్లాలోని 722 గ్రామ పంచాయతీలతోపాటు మున్సిపాలిటీల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఏకకాలంలో నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31నాటికి అన్నీ గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, నగరంలోని సచివాలయ సిబ్బంది, వివిధ వాకర్స్ అసోసియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు నగరంలో నిర్వహించిన ర్యాలీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : జడ్పీ చైర్‌పర్సన్

నెల్లూరు (జడ్పీ, ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, గృహాలు, ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఆమె శనివారం జడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భూమిని, మనం నాశనం చేసుకుంటే అనారోగ్యాలు కొనితెచ్చుకోవడమే అవుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడంతోపాటు, పరిశుభ్రతను పాటించాలన్నారు. మొక్కలు నాటడాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. అడవులను నాశనం చేయకుండా చెట్లను కాపాడాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యారమ, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



జడ్పీ కార్యాలయ ఆవరణంలో మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో విద్యారమ తదితరులు

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా 2,697 మంది హాజరు

నెల్లూరు(విద్య), జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతిలో ప్రవేశానికి జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షను ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించారు. జిల్లాలో 21 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు మొత్తం 5,172 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 2,475 మంది గైర్హాజరు కాగా, 2,697 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.



ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షను తనిఖీ చేస్తున్న తహసీల్దారు సుభద్ర





హుషారుగా.. పడవ షికారు

పెళ్లకూరు/తడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తడ మండలం భీములవారిపాళెం వద్ద పడవ షికారుకు సందర్శకులు ఉత్సాహం చూపారు. పెద్ద సంఖ్యలో పులికాట్ సరస్సులో విహరించారు. పడవషికారులో లైఫ్ జాకెట్లతోపాటు 10 మందికి మించి వెళ్లనీవ్వకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పులికాట్ సరస్సు ఒడ్డున కొందరు నీళ్లల్లో ఆడుతూ సందడి చేశారు. అక్కడి వేదిక వద్ద స్థానిక కళాకారులు నృత్య ప్రదర్శన పాటలతో అలరించారు. అక్కడే విధుల్లో ఉన్న పెళ్లకూరు ఎంపీడీవో ప్రమీలారాణి బుల్లెట్ బైక్ పాటకు డ్యాన్స్ వేసి ఉత్సాహపరిచారు.

పక్షులు.. పడవలు.. పర్యాటకులు..

అంబరాన్నంటిన పక్షుల పండుగ

ఏటా విహంగ ప్రేమికుల మనసు దోచుకుంటున్న ఫ్లెమింగో ఫెస్టివల్ సుమారు పాతికేళ్ల క్రితమే శ్రీకారం చుట్టుకొంది. దేశంలో మరెక్కడా లేనివిధంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి బీజం పడిన నాటి విశేషాలను ఒకసారి మననం చేసుకుందాం.

- దొరవారిసత్రం, ఆంధ్రజ్యోతి

విహంగ వేడుక.. ఇంతింతై..

2000లో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్ పనిచేశారు. ఈ సమయంలో దొరవారిసత్రం మండలం కలగుంట రైల్వే వంతెన ప్రాంతంలో వేల సంఖ్యలో చక్కర్లు కొడుతున్న పక్షుల సమూహాలు ఆయనను ఆకర్షించాయి. అవి నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం విడిదిలోని విదేశీ విహంగాలని తెలుసుకున్నారు. వీటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. నాటి శాసన సభ్యుడు పరసా వెంకటరత్నయ్య, టీడీపీ నేత వేనాటి రామచంద్రారెడ్డిలతో తన ఆలోచనలను పంచుకున్నారు. పక్షులతో విడదీయరాని బంధమున్న ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా పండగ నిర్వహించాలని సంకల్పించారు. ఫలితంగా నేలపట్టులో 2000 జనవరిలో పక్షుల పండుగ ప్రారంభమైంది. 2001లో సూళ్లూరుపేట వేదికగా నేలపట్టు, పులికాట్ సరస్సుల్లో ఫ్లెమింగో పేరిట జిల్లా స్థాయిలో పండుగ నిర్వహించారు. 2002లో అదే ఉత్సాహం కొనసాగించారు. వేడుక పుణ్యమాని నేలపట్టు ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టుకున్నాయి. 2003 ఫెస్టివల్ సమయానికి నేలపట్టులో రోడ్లు, టూరిజం భవనాలు, దొరవారిసత్రంలో టూరిజం హోటల్, తడలో టూరిజం హోటల్‌ను నెలకొల్పారు.

2016లో స్టేట్ ఫెస్టివల్‌గా..

2004, 2009లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను కొనసాగించింది. 2009లో టీడీపీ ఎమ్మెల్యేగా మళ్లీ గెలిచిన పరసా వెంకటరత్నయ్య నాటి ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డితో కలిసి చొరవ తీసుకుని పక్షుల పండుగ కొనసాగేలా చూశారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో చంద్రబాబు 2016లో ఈవేడుకను ఏపీ టూరిజం క్యాలెండర్‌లో చేర్చారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అయితే విశేష జనాదరణ కలిగిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. 2019లో అధికారంలోకి వచ్చాక 2020లో మొక్కుబడిగా జరిపింది. తర్వాత నాలుగేళ్లూ నిర్వహించలేదు. టీడీపీ అధికారంలోకి రావడంతో పక్షుల పండుగకు ఇప్పుడు మళ్లీ ప్రాణం వచ్చింది.



ఫ్లెమింగో ఫెస్టివల్ వేదికపై పర్యాటక బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే విజయశ్రీ తదితరులు

మొదటిసారి పడవ ప్రయాణం



మొదటిసారి పడవ షికారుకు వచ్చా. నీళ్లల్లో పడవ వెళ్తుంటే ఆనందంతో కేరింతలు కొట్టాలనిపించింది.

- విరోనిక, 6వ తరగతి, నాయుడుపేట

అహా.. వలస పక్షుల విన్యాసాలు

పులికాట్ సరస్సులో ఫ్లెమింగోలను చూడాలని వచ్చాం. వీటి విన్యాసాలను చూస్తుంటే అబ్బురపరుస్తున్నాయి. పిల్లలు వాటిని చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.

- పూజిత, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బుచ్చినాయుడుకండ్రిగ



నేలపట్టు కిట.. కిట!

దొరవారిసత్రం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫ్లెమింగో ఫెస్టివల్ మొదటి రోజైన శనివారం నేలపట్టు పక్షుల కేంద్రానికి సందర్శకులు క్యూకట్టారు.





ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు, చిత్తూరు, తమిళనాడు, ప్రకాశం జిల్లాల నుంచీ భారీగా తరలి వచ్చారు. కుటుంబ సమేతంగా.. చంటి బిడ్డలతో, దివ్యాంగులు, వృద్ధులు సైతం పక్షుల వీక్షణకు విచ్చేశారు. మంచి నీటి చెరువుల్లో విడిదిలో ఉన్న విహంగాలను వీక్షించారు. ఓ వైపు పక్షుల కేంద్రంలో పక్షులు తమ సంతతిని వృద్ధి చేసుకొనే పనిలో ఇప్పటికే పిల్లలను పొదిగాయి. వాటి చప్పుళ్లతో పాటు సందర్శకుల రాకతో నేలపట్టు సందడిగా మారింది. చెరువు కట్టలపై జనం కిక్కిరిశారు. వీరిని అదుపు చేయడం వలంటీర్లకు పెద్ద పనిగా మారింది. ఇక, బైనాక్యూలర్లు సరిపడా లేకపోవడంపై సందర్శకులు అసంతృప్తి చెందారు. ఎక్కువ మంది సందర్శకులు తమతో తెచ్చుకొన్న కెమెరాలతో పాటు సెల్‌ఫోన్లలో పక్షుల ఫొటోలు తీస్తూ కనిపించారు. తామూ ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. ఇక, ఈసీ కేంద్రంలో పక్షుల చిత్రాలు, శాండ్ ఆర్ట్, ఫిల్మ్ షో, పెలికాన్ అతిథి గృహాల వద్ద స్థానిక విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. మరోవైపు ఆకతాయిలు, చిల్లర దొంగల ఆటకట్టించేందుకు పోలీసులు పక్షుల కేంద్రంలోని పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఉరితాడులా వన్యప్రాణి చట్టాలు

ఫ్లెమింగో సభలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి

సూళ్లూరుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పులికాట్ సరస్సు పై ఈ ప్రాంతంలో దాదాపు 10 వేల మందికి పైగా మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని,. అంతేకాకుండా పులికాట్ సమీపంలో ఇరకం, వేనాడు దీవులు, కొరిడి-పేర్నాడు తీర ప్రాంత గ్రామాలు ఉన్నాయని గ్రామాల్లో అభివృద్ధి చేయాలన్న, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలన్న వన్యప్రాణి చట్టాలు ఉరితాడులా మారాయని మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న షార్ కేంద్రానికి మాత్రం చట్టాలు వర్తించవా? సరస్సు పై ఆధారపడి జీవనం సాగించే వారికి మాత్రం చట్టాలు వర్తిస్తాయా? ప్రభుత్వం దీని పై చొరవ తీసుకొని ఈ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకులు తొలిగేలా కొన్ని సడలింపులు తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి పరసా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పక్షుల పండుగ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గత ప్రభుత్వం పక్షుల పండుగ నిలిపివేసింది

1 వైసీపీ నేత సంచలన వ్యాఖ్య

సూళ్లూరుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి):గత ప్రభుత్వం 2020 తరువాత పక్షుల పండుగ నిలిపివేసిందని వైసీపీకి చెందిన సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభోత్సవ సభలో చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఆర్‌అండ్‌బీ రోడ్లు దారుణంగా దెబ్బతిని గుంతలమయమైపోయాయని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఆ రోడ్లకు మరమ్మతులు చేస్తోందన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సన్నిహిత కుటుంబంగా పేరున్న దబ్బల రాజారెడ్డి కుమారుడు వారి గత ప్రభుత్వంలోని లోపాలను ఎత్తిచూపుతూ మాట్లాడడంపై పలువురు చర్చించుకున్నారు.

కోస్టల్ కారిడార్‌లో పర్యాటక అభివృద్ధి చేస్తాం

- నేలపట్టులో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్



నేలపట్టులో బైనాక్యూలర్ ద్వారా పక్షులను వీక్షిస్తున్న రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

దొరవారిసత్రం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 970 కి.మీ మేర ఉన్న కోస్టల్ కారిడార్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విదేశీ విహంగాలు విడిది చేసే నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని శనివారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈసీ కేంద్రంలోని పక్షుల జీవన చిత్రాలను తిలకించారు. చెరువు కట్టపై నుంచి బైనాక్యూలర్ ద్వారా పక్షులను వీక్షించారు. నేలపట్టు ప్రకృతి సిద్ధమైన, అరుదైన కేంద్రమని పేర్కొన్నారు. నేలపట్టు ప్రాముఖ్యత, విడిది చేసే పక్షుల జీవన శైలి గురించి డీఎఫ్‌వో హారిక వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేలపట్టును టూరిజంపరంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతోనే ఇంతటి జనాదరణ ఉన్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే పక్షుల పండుగ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి వెంట గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, ఎఫ్‌ఆర్‌వో సౌజన్య, తహసీల్దారు శైలాకుమారి తదితరులున్నారు.

పర్యావరణం.. పరిశ్రమలపై శ్రీసిటీలో సదస్సులు

శ్రీసిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా శనివారం 'పర్యావరణం.. పరిశ్రమలు'పై శ్రీసిటీలో సదస్సు నిర్వహించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో జరిగిన కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్) సదస్సులో పర్యావరణ నిర్వహణ, సామాజిక స్పృహ అంశాలను చర్చించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీ పాల్గొనడం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిబద్ధతకు నిదర్శనమని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జీవ వైవిధ్యాన్ని రక్షించడానికి, ప్రకృతి సమతుల్యతను పెంపొందించడానికి పరిశ్రమలు, స్థానికుల సహకారం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణతో వ్యాపార లక్ష్యాలను సమతుల్యం చేయడానికి సీఎస్‌ఆర్ కార్యక్రమాలు చేపట్టాలని అటవీశాఖ కన్జర్వేటర్ సి.సెల్వం కోరారు. పులికాట్ సరస్సు, వలస పక్షుల నివాసాల రక్షణకు కార్పొరేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ బీఎన్‌హెచ్‌ఎస్ డైరెక్టర్ కిషోర్ రితే ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. ఇక్కడ హరిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని శ్రీసిటీ ఛైర్మన్ సి.శ్రీనిరాజు తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రకృతి పరిరక్షణపైనా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పులికాట్ సరస్సును కాపాడుకోవడానికి సమష్టి నిరంతర కృషి అవసరమని శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. దీనికి ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. శ్రీసిటీ పరిశ్రమల సీఎస్‌ఆర్ ప్రయత్నాలను అభినందిస్తూ ఐఎంవోపీ, కెల్లాగ్స్, పార్సన్ ప్యాకేజింగ్స్,ఇసుజు మోటార్స్, టీహెచ్‌కే, కోల్గేట్ పామోలివ్,డైకి అల్యూమినియం, బెర్గెన్‌పైప్స్, డానియేలీ, హామిల్టన్, ఆస్ట్రోటెక్, పియోలెక్స్, ఎస్‌ఎంసీసీ, వెస్ట్ ఫార్మా పరిశ్రమల అధికారులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. క్రియా విశ్వ విద్యాలయంలో జీవ వైవిధ్యం, చిత్తడి నేలల సంరక్షణపై రెండు రోజుల సమావేశం కూడా బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ(బీఎన్‌హెచ్‌ఎస్)కి చెందిన డాక్టర్ సత్యసెల్వం అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్‌ఈఆర్), పక్షి శాస్త్ర నిపుణుల భాగస్వామ్యంతో జరిగిన ఈ సమావేశంలో వృక్ష, జంతు వైవిధ్యం, మత్స్య, పర్యాటక ప్రయోజనాలు, హైడ్రోలాజికల్ డైనమిక్స్ వాతావరణ మార్పు ప్రభావాలు, కాలుష్యం తగ్గించడం తదితర ప్రయత్నాల్లో సమాజ భాగస్వామ్యంపై చర్చించారు.

నేటి కార్యక్రమాలిలా..

తడ, ఆంధ్రజ్యోతి: ఆదివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీ సంగీత దర్శకుడు రఘుకుంచె, గాయని మంగ్లి పాల్గొననుండగా, బిగ్‌బాస్ ఫేమ్ అమరెడ్డి, రవి యాంకర్లుగా వ్యవహరించనున్నారు.



సీఎస్‌ఆర్ బహుమతి అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

సూపర్ లగ్జరీ బస్సులో అగ్ని ప్రమాదం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఉలవపాడు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అది తిరుపతి నుంచి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వెలు తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ హైర్ బస్సు 19 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి తిరు పతిలో బయలుదేరింది. మార్గమధ్యలో ఉలవపాడు జాతీయ రహదారి మన్నేటి కోట అడ్డరోడ్డు వద్ద టీ షాపు వద్ద డ్రైవర్ రాము బస్సుని నిలిపి టీ కోసమని వెళ్లాడు. అప్పుడే నిద్రమత్తులో నుంచి బయటకు వచ్చిన ఒక మహిళ బస్సు వెనుకకు వచ్చింది. బస్సు వెనుక భాగంలో పొగలు రావడం గమనించి పెద్దగా కేకలు వేస్తూ ప్రయాణికులను హెచ్చరించింది. బస్సు డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు అలర్ట్ అయ్యేలోపు చూస్తుండగానే కళ్ల ముందు మంటలు బస్సును కమ్మేశాయి. బస్సుల్లో నలుగురు వృద్ధులు కూడా ఉన్నారు. బస్సులో అందిన వరకు వారి వస్తువులను తీసుకొని కిందకు దిగేశారు. బస్సు వెనుక, ప్రక్కన ఉన్న డిక్కీల్లోని వస్తువులను తీసుకునే అవకాశం లేకుండా మంటలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ అంకమ్మ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది అక్కడకు వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బస్సులోని ప్రయాణికులను మరో బస్సులో గమ్య స్థానాలకు చేర్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం విజయవాడ, నెల్లూరు, కావలి ఆర్టీసీ అధికారులు సంఘటనా స్థలంకు చేరుకొని బస్సులోని ప్రతి భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పూర్తిగా వైర్లు కాలిపోయి నందున షార్ట్ షర్క్యూట్‌తో ఇలా జరిగిందని ఆర్టీసీ ఎలక్ట్రికల్ మానిటరింగ్ ఉన్నతాధికారి నాగరాజు తెలిపారు. ఈ సంఘటనపై బస్సు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు. టీ కోసమని డ్రైవర్ బస్సుని ఆపకుంటే మార్గమధ్యలోనే తమ ప్రాణాలు మంటలకు ఆహుతైపోయే వారమని ప్రయాణికులు హతాత్తులైయ్యారు. మొత్తానికి 19 మంది ప్రయాణికులు అదృష్టవంతులని సంఘటనను చూసిన ప్రతిఒక్కరూ మాట్లాడుకోవడం విశేషం.

పెదపవనిలో రెండోరోజూ కొనసాగిన ఉద్రిక్తత

- నిరసన దీక్ష చేసిన జడ్పీటీసీ నళినీ పద్మ
- సబ్ కలెక్టర్ హామీతో దీక్ష విరమణ



కంచె వేసిన వివాదాస్పద స్థలం

లింగసముద్రం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పెదపవనిలోని వివాదాస్పద స్థలంలో రెండో రోజూ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. శుక్రవారం రాత్రే కంచె వేయడంతో జడ్పీటీసీ నళినీ పద్మ తన అనుచరులతో శనివారం కూడా ఆ స్థలం వద్ద నిరసన దీక్ష చేపట్ట డంతో పోలీసులు భారీగా మోహరించారు. అయితే తన స్థలం విషయమై హైకోర్టు పరిధిలో ఉన్నా ఆ స్థలంలో కంచె వేయ డంతో ఆమె ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేశారు. అయితే ఈ సందర్భంగా పోలీసు, రెవిన్యూ అధికారులు ఇక్కడ దీక్ష చేయకూడదని, విరమించాలని చెప్పారు.అయితే కోర్టు పరిధిలో ఉన్న స్థలంలో అధికారులందరి సమక్షంలో కంచె ఎలా వేశారని ఆౌ ప్రశ్నించడంతో అధికారులు మౌనం వహించారు.దీంతో సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ నళినీపద్మతో మాట్లాడుతూ, ఆ స్థలంలోకి ఎవరూ ప్రవేశించకుండా 164వ సెక్షన్ విధించా మని, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నళినీపద్మ నిరసన దీక్షను విరమించారు. వివాదాస్పద స్థలం కోర్టు పరిధిలో ఉన్న కారణంగా ఆ ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవేశించి నట్లైతే, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీ ల్దార్ హెచ్చరించారు. దీంతో పోలీ సులు ఆ స్థలం వద్ద కాపలా ఉన్నారు. దీంతో రెండు రోజుల నుండి జరుగు తున్న వివాదం సద్దుమణగ డంతో రెవిన్యూ, పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

పకడ్బందీగా కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వే

సంగం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుంచి జరిగే కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వే పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి ఖాదర్‌వలి తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ఫార్మసీ విభాగం, డెలివరీ రూము పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందచేశారు. అనంతరం వైద్యశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఫార్మసిస్ట్ ప్రదీప్, ట్రైనీ డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఇతర కులాలను తొలగించండి

అల్లూరు, జనవవరి 18 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో చేపట్టిన కులగణన ప్రక్రియలో ఇతర కులాలను ఎస్సీల్లో చేర్చారని వాటిని వెంటనే తొలగించాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు డిమాండ్ చేశారు. ఈ విషయంపై శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు ఉరూజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంగులూరు సుదాకర్, ఉసురుపాటి రమణయ్య, నేతగాని అన్వేష్, కాకాని కరుణాకర్, చెంతాటి ప్రణయ్‌కుమార్, దగ్గోలు వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ చేయించుకోవాలి

జలదంకి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రైతులు వీఏఏల వద్ద ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవ సాయాధికారి శైలజ తెలిపారు. వరిసాగు, ఇతర పంటలు సాగుచేసిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

కుష్ఠువ్యాధిపై ఇంటింటి సర్వే

బిట్రగుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుష్ఠువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించాలని కోవూరుపల్లి వైద్యాధికారి జిహారిక తెలిపారు. కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం వైద్యశాఖ సిబ్బందితో పాటు ఎంఎల్‌హెచ్, ఏఎన్‌ఎం, ఆశావర్కలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సులోచన, పీహెఎస్ ఎఫ్ఎస్ మేరీ, హెచ్‌వీ విక్టోరియారాణి ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

కలిగిరి, జనవరి18 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెట్టుకూరు శిరీష మాట్లాడారు. ఏపీ మోడల్ స్కూల్‌కి వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ ప్రత్యూష, జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుంపర్ల సేద్యంతో నీరు ఆదా

కలిగిరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బిందు, తుంపర్ల సేద్యంతో నీరు, విద్యుత్ ఆదా చేసుకోవచ్చని ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం బిందు, తుంపర్ల సేద్యంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా కోఆర్డినేటర్ నరేష్, ఉద్యానశాఖ, ఏఓ సురేష్‌బాబు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

దగదర్తి, (బిట్రగుంట) జనవరి 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి శనివారం శ్రీరామపురంలో పార్టీ కన్వీనర్ హనుమంతరావుతో కలిసి సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కొండూరు శేషారెడ్డి, నేతలు జలదంకి శ్రీహరి, శ్రీనివాసులురెడ్డి, పులి శీనయ్య, మల్లికార్జునరెడ్డి, అల్లంరాధయ్య, కొండయ్య ఉన్నారు.

- వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి
- ఘన నివాళులర్పించిన నేతలు, కార్యకర్తలు
- పలుచోట్ల అన్నదానం



జలదంకి: బస్టాండ్ కూడలిలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు: నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



కందుకూరు: రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే ఇంటూరి

తెలుగువారు గర్వించదగ్గ నేత ఎన్టీఆర్



బిట్రగుంట:రక్తదానం చేస్తున్న టీడీపీ యువనేత భానుచందర్ నాయుడు



కావలి: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తదితరులు



ఉదయగిరి: నివాళులర్పిస్తున్న చెంచలబాబు, నాయకులు

ఆత్మకూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ, మండల పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నేతల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. దేపూరు, ఆరవీడు జంగాలపల్లి, కరటం పాడులో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మహిళా కార్యదర్శి పులిమి శైల జారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు సాగునీటి సంఘం చైర్మన్ మస్తాన్‌నాయుడు పాల్గొన్నారు.

● సంగం: స్థానిక జాతీయ రహదారి కూడలి వద్ద ఎన్టీఆర్ జంక్షన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అధ్యక్షుడు సూరా శ్రీనివాసులురెడ్డి, షేక్ బాబు పాల్గొన్నారు. జంగాలకండ్రిక, వంగల్లు, మర్రిపాడు గ్రామాల గర్భిణులకు మాజీ జడ్పీటీసీ సభ్యులు గంగపట్నం చంద్రశేఖరయ్య చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

● ఏఎస్‌పేట: టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాటంరెడ్డి నరసింహారెడ్డి, షేక్ జిలానిభాష, మాల్యాద్రి నాయుడు, వివేకానందరెడ్డి, ఖాదర్‌భాష పాల్గొన్నారు.

● చేజర్ల: నాగులవెల్లటూరులో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదానం నిర్వహించారు. చేజర్ల బస్టాండు సమాదాయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదురుపల్లిలో చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● కలువాయి : స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● అనంతసాగరం: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎన్‌డీసీటీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షురాలు సునీత, శాకమూరి సుబ్బారావు, సుబ్బారెడ్డి, మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

● మర్రిపాడు: మండల కేంద్రంలో ఎన్టీఆర్ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిక్కవరం, చిన్నమాచునూరు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీనరసయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● ఉదయగిరి: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ స్థానిక పంచాయతీ బస్టాండ్ సెం టర్‌లో నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. గంగిరెడ్డిపల్లిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నివాసంలో నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, షేక్ రియాజ్, బొజ్జా నరసింహులు పాల్గొన్నారు.

● దుత్తలూరులో: దుత్తలూరు, నందిపాడు సెంటర్లలో మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు టీడీపీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, నాయకులు శ్రీకుర్తి రవీంద్రబాబు, కాకర్ల మధు, వెంగళరెడ్డి, మండవ మధు పాల్గొన్నారు.

● వరికుంటపాడు (ఉదయగిరి రూరల్) : స్థానిక పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అలాగే జడదేవి, ధర్మవరం గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనారాయణ, నాయకులు దేవనబోయిన మధు, పొద మాధవరావు, ఆవుల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

● సీతారామపురం: స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, సీతారామపురం సర్పంచ్ భాగ్యకుమారి, మాజీ జడ్పీటీసీ కలివెల జ్యోతి ,మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, సర్పంచ్ ఆదినారాయణ, టీడీపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● వింజమూరు: చంద్రపడియ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు వేమూరి దొరస్వామి నాయుడు, కొంపల్లి వెంకటనారాయణ పాల్గొన్నారు. అలాగే పాతబస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రఘునాధరెడ్డి, నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, గూడా నర్సారెడ్డి, ఎమ్మెస్ నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

● అల్లూరు: స్థానిక వైఎస్సార్ షాపింగ్ కాంప్లెక్స్‌లో సమీపంలో తారక రామారావు చిత్రపటానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణచైతన్య, అరగల రమణయ్య, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, అంబటి రాజేంద్ర, తిరుమల, ఇస్మాయిల్, పాల్గొన్నారు. అలాగే నార్తుఆములూరులోని అనాధ ఆశ్రమంలోని బాలలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాసరి ప్రభాకర్, పెయ్యల భాస్కర్, చల్లా శీనయ్య, చల్లా రమణయ్య, చల్లా పిచ్చయ్య పాల్గొన్నారు.

● జలదంకి: స్థానిక బస్టాండు సెంటరు, బ్రాహ్మణక్రాక పంచాయతీ 9వ మైలు, గట్టుపల్లి పంచాయతీల్లో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, తల్లపనేని మధుసూదనరావు, దగుమాటి మాల్యాద్రిరెడ్డి, కరియావుల అప్పలయ్యనాయుడు, కూరపాటి మాలకొండారెడ్డి, కొల్లా క్రిష్ణ పాల్గొన్నారు.

● కావలి: ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ట్రంకురోడ్డు ఎన్టీఆర్ విగ్రహం, వైకుంఠపురంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రంకు రోడ్డులో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించి రక్తదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషో ర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబూరావు, రాష్ట్ర కార్యదర్శి మ లిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, పోట్లూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 31వ వార్డు వైసీపీ ఇన్ చార్జి తలపనేని ప్రభాకర్ వార్డు నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే ఆయనకు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

● లింగసముద్రం: టీడీపీ మండల అధ్యక్షుడు వేముల గోపాలరావు లింగసముద్రంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గాలంకి ప్రసా ద్, కండే మాలకొండయ్య, ఎ చిన కొండయ్య, బాబు, జంపాల శివప్రసాద్, జంపాల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● ఉలవపాడు: మండలకేంద్రంతో పాటు చాగొల్లు, ఆత్మకూరు, వీరేపల్లి, కరేడు, భీమవరం, మన్నేటికోట, రామాయపట్నం, బద్దిపూడి, పెద పట్టపుపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు నేతలు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులకు అల్పాహారం, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

● కొండాపురం: మండలకేంద్రంలో యారవ కృష్ణయ్య, పోలినేని రమేష్, పోలినేని చంద్రబాబునాయుడు, దాసరి అశోక్, కుంకు మోహన్‌రావు, దగడ మాలకొండారెడ్డి, చాగంటి కృష్ణ, తిమోతిలు తారకరామారావు వర్ధంతిని నిర్వహించారు. అలాగే సాయిపేట పంచాయతీ ఇస్కపాలెంలో యువ నాయకుడు దామా శివబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించి, అన్నదానం చేశారు.

● కలిగిరి: టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృ ష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష, పో లీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మెట్టు కూరు చిరంజీవిరెడ్డి, చీమల తాతయ్య, గంజాం రాఘవేంద్ర, వెంగపనాయుడు, వరప్రసాద్ పాల్గొన్నారు.

● కావలి రూరల్: టీడీపీ మండల అధ్యక్షుడు ఆవుల రామక్రిష్ణ తుమ్మలపెంటలో పూలమాలలు నివాళులర్పించారు.

● బిట్రగుంట: టీడీపీ కార్యాలయంలో కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోడూరు వెంకటేశ్వరరెడ్డి, ఎల్.సుధీర్, ముంతాల వెంకయ్య యర్రం వేంకటేశ్వర్లురెడ్డి, పిన్నిబోయిన సుధాకర్, నాగరాజు, రామోహనరెడ్డి, మనోహర్ ఉన్నారు.

దగదర్తి, (బిట్రగుంట): టీడీపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మండలకేంద్రంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మసీదు సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాలేపాటి సోదరులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం పాల్గొన్నారు. అనంతరం వెయ్యి మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. యువనేత మాలే పాటి భానుచందర్‌నాయుడు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు, సీనియర్ నేత సుధాకర్ నాయుడు, వినయ్‌కుమార్ ఉన్నారు.

● కందుకూరు:నియోజకవర్గ శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాంలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించార. ఎన్టీఆర్ విగ్రహం నుంచి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి, టీడీపీ జెండాను ఆవిష్కరించారు. వెంగమాంబ ఫంక్షన్ హాల్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 260మంది తెలుగు తమ్ముళ్ల రక్తదానం చేశారు. అలాగే అన్న క్యాంటీన్లో ప్రత్యేకంగా రైతు బజార్ సెక్రటరీ పచ్చవ నవీన్ అన్నదానం చేపట్టారు.

● వలేటివారిపాలెం: మండలకేంద్రంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యకర్తలకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో కాకుమాను ఆంజనేయులు, పార్టీ మండలాధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పరిటాల భాస్కర్‌రావు, మధుసూధన్‌రావు ఉన్నారు.

పైపులైనుకు మరమ్మతుల ప్రారంభం



పైపులైనుకు మరమ్మతులు చేస్తున్న కూలీలు

కలువాయి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపంలో దెబ్బతిన్న అదనపు తాగునీటి పథకం పైపులైనుకు శనివారం మరమ్మతులు చేశారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో నాసిరకంగా జల్ జీవన్ మిషన్ పనులు శీర్షికన వార్త ప్ర చురితం కావడంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో పాటు కాంట్రాక్టర్ స్పందించారు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేసి నీటి పథకాన్ని ఉపయోగంలోకి తీసుకొచ్చారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

ఉదయగిరి, జనవరి 18(ఆంధజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 264 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 117 మంది మాత్రమే హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిడెంటెండ్, డిపార్టుమెంట్ అధికారులు బాలకేశవులు, యమునాలక్ష్మిలు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను తహసీల్దారు సుభద్ర తనిఖీ చేశారు.

● దుత్తలూరు: దుత్తలూరు ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆయా పరీక్షా కేంద్రాలకు 472 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 276 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు

సీతారామపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : సీతారామపురం గ్రామ పంచాయతీలోని సబ్‌స్టేషన్ వద్ద సంక్రాంతి సందర్భంగా జాలి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు భోగినేని కాశీరావు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, షేక్ కరిముల్ల సహకారంతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భోగినేని కాశీరత్తయ్య, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికల ఆవిష్కరణ

ఉదయగిరి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 1, 2, 3వ తేదీల్లో నెల్లూరు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. అందులో భాగంగా శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోడె రమణయ్య, ఈర్ల తిరుపతయ్య, నాయబ్, మన్నేటి మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉదయగిరి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రైతులు పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బండగానిపల్లి గ్రామాల్లో సాగులో ఉన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

● వాడవాడలా స్వచ్ఛాంధ్ర ర్యాలీలు, మానవ హారాలు



దుత్తలూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి

ఉదయగిరి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛత దివస్ కార్యక్రమం చేపట్టిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం పరిశుభ్రతపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ ఏ శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈవో షేక్ మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో కార్యాలయాలు, ఆవరణలో ఉన్న చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, పంచాయతీ ఈవో షేక్ కరీముల్లా, ఏపీవో శ్రీనివాసులు, పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

●దుత్తలూరు: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 565 జాతీయ రహదారిపై మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు, టీడీపీ మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, ఈవోపీఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నజీముల్లా పాల్గొన్నారు.

●ఉదయగిరి రూరల్: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గండిపాళెం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు శోభన్‌బాబు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బ్యాంకులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఇంతియాజ్, క్లర్కులు అజయ్, రమేష్, మెసెంజరు చిన్నఖాశిం, ఖాతాదారులు పాల్గొన్నారు.

●వరికుంటపాడు(ఉదయగిరి రూరల్): ఎంపీడీవో వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు స్థానిక కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఎస్‌ఐ రఘునాథ్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, ఏపీవో ఆజంఖాన్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

●సీతారామపురం: సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి ఆధ్వర్యంలో శనివారం బిట్-1 సచివాలయం వద్ద నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

●వింజమూరు: స్థానిక పీఏసీఎస్ ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బయోపిరెడ్డి సురేందర్‌రెడ్డి, సంఘ సీఈవో మేకల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ నుంచి బంగ్లా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే జనార్ధన పురం గ్రామంలో పంచాయతీ సెక్రటరీ శిరీష పలు వీధుల్లో పంచాయతీ సిబ్బందిచే శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లించారు.

●ఆత్మకూరు : మున్సిపాల్టీటి పరిధిలోని టెంకాయతోపు ప్రధాన కూడలి వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వేసి ఉన్న చెత్తను తొలిగించి తులసి కోటను ఏర్పాటు చేశారు. స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తు అధికారులు, టీడీపీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ గంగా ప్రసాద్, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, మాజీ వైస్‌చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి నేతలు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, జి బుజ్జిరెడ్డి పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కరటంపాడు, బట్టేపాడు, ఆరవీడు తదితర గ్రామపంచాయతీల్లో ఎంపీడీవో పి ఐజాక్‌ప్రవీణ్ పాల్గొని స్వచ్ఛత గురించి ప్రతిజ్ఞ చేయించారు.

●సంగం : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి షాలెట్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి బంగ్లా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

●కలువాయి: బ్రాహ్మణపల్లిలో శనివారం గ్రామ సర్పంచు ఎం పెంచలమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ ర్యాలీ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో నాయకులు బట్రెడ్డి శ్రీని వాసులరెడ్డి, మండల కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ పాల్గొన్నారు.

●మర్రిపాడు: స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛత దివాస్ కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్ తెలిపారు. శనివారం అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

స్వచ్ఛ కావలి లక్ష్యం : మున్సిపల్ కమిషనర్

●కావలి: మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే రోడ్డు మీదుగా ట్రంకురోడ్డులోని ఉదయగిరి బ్రిడ్జి కూడలికి చేప ట్టారు. ర్యాలీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

●అల్లూరు : నగర పంచాయతీ కమిషనర్ ఉమమహేశ్వర రావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి వరప్రసాద్, సచివాలయ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

●బిట్రగుంట: విశ్వనాథరావుపేట, బోగోలు పంచాయతీలో ఎంపీడీవో సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఇబ్రహీంపేట నుంచి బోగోలు అంబేడ్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఇబ్రహీంపేట, కప్పరాళ్లతిప్ప మధ్యలోని ఆర్అండ్‌బీ రోడ్డుపక్కన ఉన్న చెత్తతొలగించారు. కార్యక్రమంలో గండూరి శ్రీనివాసులు, నేతలు ఎల్.సుధీర్‌బాబు, పిన్నిబోయిన సుధాకర్, ఈవోపీఆర్డీ నయీం తాజ్‌హసన్, ఏపీఎం శ్రీనివాసులు ఉన్నారు.

● కొండాపురం: ఎంపీడీఓ ఆదినారాయణ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గుడవళ్లూరు సర్పంచ్ మాచర్ల, టెలికాం అడ్వయిజర్ బోర్డు మెంబరు అనూష, మాజీ వైస్ ఎంపీపీ చంద్రబాబునాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు దాసరి అశోక్ పాల్గొన్నారు.

● కలిగిరి: ఎంపీడీఓ ప్రత్యూష పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరీష, చిరంజీవిరెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● కందుకూరు : కందుకూరు డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు డీఎస్పీ సీహెచ్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. గుడ్లూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ మంగారావు, కందుకూరు సర్కిల్ పరిధిలోని స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు పర్యేక్షణలో ఆయా స్టేషన్ల ఎస్‌ఐలు పారిశుధ్య పనులు చేపట్టారు.

●లింగసముద్రం : ఎంపీడీఓ శ్రీనివాసులు లింగసముద్రంలో అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద మానవహారం నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

● ఉలవపాడు : ఎంపీడీవో ఎన్.విజయ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ప్రతినెలా 3వ శనివారం ఈ కార్యక్రమం చేపట్టి ఇంటి నుంచి మొదలు వీధి, గ్రామం వరకు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి వీరయ్య, సచివాలయం ఉద్యోగులు, అంగన్‌వాడీ, వెలుగు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.